
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 134 పేజీలు : 10+4 వెల : 6.50



అమిత్ షా నేటి రాత్రి హైదరాబాద్ రాక 2లో

నీట్ ఫలితాలు విడుదల, సత్తా చాటిన తెలుగు విద్యార్థులు 7లో


# సీట్లెక్కువ.. భర్తీ తక్కువ!

## జావగారుతున్న ప్రైవేటు కాలేజీలు

70 శాతం పైగా డిగ్రీ సీట్లు ప్రైవేటులోనే!

వాటిలో 50 శాతం కూడా చేరడం లేదు

ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీల్లో 95 వేల సీట్లు మాత్రమే..

వాటిలో 60 శాతానికి పైగా అడ్మిషన్లు


ఐదేళ్లలో 91 ప్రైవేటు కాలేజీలు మూత



**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కోర్సుల్లో ఉన్న సీట్లలో 70 శాతంకు పైగా ప్రైవేటు కాలేజీల్లోనే ఉన్నాయి. 70 శాతానికి పైగా ఉన్న సీట్లలో 50 శాతం సీట్లు కూడా భర్తీ కావడం లేదు. గత 5 సంవత్సరాల్లో ప్రైవేటు కాలేజీల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తున్నప్పటికీ.. వారికి కేటాయిస్తున్న సీట్ల సంఖ్యలో మాత్రం తగ్గుదల అంతగాకనిపించడం లేదు. గత 5 ఏళ్లల్లో రాష్ట్రంలో 91 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మూత పడగా.. తగ్గిన సీట్లు మాత్రం కేవలం 62వేలు మాత్రమే ఉన్నాయి. 2018-19 విద్యా సంవత్సరం నుంచి 2022-23 విద్యా సంవత్సరం వరకు చూసుకుంటే ప్రైవేటు కాలేజీల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. కాలేజీల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య కూడా 2018 నుంచి 20 వరకు తగ్గుతూ రాగా.. 2021, 2022 సంవత్సరాల్లో కొంత పెరిగింది. 2021, 2022 సంవత్సరాల్లోనే ప్రైవేటు కాలేజీల్లో ఉన్న డిగ్రీ సీట్లకు.. వాటిలో చేరిన విద్యార్థుల సంఖ్య 50 శాతం దాటింది. అంతకు ముందు సంవత్సరాల్లో ఉన్న సీట్లలో 50 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. 2020, 2021 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యార్థులను 100 శాతం పాస్ చేయడంతో ఆ తరువాత రెండు విద్యా సంవత్సరాల్లో డిగ్రీలో అడ్మిషన్లు పెరిగాయి. అలా పెరిగిన క్రమంలో ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో కూడా అడ్మిషన్ల సంఖ్య పెరిగింది. ఇలా చూసుకుంటూ పోతే గతఐదేళ్లల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ డిగ్రీ కాలేజీల్లో మొత్తం సీట్లులక్షకు మించిలేవు. 2018-19 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ కాలేజీల్లో 1,02,522 సీట్లు ఉండగా.. క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. కానీ 2021-22 విద్యా సంవత్సరంలో బకెట్ సిస్టంను ప్రారంభించడంతో ప్రభుత్వ ≫2

## టీచర్ల బదలీలపై స్టే

# 26 దాకా పొడిగింపు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్13:** ఉపాధ్యాయుల బదిలీలపై విధించిన స్టేను... ఈనెల26 వరకు హైకోర్టు పొడిగించింది. ఎన్నికలు వస్తున్నందున త్వరగా తేల్చాలని ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ మేరకు అన్ని విషయాలను పరిశీలించిన హైకోర్టు...విచారణనను ఈనెల 26కు వాయిదా వేసింది. నాన్ స్పౌజ్ టీచర్ల పిటీషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ఇప్పటికే పలుసార్లు విచారణ చేపట్టింది. టీచర్ల బదిలీలు రాజ్యాంగ విరుద్దమని పిటీషనర్లు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు స్టే విధించింది. కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేసిన ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల అంశాన్ని తేల్చాలని హైకోర్టును కోరింది. ఈ క్రమంలోనే ఈ కేసు విచారణ కోర్టు ముందుకు మంగళవారం రావడంతో ఈనెల 26 వరకు ఈ స్టేను పొడిగించింది. తెలంగాణలో నాలుగేళ్ల తర్వాత టీచర్ల బదిలీల ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు పలు నిబంధనలు విధించింది. రెండేళ్ల సర్వీసు పూర్తయిన వారే బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. దీంతో 317 జీవోతో ఇతర జిల్లాలకు ట్రాన్స్ ఫర్ అయిన టీచర్లు ఆందోళన బాట పట్టారు. తెలంగాణలో చివరిసారిగా 2015 జూలైలో పదోన్నతులు, బదిలీలు రెండింటినీ ఒకేసారి జరిపింది. మళ్లీ ఏడున్నర సంవత్సరాల తర్వాత ఈప్రక్రియను చేపట్టింది. 2018లో కేవలం బదిలీలు మాత్రమే జరగ్గా... ఇప్పుడు చేపట్టిన ప్రక్రియలో మొత్తం 9,700 మందికి పదోన్నతులతో పాటుగా సుమారు 60వేల మంది బదిలీ కానున్నారు.

## బాసరలో విద్యార్థిని ఆత్మహత్య

### క్యాంపస్‌లో విషాద ఛాయలు

### భయాందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు



దీపిక (ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బాసర ట్రిపులన ఐటీలో పియూసి-రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వడ్ల దీపిక ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మంగళవారం జరిగిన ఈ సంఘటనతో వర్సిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని సంగారెడ్డి జిల్లా గొర్రెకల్ మండలవాసి, ఉదయం పరీక్ష రాసిన విద్యార్థిని దీపిక బాత్‌రూమ్‌కి వెళ్లి బయటకి రాకపోవడంతో భద్రతా సిబ్బంది బాత్‌రూమ్ దగ్గర వెళ్లగా ≫2

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి



వంశిత (ఫైల్)

**హైదరాబాద్ (నిజాంపేట), జూన్13 ప్రభాతవార్త:** ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డికి చెందిన రాగుల వంశిత(16) అనే విద్యార్థిని వారం రోజుల క్రితం బాచుపల్లిలోని ఓ ప్రైవేటు కళాశాలలోఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ కోర్సులో జాయిన్ అయింది. అయితే వంశిత అనుమానాస్పద స్థితిలో మంగళవారం ఉదయం విగతజీవిగా కిందపడి ఉండడం గమనించిన కళాశాల యాజమాన్యం బాచుపల్లి పోలీసులకు ≫2

## పార్టీని బలోపేతం చేద్దాం

### కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేయాలి

### జిహెచ్ఎంసి కార్పొరేటర్ల సమావేశంలో మంత్రి కెటిఆర్



మంగళవారం జిహెచ్ఎంసి కార్పొరేటర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి తలసాని, మేయర్ తదిరులు

**హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** రానున్న సంవత్సరాలకాలం పాటు పార్టీ కార్యకలాపాలు విస్తృతంగా ఉంటాయని, వాటన్నింటిని విజయవంతం చేస్తూ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పురపాలక శాఖమంత్రి కె.తారకరామారావు పిలుపునిచ్చారు. మంగళవారం జిహెచ్ఎంసిలోని బిఆర్ఎస్ కార్పోరేటర్‌లతో మంత్రి కెటిఆర్ ప్రగతిభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌రావు, శంబీపూర్‌రావు, మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి పాటుపడుతున్న తీరుని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని వారికి మార్గదర్శనం చేశారు. 16వ తేదిన జిహెచ్ఎంసి వార్డు కార్యాలయాలను ప్రారంభిస్తుందని, ఈ కార్యాలయాల ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ వారితో మమేకమయ్యేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో 16వ తేదిన వార్డు కార్యలయాలను ప్రారంభం చేస్తున్నామని, వీటి ద్వారా నగరంలో సుపరిపాలన మరింత బలోపేతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు మరిన్న సంక్షేమ ఫలాలను, ప్రభుత్వ కార్యక్రమాలను వేగంగా అందించాలన్న ఉద్దేశ్యంతో పరిపాలన వికేంద్రీకరణ సంస్కరణలను చేపట్టారని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఈ ఆలోచన దృక్పథంలోని జిల్లాలు,రెవెన్యూ, డివిజన్ల మండల కేంద్రాలు, గ్రామపంచాతీలను నూతనంగా ఏర్పాటుచేసుకుని ప్రభుత్వకార్యక్రమాలను ప్రజల ఇంటిముందుట నిలిపేందుకు ప్రయత్నం చేశారన్నారు. ఇదే వికేంద్రీకరణ స్ఫూర్తితో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా నగర ప్రజలకు మరిన్ని సేవలు అందుతాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్పోరేటర్లు వార్డు కార్యాలయ వ్యవస్థను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి ఏర్పాటు చేస్తున్న వార్డు ≫2

## మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి కన్నుమూత



### నివాళులు అర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, రేవంత్,

### పాడెమోసిన చంద్రబాబు



మంగళవారం దయాకర్‌రెడ్డి పాడె మోస్తున్న చంద్రబాబు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త:** కొత్తకోట దయాకర్ రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం పర్కాపురం గ్రామానికి పార్థీవదేహాన్ని తరలించారు. దయాకర్‌రెడ్డి మరణవార్త విన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలే కాకుండా తెలుగు రాష్ట్రాల నుంచి న్న పలువురు రాజకీయ ప్రముఖులు పర్కాపురం చేరుకొని ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్కాపూర్ చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి దయాకర్‌రెడ్డి పాడెను మోశారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ టీడీపీ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమర్ధవంతుడైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, టీపీసీసీ నేత జి చిన్నారెడ్డి, నందమూరి రామకృష్ణ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే ≫2

## వివేకానంద రెడ్డి హత్య కేసు

# జగన్‌కు ముందే తెలుసు



### అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీం కోర్టులో వాదనలు వినిపించిన డాక్టర్ సునీతా రెడ్డి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు గురించి ఎపి సిఎం జగన్‌కు ముందుగానే తెలుసునని వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టుకు వెల్లడించారు. ఈ కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో మంగళవారం నాడు స్వయంగా వాదనలు వినిపించిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. సీనియర్ లాయర్ల వాదనలు వినబో మని వెకేషన్ బెంచ్ చెప్పడంతో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా సహాయంతో ఆమె తన వాదనలు వినిపించారు. దీనిపై విచారించిన ధర్మాసనం వి చారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో లభించిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సు నీతా రెడ్డి దీనిపై కోర్టులో మంగళవారం నాడు స్వయంగా వాదనలు వినిపించి న్యాయమూర్తులను ఆశ్చర్యానికి గురిచేశారు. అవినాష్ రెడ్డికి లభించిన ముందస్తు బె యిల్‌ను రద్దు చేయాలని మే నెల 31వ తేదీనే సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై మంగళవారం ఉదయం నాడు వాదనలుజరిగాయి. దీనిపై విచారణ మొదలు కాగానే సునీతా రెడ్డి స్వయంగా వాదనలు వినిపించారు. దీనిపై వెకేషన్ బెంచ్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో జస్టిస్ విక్రం నాథ్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం ఎదుట సునీతా రెడ్డి తనవాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆమె వెంట సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా సహాయంగా వున్నారు. సునీతా రెడ్డికి సహకరించేందుకు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాకు సుప్రీం కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా సునీతా రెడ్డి తన వాదనలు వినిపిస్తూ తన తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ సేకరించిన పలు సాక్ష్యాలను తెలంగాణ హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని, ఇదే విషయమై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో, అంతకు ముందు దీనిపై విచారణ జరిగిన సందర్భంగా అనేక అంశాలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని ఆమె వాదించారు. అవినాష్‌రెడ్డి ఏనాడు సిబిఐ విచారణకు ≫2



మంగళవారం హైదరాబాద్‌లో ఇసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఉన్నతవిద్యామండలి ఛైర్మన్ లింబాద్రి తదితరులు

# 'ఇసెట్'లో 93% అర్హత

### జులైలో కౌన్సెలింగ్

### 176 కాలేజీల్లో అడ్మిషన్లు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్-2023 ప్రవేశ పరీక్షలో 93.07 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఈసెట్ కౌన్సెలింగ్‌ను జులై నెలలో నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఈసెట్ ఫలితాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.పాలిటెక్నిక్‌లో ఇంజనీరింగ్ డిప్లమాను పూర్తి చేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులో చేరడం కోసం ఈసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు 23,261 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 22,454 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన ≫2

# 'ట్రిబుల్ ఆర్' రైతులకు సంకెళ్లు

### బేడీలతో కోర్టుకు తీసుకువచ్చిన పోలీసులు

### ఆగ్రహం వ్యక్తం చేసిన రైతాంగం

### ఖండించిన కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి, బిజెపి నాయకులు

**భువనగిరి, ప్రభాతవార్త:** రాయగిరి రీజినల్ రింగ్ రోడ్డు కింద భూములు కోల్పోతున్న బాధతో న్యాయం కోరుతూ కలెక్టరేట్ ముందు గత నెల 30వ తేదీన నిరసనకు దిగి మంత్రి జగదీష్‌రెడ్డి కారును అడ్డుకున్న ట్రిబుల్ ఆర్ రైతులపై కేసులు పెట్టి జైలు పాలు చేసిన పోలీసులు మంగళవారం సంకెళ్ళతో నల్లగొండ జైలు నుండి తీసుకువచ్చి భువనగిరి కోర్టులో హాజరుపరిచారు. ట్రిబుల్ ఆర్ నిర్వాసిత నలుగురు రైతులను సంకెళ్ళు వేసి పోలీసులుభువనగిరి కోర్టులోహాజరు పరచడాన్ని చూసిన కుటుంబ సభ్యులు రాయగిరి గ్రామ రైతులు రైతు సంఘాల నాయకులు ఆగ్రహావేషాలకు లోనయ్యారు. ప్రభుత్వం, పోలీసుల తీరుపై విమర్శలు చేసి శాపనార్థాలు పెట్టారు. ఆరుగురు రైతులుతంగేళ్ళపల్లి రవికుమార్, గూడూరు నారాయణరెడ్డి, పల్లెర్ల యాదగిరి, గడ్డమీది మల్లేష్, అవిశెట్టి నిఖిల్,మల్లెబోయిన బాలులపైపోలీసులు నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారు. తంగళ్ళపల్లి రవికుమార్, గూడూరు నారాయణరెడ్డి ఇద్దరు పరారులో ఉన్నట్లు చూపి నలుగురిని మొదటగా భువనగిరి జైలుకు తరలించాలరు. ఈ నేపథ్యంలో వారికి రాజకీయ నాయకుల పరామర్శ తాకిడి అధిక మవ్వడంతో భువనగిరి జైలు నుండి నల్గొండ జైలుకు మార్చారు. నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టడాన్ని సవాల్ చేస్తూ రైతులు కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. రైతుల 14 రోజుల రిమాండ్ కూడా ముగియడంతో రైతులకు బేడీలు వేసి భువనగిరి కోర్టులో హాజరు పరిచారు. అప్పటికే రైతులకు బెల్ మంజూరైన నేపథ్యంలో వారిని భువనగిరి కోర్టు నుండి తిరిగి నల్గొండ జైలుకు తరలించి బెయిల్‌పై విడుదల చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్న రైతుల చేతులకు పోలీసులు బేడీలు వేయడాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి ≫2



రైతులకు సంకెళ్లు వేసి మంగళవారం భువనగిరి కోర్టుకు తీసుకువస్తున్న పోలీసులు (వృత్తంలో సంకెళ్లు)

# అమెరికాలో రాహుల్ 'ట్రక్కు యాత్ర'!


మంగళవారం వాషింగ్టన్ నుంచి న్యూయార్క్‌కు ట్రక్కులో ప్రయాణించిన రాహుల్ గాంధీ

**వాషింగ్టన్, జూన్ 13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన అమెరికా పర్యటనలో కూడా అక్కడచిరు ఉద్యోగాలు చేసే వారి పరిస్థితిని తెలుసుకొనేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఆయన వాషింగ్టన్ నుంచి న్యూయార్క్ వరకు తల్జిందర్ సింగ్ అనే డ్రైవర్‌తో కలిసి ట్రక్కులో ప్రయాణించారు. దీనికి సంబంధించిన విడియోను ఆయన తన యూట్యూబ్ ఛానల్‌లో పోస్టు చేశారు. ఈ సమయంలో పంజాబీ గాయకుడు దివంగత సిద్ధూ మూసేవాల '295' పాటను అడిగి మరీ ప్లే చేయించుకొని విన్నారు. ఈ ప్రయాణంలో ఆసాంతం రాహుల్ అక్కడ ట్రక్కు డ్రైవర్లు ఎలా పని చేస్తారు? ట్రక్కు ఫీచర్లు ఏమిటీ? వారికి చలాన్లు పడతాయా వేగ పరిమితి ఎంత? డ్రైవర్లు ఎంత ఆదాయం సంపాదిస్తారు? వంటి విషయాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అక్కడ డ్రైవర్లు నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తారని తెలిసి ఆయన ఆశ్చర్యపోయారు. బిజెపి హయాంలో విద్వేషాలను వ్యాప్తిచేస్తున్నారని సదరు డ్రైవర్ చెబుతున్నప్పుడు రాహుల్ సావధానంగా విన్నారు. అనంతరం డ్రైవర్ తల్జిందర్ ఏదైనా పాట వినిపించనా అని అడిగినప్పుడు,' ఏదైనా సరే' అని రాహుల్ పేర్కొన్నాడు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన సిద్ధూ మూసేవాల పాట ప్లే చేయమంటారా అని అడగ్గా రాహుల్ అంగీకరించి 295 సాంగ్‌ను ప్లే చేయమని కోరారు. అనంతరం కొద్దిసేపటికి వారి వాహనం ఓ రెస్టారెంట్ వద్ద ఆగగా, రాహుల్ అందులోకి వెళ్లి అక్కడి వారిని పలకరించారు. అందరితో కలిసి ఫొటోలు దిగారు. అనంతరం కొంచెం ఆహారం తిని ట్రక్కు డ్రైవర్‌కు వీడ్కోలు పలికారు. ఈ వీడియోను కేవలం రెండు గంటల్లోనే 1.84 లక్షల మంది వీక్షించగా, 30 వేల మంది లైక్ చేశారు. గత నెలలో ఢిల్లీ నుంచి చండీగఢ్ వెళ్తున్న రాహుల్ మార్గమధ్యంలో కారు దిగి, ఓ ట్రక్కు ఎక్కి ప్రయాణించారు. అనుకోని అతిథి రాకతో ఆ డ్రైవర్లంతా ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. లారీలో డ్రైవర్ పక్కన కూర్చోవడం, ఓ దాబా వద్ద డ్రైవర్లతో మాటామంతీ తదితర దృశ్యాలను కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసింది. మరోవైపు ప్రయాణంలో భాగంగా రాహుల్ గాంధీ, అంబాలా-చండీగఢ్ జాతీయ రహదారి వెంబడి అంబాలా నగరంలోని గురుద్వారానూ సందర్శించారు.

# పార్టీని బలోపేతం చేద్దాం

>> కార్యాలయ వ్యవస్థ దేశంలో ఎక్కడ లేదని కెటిఆర్ తెలిపారు. 16వ తేదిన జరిగే వార్డు కార్యాలయా ప్రారంభోత్సవాలకు తమ పరిధిలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేన్ల్లు, వార్డులోని ప్రముఖ వ్యక్తులు, సంఘాలను కలుపుకుపోయి ఈ కార్యక్ర మాన్ని విజయవంతంచేయాలన్నారు. కార్పోరేటర్లు ఒకవైపు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళుతూనే పార్టీ బలోపేతం కోసం కూడా పనిచేయాలన్నారు. పార్టీ, ప్రభుత్వం ఇచ్చే అన్ని కార్యక్రమాలను విజయవంతంచేయాలన్నారు. పార్టీ తరుపున నిర్వహించే సమావేశాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని, పార్టీ బలోపేతం ద్వారానే మనం మరొకసారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం తథ్యం అన్న విశ్వాసం వ్యక్తం చేసిన మంత్రి కెటిఆర్, కార్పోరేటర్ల సారథ్యంలో తమతమ వార్డుల్లో పార్టీని ఎన్నికలకు సమాయత్తం చేయాలన్నారు. రానున్న సంవత్సర కాలం పాటు పార్టీ కార్యకలాపాలు విస్తృతంగా ఉంటాయని తెలిపిన మంత్రి కెటిఆర్ వాటన్నింటిని విజయవంతం చేస్తూ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కార్పోరేటర్లకు సూచించారు.

# జగన్‌కు ముందే తెలుసు

>> సహకరించలేదని, ఈ విషయాన్ని సిబిఐ అధికారులు అనేకమార్లు వెల్లడి ంచారని ఆమె వాదించారు. తన తల్లి అనారోగ్యాన్ని సాకుగా చూపి సిబిఐ విచారణకు సహకరి ంచలేదని, ఈ విషయంలో ఎపి సర్కారు అవినాష్ రెడ్డికి పూర్తిగా సహ కరించిందని ఆమె సుప్రీం కోర్టుకు తెలిపారు. ఎపి అధికార యంత్రాంగంతో పాటు అధికారుల ంతా అవినాష్ రెడ్డి వెంట వుండడం వల్ల సిబిఐ ఏమీ చేయలేక పోతోందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో అవినాష్ రెడ్డి సాక్షులను బెదిరిస్తున్నారని ఆమె తెలిపారు. తన తండ్రి హత్యకు గురైతే గుండెపోటుగా ప్రచారం చేశా రని, దీనివెనుక అవినాష్ రెడ్డి హస్తం వుందని ఆమె ఆరోపించారు. సిబిఐ అధికారులపై తన మనుషుల చేత అవినాష్ రెడ్డి ఆయా ప్రాంతాల పోలీసు స్టేషన్ లలో త ప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. తన తండ్రి హత్య గురించి బయట ప్ర పంచానికి తెలియక ముందే జగన్‌కు తెలిసిందని, ఇదేలా సాధ్యమని ఆమెప్రశ్నించారు. ఈ వాదనలువిన్న కోర్టు దీనిపై తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈ కేసులో అదనపు పత్రాలను కోర్టుకు సమర్పించేందుకు సుప్రీం కోర్టు సునీతా రెడ్డి అవకాశం ఇచ్చింది.

## అమిత్ షా నేటి రాత్రి
# హైదరాబాద్ రాక
### రేపు ఖమ్మం బహిరంగ సభలో ప్రసంగం
### రాజమౌళి, ప్రభాస్‌ను కలిసే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్13:** తెలంగాణలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు బుధవారం రాత్రి 12 గంటలకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్లో బస చేయనున్నారు. గురువారం ఉదయం తెలుగు సినీ అగ్ర కథానాయకుడు ప్రభాస్,స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి అమిత్‌షాతో భేటీ అయ్యే అవకాశం ఉంది. కాగా, వివిధ రాష్ట్రాల్లో పర్యటించినప్పుడు సమాజంలో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులను అమిత్‌షా కలుస్తున్న సంగతి తెలిసిందే. గతంలో హైదరాబాద్‌లో పర్యటించినప్పుడు జూనియర్ ఎన్టీఆర్,నితిన్, మిథాలీరాజ్ తదతరులను కలిశారు. ఇప్పుడు ప్రభాస్,రాజమౌళిలను కలవనున్నట్లు సమాచారం. జూన్ 16నే ఆది పురుష్' విడుదల కానున్న నేపథ్యంలో ప్రభాస్‌ను అమిత్‌షా కలవడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. వీరితో భేటీ తర్వాత గురువారం ఉదయం శంషాబాద్‌లో పార్టీ కార్యకర్తలతో అల్పాహార సమావేశంలో పాల్గొంటారు. తెలం గాణలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని దిశానిర్దేశం చేయనున్నారు. సమావేవం ముగించుకుని ప్రత్యేక హెళికాప్టర్‌లో భద్రాచలం వెళ్లి అక్కడ భద్రాద్రి రామయ్యను దర్శించుకుంటారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఖమ్మంలో సాయంత్రం 7 గంటలకు నిర్వహించే బహిరంగ సభకు అమిత్ షా ముఖ్య అతిధిగా హాజరువుతారు. అక్కడ తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. సభ ముగిసిన తర్వాత రోడ్డు మార్గంలో విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో అహ్మదాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

# 'త్రిబుల్ ఆర్' రైతులకు సంకెళ్లు

>> వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. రైతలు చేతులకు సంకెళ్ళను చూసి తన గుండె బరువెక్కిందని, సీఎం కేసిఆర్ ప్రభుత్వానికి ఇది న్యాయం కాదని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వానికి రోగులు దగ్గర పడ్డాయని, దేశానికే అన్నం పెట్టే రైతన్నలకు బేడీలు వేశారని, రానున్న కాలమే ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి సమాధానం చెబుతుందని హెచ్చరించారు. భూసేకరణ పేరుతో బలహీన వర్గాల ప్రజల భూములను బలవంతంగా లాక్కోవడం వాటి పక్కనే ప్రభుత్వ భూములు ఉన్న కూడా వాటిని పట్టించుకోవడం రియల్ ఎస్టేట్ దందా వ్యాపారులకు మాత్రం అప్పనంగా కట్టబెడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. ఎకరా రెండు ఎకరాలు ఉన్న రైతులను తరతరాల నుండి వారికి వస్తున్న భూములను లాక్కోవడంతో తీవ్ర బాధకు గురైన రైతులు శాంతియుతంగా ధరాన్న చేస్తున్న వారిపై పోలీసు లు అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం బాధాకరమైన సంఘటనన అని అన్నారు. నల్లగొండ నుండి భువనగిరి జైలుకు తరలించే క్రమంలో రైతుల చేతులకు బేడీలు వేసి తీసుకురావడం అత్యంత ఘోరమైన చర్య అని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రె డ్డిల ఒత్తిళ్ళతో కేసులు పెట్టిన పోలీసులు అదికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బిజేపీ నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఖండన**

నల్గొండ జైలు నుండి భువనగిరి కోర్టుకు రైతులను తీసుకువచ్చే క్రమంలో బేడీలు వేసి హాజరుపరచడాన్ని బిజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు. రైతులను ఉగ్రవాదులు, తీవ్రవాదాలు నేరస్తులను తీసుకువచ్చినట్లుగా సంకెళ్ళు వేసి పోలీసులు తీసుకురావడం పట్ల రైతులు వారి కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రైతుల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరును ఆయన ఖండించారు. రైతు సంఘల నాయకులు రైతులకు బేడీలు వేయడాన్ని ఖండించారు.

# బాసరలో విద్యార్థిని ఆత్మహత్య

>> ఆపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు గమనించి వెనువెంటనే వర్సిటీలో ఉన్న ఆసుపత్రిలో చికిత్స అందించి మైరుగైన చికిత్స కొరకు బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు విద్యార్థిని అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారని వర్సిటీ యాజమాన్యం తెలిపింది. విద్యార్థిని మృతికి గల కారణాలు తెలియలేదు. విద్యార్థిని మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు. వర్సిటీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు నిరంతరం పోరాడుతున్న విషయం విధితమే. వర్సిటీ యాజమాన్యం తమ పట్ల నిర్లక్ష ధోరణి వ్యవహరిస్తున్నట్లు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ఘోర సంఘటనలకు నిలయంగా వర్సిటీ మారడం తీవ్ర బాధకరమైన విషయమని విద్యార్థి సంఘాలు, పలు ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. విద్యార్థుల ఆత్మహత్యలను నిలువరించలేని యాజమాన్యం తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థిని కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

**మీడియాను సైతం అనుమతించని ట్రిపుల్ ఐటీ యాజమాన్యం...**

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలు పునరావృతమవ్వడం ఆందోళన కలిగించే అంశం ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతునన్న యాజమాన్యం నిలువరించకపోవడం అధికారుల నిర్లక్షమేనని, పలు అనుమానాలకు తావిస్తుంది. విద్యార్థులకు అండగా నిలిచి సమస్యలను బహిర్గతం చేసే మీడియాను సైతం వర్సిటీ యాజమాన్యం ప్రాంగణం బయటే నిలువరించి వారి ఇష్టానుసారం ప్రవరిస్తూ కార్యకలాపాలని కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై ఇప్పటికి యాజమాన్యం నోరు మెదపకపోవడం దేనికి సంకేతం అని విద్యార్థి, ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ముమ్మాటికి ఇది యాజమాన్యం వైఫల్యమేనని ఆరోపిస్తున్నాయి. యాజమాన్యం నిర్లక్ష్య ధోరణికి ఇది నిదర్శనమన్నారు. విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునే పూర్తి బాధ్యత యాజమాన్యందేనని వారు డిమాండ్ చేస్తున్నారు.

**విద్యార్థుల మానసిక దౌర్భాల్యానికి కారణాలు ఏమిటి?**

బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు బలవన్మరణాలకు, వారి మానసిక దౌర్భాల్యాలకి ఎలాంటి కారణాలు దోహదపడుతూన్నయో ఇప్పటి వరకు యాజమాన్యం కనిపెట్టలేక పోయింది. మానసిక ఒత్తిడికి గురవుతున్నారా లేక ఇతర కారణాలు ఏవైనా వారిని ప్రేరేపిస్తున్నాయ? బాగా చదువుకొని మంచి స్థాయిలో ఉండాల్సిన వారి జీవితాలకు ఎందుకు ముగింపు పలుకుతున్నారు. తల్లిదండ్రులకు కడుపుకోత ఎందుకు మిగులుస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఇకముందు పునారావృతం కాకుండా వర్సిటీ యాజమాన్యం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.


మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఫ్లూట్ ఊదుతున్న ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

# సీట్లెక్కువ.. భర్తీ తక్కువ!

>> కాలేజీల్లో సీట్ల సంఖ్య కాస్త 1,24,165కి పెరిగింది. మరుసటి సంవత్సరం 2022-23 విద్యా సంవత్సరంలో తిరిగి వాటి సంఖ్య 95,763కి తగ్గింది. ఇలా ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల సంఖ్య పెరుగుతూ.. ప్రభుత్వ కాలేజీల్లో సీట్ల సంఖ్య తగ్గుతూ వస్తోంది.

2018-19 నుంచి 2022-23 వరకు రాష్ట్రంలోని కాలేజీలు, సీట్ల సంఖ్యతోపాటు చేరిన విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన వివరాలు..

2018-19 విద్యా సంవత్సరలో మొత్తం 4,03,002 సీట్లు ఉండగా.. వాటిలో 859 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 3,00,480 సీట్లు ఉన్నాయి. వాటిలో 1,45,737 మంది చేరారు. 2019-20 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 3,87,880 సీట్లు ఉండగా.. వాటిలో 810 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2,92,270 సీట్లు ఉన్నాయి. అందులో 1,30,622 మంది చేరారు. అంతకు ముందు ఏడాది కంటే సుమారు 15వేల సీట్లు తగ్గాయి. ఇక 2020-21 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 4,11,410 సీట్లు ఉండగా.. వాటిలో 814 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 3,19,085 సీట్లు ఉన్నాయి.

వాటిలో 1,62,410 మంది విద్యార్థులు చేరారు. 2021-22 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 4,17,940 సీట్లు ఉండగా.. అందులో 788 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2,93,775 సీట్లు ఉండగా.. వాటిలో 1,65,368 మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది ఉన్న సీట్లలో 50 శాతంకు మించి ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో చేరారు. ఇక 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం 3,33,953 సీట్లు ఉండగా.. వాటిలో 768 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2,38,190 సీట్లు ఉన్నాయి. వాటిలో 1,25,000 మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది కూడా ఉన్న సీట్లలో 50 శాతానికి మించి చేరారు. ఇక రాష్ట్రంలో 2018-19 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ కాలేజీల్లో 1,02,522 సీట్లు ఉన్నాయి. 2019-20 సంవత్సరంలో 95,610 సీట్లు, 2020-21 ఏడాదిలో 92,325 సీట్లు, 2021-22లో 1,24,165 సీట్లు ఉన్నాయి. 2022-23 విద్యా సంవత్సరంలో 95,763 సీట్లు ఉన్నాయి.

## వారం - వర్జ్యం

**14-6-2023 బుధవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
ఏకాదశి ఉ.10-07; అశ్వని మ.03-14
వర్జ్యం ఉ.11-20 ల 12-53
తిరిగి వర్జ్యం రా.12-44 ల 02-19
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి లభి స్తుంది.సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మిథునం:** పనులు పూర్తి చేస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**సింహం:** వ్యాపారులకు బాగుం టుంది. శుభ వార్తలు వింటారు.

**కన్య:** ప్రతికూలతలు ఎదురైనా ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** వృత్తి వ్యాపారాలు చేసేవారికి బాగుంటుంది. ఉద్యోగులకు సామాన్యం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుం టాయి. ధన లాభ సూచనలున్నాయి.

**ధనస్సు:** క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మకరం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కుంభం:** స్వల్ప ధన నష్ట సూచనలు న్నాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. రుణాలు తీరుస్తారు. చర్చలు ఫలిస్తాయి.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దయాకర్‌రెడ్డి కన్నుమూత

>> అరుణ, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎస్ రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, దయాకర్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించారు.

**వ్యక్తిగత, రాజకీయ జీవితం..**

దయాకర్ రెడ్డి పాత నారాయణపేట జిల్లా, నర్వ మండలం, పర్కాపూర్ గ్రామంలో 1958 ఆగస్టు18న జన్మించారు. బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశాడు. సతీమణి సీత ఇద్దరు కుమారులు సిద్ధార్ధ్, కార్తీక్ ఉన్నారు. దయాకర్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అమరచింత నియోజకవర్గం నుంచి రెండు సార్లు, మక్తల్ నియోజకవర్గం నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దయాకర్‌రెడ్డి సతీమణి సీత కూడా 2002లో జెడ్పీ చైర్‌పర్సన్‌గా టీడీపీ నుంచి పని చేశారు. 2009లో దేవరకద్ర నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దయాకర్ రెడ్డి మూడు సార్లు శాసనసభ్యుడిగా జిల్లాకు ఎన్నో సేవలు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మొదటి నుంచి కూడా టీడీపీలో దయాకర్‌రెడ్డి దంపతులకు మంచి పట్టు ఉన్నది. రాష్ట్ర విభజన అనంతరం కూడా టీడీపీలోనే కొనసాగడం విశేషం.

# అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

>> సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని వంశిత మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. వంశిత బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మ హత్య చేసుకుందా? లేక ఎవైనా అనారోగ్య కారణాలతో మృతి చెందిందా? లేక ఎవరైనా హత్య చేశారా?అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# 'ఇసెట్'లో 93% అర్హత

>> వారిలో 20,899 మంది అర్హత సాధించారు. మొత్తం 11 సబ్జెక్టుల్లో ప్రవేశాలకు పరీక్షను నిర్వహించారు. 10 సబ్జెక్టులకు సంబంధించి గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా నిర్వహించారు. మొత్తం 200 మార్కులకు పరీక్షను నిర్వహించారు. రాష్ట్రంలోని 176 ఇంజనీరింగ్ కాలేజీల్లో 10 శాతం సీట్లతో సుమారు 9వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా మరో 8 వేల నుంచి 9వేల వరకు మిగిలిపోయిన సీట్లు కూడా కలిపి జులైలో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:13/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 687967
2nd Prize Rs.7000/- 95296
3rd Prize Rs.3500/-
05470 15048 18659 49889 58178
58781 68549 82490 84521 88212
4th Prize Rs.200/-
1305 2261 2516 3030 6277 7453 7579
8587 9138 9600
5th Prize Rs.100/-
0000 2121 3207 3486 5408 6093 7575
7620 8554 9871
6th Prize Rs.50/-
0051 1339 2950 4156 6418 7993 8784
0111 1484 3024 4198 6432 7999 8785
0150 1596 3083 4410 6575 8029 8795
0160 1605 3098 4606 6862 8152 9073
0211 1626 3265 4614 6958 8164 9145
0616 1630 3335 4712 6962 8298 9253
0679 2010 3352 4753 7035 8299 9293
0711 2268 3370 5164 7150 8340 9562
0737 2367 3376 5407 7248 8352 9763
0850 2717 3456 5502 7279 8386 9984
1035 2785 3692 5530 7346 8520
1149 2863 3904 5721 7614 8535
1192 2887 3917 5875 7761 8543
1206 2915 3979 6153 7787 8606
1223 2922 4081 6204 7800 8707

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 877321
2nd Prize Rs.7000/- 46895
3rd Prize Rs.3500/-
25179 39912 49054 60228 60776
68137 72126 75384 76121 95992
4th Prize Rs.200/-
0221 0320 2200 3416 3599 4782 5078
6534 6813 9359
5th Prize Rs.100/-
1164 2471 3111 4410 4811 5132 5318
6870 7154 8556
6th Prize Rs.50/-
0110 1489 3263 4666 6346 7802 8950
0367 1698 3366 4778 6363 7935 9010
0384 1841 3386 4783 6488 7964 9011
0556 1989 3407 5040 6500 8042 9095
0855 2007 3418 5138 6613 8190 9217
0856 2022 3426 5144 6756 8205 9527
0993 2065 3560 5252 6919 8308 9690
1023 2207 3630 5334 7112 8396 9702
1073 2221 3986 5390 7352 8418 9752
1099 2551 4024 5404 7463 8518 9763
1108 2565 4073 5450 7465 8531
1124 2594 4081 5505 7525 8647
1365 2685 4151 5538 7768 8712
1398 2739 4339 5646 7782 8818
1418 3249 4623 5970 7796 8936

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:13/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 248934
2nd Prize Rs.7000/- 59865
3rd Prize Rs.3500/-
18542 25427 44691 54169 59812
64456 64535 82560 86702 93191
4th Prize Rs.200/-
0477 0774 1094 1162 2115 3081 4008
4390 5718 9036
5th Prize Rs.100/-
0677 0925 1118 1848 2045 2091 4346
5346 5535 8014
6th Prize Rs.50/-
0012 1196 1954 3389 5390 7562 8947
0066 1226 2083 3797 5472 7629 8960
0143 1286 2094 4231 5650 8033 9160
0308 1297 2122 4268 5888 8044 9371
0410 1359 2240 4288 5917 8153 9409
0465 1364 2242 4470 6117 8185 9437
0572 1443 2247 4554 6145 8246 9480
0631 1447 2250 4599 6168 8291 9664
0743 1529 2453 4618 6327 8329 9801
0792 1531 2664 5027 6973 8516 9895
0853 1663 2865 5045 7043 8595
0908 1681 2939 5200 7106 8610
0909 1691 3106 5247 7121 8699
0935 1699 3174 5270 7404 8720
0973 1833 3364 5336 7456 8757

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 724586
2nd Prize Rs.7000/- 83327
3rd Prize Rs.3500/-
21052 30171 37100 42243 57983
74708 84868 89739 89844 90672
4th Prize Rs.200/-
1003 1727 3559 3870 4486 6747 8067
8273 9175 9321
5th Prize Rs.100/-
0741 1073 1179 1180 1867 4238 5540
6077 7050 7473
6th Prize Rs.50/-
0276 1906 3525 4836 5784 7501 9241
0429 1913 3596 4907 5892 7779 9297
0484 1929 3597 4929 5904 7781 9356
0486 1970 3744 4953 6260 7891 9377
0801 1988 3758 5168 6363 7892 9549
0916 2120 3815 5169 6453 8052 9599
1070 2194 3959 5201 6636 8105 9755
1131 2727 4018 5203 6669 8147 9799
1189 2757 4075 5308 6785 8278 9808
1300 2767 4139 5337 7236 8285 9940
1529 2937 4163 5384 7242 8517
1566 3052 4470 5389 7342 8594
1623 3076 4665 5651 7425 8883
1746 3163 4700 5688 7485 9086
1771 3343 4714 5757 7488 9187

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:13/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 371749
2nd Prize Rs.7000/- 32668
3rd Prize Rs.3500/-
19455 28488 41583 46088 51798
60620 68973 70603 75487 98713
4th Prize Rs.200/-
0963 1514 1608 4743 5468 6928 7250
7852 8316 9409
5th Prize Rs.100/-
1020 1714 2148 2641 4186 4602 4979
5246 8245 9272
6th Prize Rs.50/-
0018 1244 3482 4698 6150 7397 9228
0061 1265 3525 4714 6186 7561 9255
0240 1887 3674 4762 6235 7586 9283
0245 2069 3696 4874 6248 7990 9325
0312 2170 3758 4926 6583 8091 9384
0411 2201 3786 5106 6589 8431 9407
0458 2607 4079 5225 6590 8466 9577
0509 2611 4084 5459 6690 8608 9676
0521 2654 4118 5546 6707 8640 9705
0565 2746 4276 5554 6746 8819 9742
0609 2754 4335 5639 6816 8871
0822 2840 4408 5765 6994 8879
0878 2882 4434 5814 7132 8905
0967 3236 4514 5925 7217 8982
1092 3455 4696 6002 7220 9145

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 558173
2nd Prize Rs.7000/- 83108
3rd Prize Rs.3500/-
01556 39584 39781 44184 47166
62405 63418 70878 87832 90893
4th Prize Rs.200/-
1484 2104 3342 4796 4866 5412 6495
6586 7105 9741
5th Prize Rs.100/-
1485 5011 5032 5163 5521 6629 7268
7843 8420 9756
6th Prize Rs.50/-
0180 1645 3836 5429 6454 7382 8587
0414 1671 4107 5518 6494 7479 9091
0501 1888 4323 5569 6562 7507 9201
0513 1981 4342 5675 6590 7593 9211
0592 2189 4498 5790 6595 7616 9316
0621 2524 4529 5878 6737 7928 9341
0773 2563 4673 5997 6823 7968 9439
0846 2808 5061 6125 6889 8042 9828
0913 2861 5231 6130 7047 8052 9844
1313 2945 5241 6149 7052 8126 9869
1376 3058 5283 6162 7133 8184
1410 3133 5289 6299 7270 8276
1433 3545 5335 6339 7310 8294
1459 3678 5404 6400 7329 8373
1550 3684 5407 6428 7359 8569

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:13/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 137363
2nd Prize Rs.7000/- 33682
3rd Prize Rs.3500/-
04489 11807 31010 32091 34119
39114 41557 48675 49584 72025
4th Prize Rs.200/-
0401 4402 4548 4767 5779 6443 6921
7458 8158 9933
5th Prize Rs.100/-
0258 1105 1979 2032 2812 3443 3787
5677 8412 9192
6th Prize Rs.50/-
0003 1548 2282 3723 5105 6851 8783
0072 1561 2362 3845 5146 7116 8857
0191 1574 2527 3948 5348 7118 8859
0544 1603 2590 3974 5455 7264 9174
0550 1664 2720 4053 5493 7282 9298
0571 1818 2848 4217 5567 7299 9709
0617 1865 2871 4298 5624 7412 9856
0630 1872 2944 4347 5861 7605 9878
0834 1938 3062 4350 6068 7609 9935
0847 1967 3179 4425 6162 7865 9946
1244 2004 3257 4736 6199 8045
1332 2164 3369 4948 6250 8233
1343 2174 3535 4971 6320 8665
1346 2179 3679 5006 6475 8678
1372 2225 3693 5056 6516 8712

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 588431
2nd Prize Rs.7000/- 03948
3rd Prize Rs.3500/-
03521 11230 18751 39099 46285
66886 77937 79119 80316 86680
4th Prize Rs.200/-
0266 1164 1403 1681 2937 4769 5043
5152 5740 7088
5th Prize Rs.100/-
1570 3509 3512 4766 5903 7527 8521
8667 9170 9638
6th Prize Rs.50/-
0242 1271 2446 4581 5835 7318 8905
0289 1283 2626 4683 5911 7539 8916
0301 1333 3153 4909 5934 7590 8973
0329 1345 3355 5004 5952 7595 9061
0444 1364 3683 5041 6059 7600 9185
0498 1533 3794 5067 6113 7720 9206
0500 1646 3868 5122 6265 7784 9395
0543 1656 4027 5173 6311 7909 9443
0622 1725 4085 5209 6629 7993 9769
0635 1847 4110 5260 6661 8422 9816
0709 1921 4175 5461 6966 8468
0749 2258 4370 5617 7054 8583
0768 2301 4397 5634 7104 8606
0988 2306 4433 5759 7170 8645
1068 2437 4477 5834 7211 8795

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:13/06/23


DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 175837
2nd Prize Rs.7000/- 58729
3rd Prize Rs.3500/-
06469 06536 10666 15358 17034
27164 36715 70660 81360 89592
4th Prize Rs.200/-
0244 0525 0610 1040 3889 4908 5996
6364 8238 9735
5th Prize Rs.100/-
0222 3030 4307 6637 7060 7372 7412
7485 8407 8408
6th Prize Rs.50/-
0100 1611 3192 4488 5541 7070 8552
0423 1762 3218 4664 5644 7195 8620
0503 1908 3318 4701 5715 7255 8742
0513 1938 3329 4719 5774 7261 8896
0527 1966 3377 4725 5803 7322 8988
0594 2018 3929 4741 5950 7386 9139
0876 2051 3954 4753 6034 7457 9192
0993 2116 4028 4962 6130 7595 9509
1324 2204 4038 4973 6221 7608 9529
1329 2307 4140 4998 6252 8068 9664
1395 2379 4196 5112 6285 8075
1425 2540 4268 5204 6607 8186
1428 2860 4360 5274 6690 8459
1498 3156 4371 5425 6716 8515
1589 3185 4376 5510 6768 8532

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 432941
2nd Prize Rs.7000/- 46565
3rd Prize Rs.3500/-
01607 06257 16761 29498 50450
61138 63721 74104 83990 88568
4th Prize Rs.200/-
0532 3131 3813 4096 5381 6119 7229
7825 8043 8463
5th Prize Rs.100/-
0119 1279 1577 2768 2797 2958 3510
5058 7219 8596
6th Prize Rs.50/-
0118 1754 3790 5294 6572 7975 9435
0458 1854 3814 5372 6707 7993 9738
0577 2316 3833 5449 6766 8359 9816
0638 2360 3945 5607 6847 8497 9833
0666 2413 4292 5804 6983 8648 9860
0693 2550 4428 5871 7073 8754 9876
1001 2843 4566 5956 7197 8923 9885
1059 2940 4629 6033 7284 8935 9916
1096 2954 4632 6097 7375 9017 9939
1100 3094 4635 6183 7626 9041 9976
1147 3506 4744 6229 7676 9075
1253 3535 4756 6266 7768 9089
1453 3555 4921 6308 7770 9162
1515 3645 5002 6441 7784 9279
1646 3707 5023 6474 7895 9369

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:13/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 351236
2nd Prize Rs.7000/- 51803
3rd Prize Rs.3500/-
16152 27575 38694 49377 51426
62513 73533 84213 84621 95411
4th Prize Rs.200/-
1471 2197 4493 5756 6559 6678 6803
7260 7271 8868
5th Prize Rs.100/-
2257 4579 4805 5479 5799 5863 7123
7920 7965 8766
6th Prize Rs.50/-
0088 0899 2098 3693 4943 6978 8978
0093 1008 2103 3850 4952 7455 9069
0208 1039 2119 3934 5050 7482 9285
0211 1153 2218 4037 5113 7530 9325
0287 1316 2252 4131 5194 7690 9511
0306 1344 2295 4156 5423 7774 9579
0342 1417 2349 4166 5489 7782 9584
0416 1508 2521 4307 5754 7977 9860
0426 1664 2906 4346 5802 8311 9917
0521 1769 2928 4431 6261 8436 9957
0600 1867 3139 4489 6328 8452
0607 1909 3235 4532 6491 8500
0756 1910 3273 4549 6847 8712
0775 1928 3398 4591 6883 8717
0827 2018 3655 4897 6932 8752

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 126896
2nd Prize Rs.7000/- 24903
3rd Prize Rs.3500/-
15416 26470 37583 48606 59114
59997 61905 72822 83424 94475
4th Prize Rs.200/-
3728 5916 7832 7879 8024 8953 9026
9542 9639 9873
5th Prize Rs.100/-
0045 1429 1640 3308 3816 7888 8880
9322 9606 9702
6th Prize Rs.50/-
0072 1617 3529 5344 6466 7606 9446
0232 1636 3531 5724 6567 7648 9523
0263 1955 3697 5792 6735 7778 9586
0492 1971 3721 5795 6736 7938 9603
0674 2048 3739 5825 6830 8093 9661
0718 2103 3835 5829 6893 8103 9738
0725 2290 3873 5971 7012 8218 9765
0779 2450 4009 6004 7034 8309 9769
0803 2554 4057 6116 7049 8370 9813
0928 2644 4110 6118 7088 8687 9868
1024 2941 4460 6149 7151 8708
1172 3080 4620 6236 7175 8724
1274 3088 4761 6264 7357 8738
1347 3276 4832 6288 7449 8979
1409 3288 5229 6329 7569 9067



## ఉత్తరాదిని వణికించిన భూకంపం

### రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.7గా నమోదు

**న్యూఢిల్లీ, జూన్ 13:** ఢిల్లీతోపాటు ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 1.30 తర్వాత సంభవించిన భూకంపం కొన్ని సెకన్ల పాటు కొనసాగింది. ఢిల్లీ, చండీగఢ్, పంజాబ్‌లో ప్రకంపనలు వచ్చాయి. జమ్మూకశ్మీర్‌ని శ్రీనగర్‌లో భూమి బలంగా కంపించింది. దోడా జిల్లాలోని గండోహ్ భలెస్సా గ్రామ సమీపంలో 5.7తీవ్రత నమోదైంది. మణిపూర్‌లో స్వల్పంగా భూమి కంపించగా, పాకిస్థాన్‌లోని లాహోర్‌లోనూ భూ ప్రకంపనలు వచ్చాయి. అయితే భూకంపం ధాటికి ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు తెలియరాలేదు. భూకంపానికి సంబంధించిన ఫోటోలు, విడియోలను పలువురు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. వీటిని చూస్తుంటే భూకంపం ప్రభావంతో ఇంట్లోని వస్తువులు ఊగిపోతున్నట్లు కనిపిస్తుంది. కాగా ఆఫ్ఘనిస్థాన్‌లో 5.2 తీవ్రతతో భూకంపం సంభవించిన నేపథ్యంలో గత నెల చివర్లో ఢిల్లీలో తేలికపాటి ప్రకంపనలు వచ్చిన విషయం విదితమే.

# అవినీతి, అక్రమాలకు అతీతంగా ఉపాధి కల్పనే లక్ష్యం

### విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి
### రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
### 22 శాఖలలో 470 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 13, ప్రభాతవార్త:** అవినీతి, అక్రమాలు, పైరవీలకు అతీతంగా ఉపాధి కల్పించటమే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం దోమలగూడలోని పింగళి వెంకట్రామిరెడ్డి హాల్ నందు నిర్వహించిన రోజ్‌గారి మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అభ్యర్థులకు నియామకపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి సేవచేసే అవకాశం నిరుద్యోగులకు ప్రధాని మోడీ కల్పిస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్ష్యాలను ఏర్పరచుకోవటం సులభమని, కానీ అవరోధాలను అధిగమించి ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఎంతో కష్టపడాలని అన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను లెక్కతీయగా 10 లక్షల ఉద్యోగాలు ఉన్నట్లు గుర్తించారని, ఏక కాలంలో పది లక్షల ఉద్యోగాలు భర్తీ చేయటం సాధ్యం కాదు కాబట్టి నెలకు 70 వేల ఉద్యోగాలు చొప్పున భర్తీ చేస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 22, 2022 దేశ యువతకు దీపావళి కానుకగా రోజ్‌గార్ మేళాను ప్రధాని మోదీ ప్రారంభించారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ఆరు రోజ్‌గార్ మేళాలు నిర్వహించి, దాని ద్వారా నాలుగు లక్షల ముప్పై వేల మంది యువతకు ఉద్యోగాలు అందచేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగాలు భర్తీ చేయటం ఇదే తొలిసారని అన్నారు. భారత్ ఈరోజు ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతలోని పారిశ్రామిక నైపుణ్యాన్ని పెంచి, వారు ఉపాధి కోసం వెతికే స్థాయి నుండి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. యువత మేధస్సు ద్వారా రానున్న రోజుల్లో ప్రపంచాన్ని శాసించేలా భారత్ తయారుకానుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దు కోవాలని, ఉద్యోగాలు వచ్చినవారు అంకితభావంతో దేశం కోసం పనిచేయాలని సూచించారు. రోజ్‌గార్ మేళా ఈ విధంగా ప్రతినెలా కొనసాగుతుందని, ప్రతి నిరుద్యోగితో తానే స్వయంగా మా ట్లాడి ఉద్యోగ కల్పన కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఎస్‌బీఐ, యుూబీ ఐ, బ్యాంక్ఆఫ్‌బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సౌత్ సెంట్రల్ రైల్వే, పోస్టల్, ఇన్‌కంటాక్స్ తదితర శాఖలలో అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డిప్యూటి జనరల్ మేనేజర్ హమీద్, వివిధ శాఖల సిఇఒలు, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




రోజ్‌గార్ మేళాలో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

## భౌగోళిక తెలంగాణ వచ్చిందే తప్ప
# బడుగుల తెలంగాణ రాలేదు

● మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 13:** భౌగోళిక తెలంగాణ వచ్చిందే తప్ప బడుగుల తెలంగాణ రాలేదని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యాఖ్యా నించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'గల్ఫ్ బాధితుల సామాజిక భద్రత-ప్రభుత్వాల పాత్ర' అనే అంశంపై గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యం లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ ప్రవాష భారతీయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్ర శంకర్, ఛైర్మన్ గుగ్గిళ్ల రవిగౌడ్, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల స్వదేశ్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గల్ఫ్ కార్మికుల సమస్యలు స్వయంగా అక్కడికి వెళ్లి చూశానని, ఆర్థికమంత్రిగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కేరళ మోడల్ స్టడీ చేసి, దాన్ని అడాప్ట్ చేసుకోవాలని సూచించడం జరిగిందని వివరించారు. ఆరు నెలలకు ఒకసారి కార్మికులు వచ్చిపోయే విధంగా, ట్రాన్స్‌పోర్ట్ కూడా ప్రభుత్వం భరించే విధంగా సూచనలు చేయడం జరిగిందన్నారు. కాని నేడు ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోని పరిస్థితి ఉందన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. గల్ఫ్ బాధితుల డిమాండ్ల సాధనకు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ ప్రవాసి భారతీయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్ర శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు సిఎం కెసిఆర్ గల్ఫ్ కార్మికులకు ఎన్నో తాయిలాలు ప్రకటించి నేటికి నెరవేర్చలేదని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత దాదాపు 1800 గల్ఫ్ కార్మికులు మరణించారని, తెలంగాణ వచ్చిన తర్వాతనే మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక ఎన్ఆర్ఐ పాలసీని చట్టరూపంలో తీసుకు రావాలని, గల్ఫ్ కార్మికుల పిల్లల కోసం ఎల్‌కెజి నుంచి పీజీ స్థాయి వరకు చదువుకునేందుకు వీలుగా గురుకులాలను ఏర్పాటు చేయాలని, వారంతా తెలంగాణ వచ్చిన తర్వాత తమ బతుకులు బాగుపడ్తాయని ఎంతో ఆశించారని, కాని నేడువారంతా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, వారంతా ప్రభుత్వ వ్యతిరేక ఓటుగా మారే అవకాశం ఉందన్నారు. మంత్రి కెటిఆర్‌తో కూడా ఎన్ఆర్ఐ శాఖను ఏర్పాటు చేసి పలు దఫాలుగా సమావేశాలను నిరన్వహించారని, ఇప్పటివరకు వాటి నిర్ణయాలకు ఆమోదం లభించలేదన్నారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

### బండి సంజయ్ వర్సెస్ ఎమ్మెల్సీ కవిత
## ట్విట్టర్‌లో మాటల యుద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 13:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్... బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య ట్విటర్ వేదికగా మాటల యుద్ధం నడిచింది. మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలను ఉద్దేశించి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయగా... కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ కవిత అంతే ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. దీనిపై బండి మరోసారి స్పందించడంతో మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ వేడుకలను ఉద్దేశించి బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా పలు విమర్శలు చేశారు.' రాష్ట్ర గవర్నర్‌కు దక్కదు గౌరవం, అడబిడ్డలకు లేదు అండ, గిరిజన మహిళలపై పోలీస్ గిరీ, బతుకమ్మను అవమానపరిచినోడితో ఆలింగనం, ఇంటి బిడ్డకు మాత్రం బలగంతో నిలబడతవ్ అడ్డం, అదిరింది కెసిఆర్ నీ మహిళా సంక్షేమం అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. బండి సంజయ్ చేసిన ట్వీట్‌కు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. 'ఆడబిడ్డలు తలుచుకుంది ఇక బిజెపి అడ్రస్ గల్లంతవుతుంద'ంటూ ట్వీట్ చేశారు. పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలోరాష్ట్రపతికి గౌరవం దక్కదు... మహిళా రెజ్లర్లు ధర్నా చేస్తున్నప్పటికీ తప్పు చేసిన బిజెపి ఎంపీపై చర్యలు ఉండవు అని కవిత తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

### కుటుంబ పెద్ద చనిపోయాడని
## భార్య, బిడ్డలు ఉరి వేసుకొని ఆత్మహత్య

**హైదరాబాద్ (సికింద్రాబాద్), జూన్ 13 ప్రభాతవార్త:** అనారోగ్యం కారణంగా తండ్రి మరణం తట్టుకోలేక కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తూర్పుగోదావరికి చెందిన సూర్యనారాయణ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేసేవాడు. గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ రెండు నెలల కిందట మరణించినట్లు పోలీసులు తెలిపారు. దాంతో భార్య విజయలక్ష్మి(55), ఇద్దరు కుమార్తెలు వర్క్‌ఫ్రం హోమ్ ఉద్యోగం చేస్తున్న చంద్రకళ (30), దివ్యాంగురాలైన సౌజన్య(29) ఓల్డ్ బోయిన్‌పల్లిలో అద్దెఇంట్లో వేరువేరు గదులలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతుండడంతో ఏంచేయాలో తెలియని పరిస్థితిలో తమ చావులకు ఎవరూ కారణం కాదని సూసైడ్‌నోట్ రాసి బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం వేరేవేరు గదులలో ముగ్గురు ఫ్యాన్‌లకు చున్నీలతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి వారి స్వస్థలానికి తరలించారు.



మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్‌భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

### ఏమి చేశారని
## అమిత్‌షా ఖమ్మం వస్తున్నారు?

### ఇక్కడ కమ్యూనిస్టులది సమాజ బలం
### బిఆర్ఎస్‌తో పొత్తు స్టేటస్‌కోలో ఉంది
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు గడుస్తున్నా పునర్విభజన చట్టంలోని హామీలు నెరవేర్చని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఖమ్మం వచ్చే నైతిక హక్కు లేదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన ఎంత పెద్ద వల తీసుకొచ్చినా చేపలు కాదు కదా కనీసం పాములు కూడా పడవన్నారు. ధరణిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్‌తో పొత్తు స్టేటస్ కో మాదిరిగా ఉందని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, బాలమల్లేష్‌తో కలిసి కూనంనేని మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. నడిరోడ్డులో నిలబడి అటూ ఇటూ చూస్తున్న వారిని పట్టుకుందామని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చూస్తోందని కూనంనేని విమర్శించారు. మోడీ అమిత్ షాలు కవలలన్నారు. వారు తెలంగాణకు ఏమీ చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఇచ్చారా? అని నిలదీశారు. బయ్యారంలో ఇనుపఖనిజం ఉందని కేంద్ర మంత్రే చెప్పారని అయినా ఉక్కు పరిశ్రమ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జనాభా ప్రాతిపదికన జరిగే నియోజకవర్గాల పునర్వి భజనలో దక్షిణాదికి నష్టం జరుగు తుందన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు యథాతథ స్థితిలో ఉందని తాము భావిస్తున్నట్టు చెప్పారు. లక్ష గొంతుకల రణనినాదం పేరిట కొత్తగూడెంలో ఆదివారం నిర్వ హించిన సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ బ్రహ్మాండగా విజయవంతమైంద న్నారు. ఒడిశా లోని బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయ లేదని అజీజ్ పాష ప్రశ్నించారు.

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం)
ఫోన్: 040-23489000 / 9244-040-23396552,
ఫ్యాక్స్: 040-23310076, పంజాగుట్ట, హైదరాబాద్-500082,
తెలంగాణ, వెబ్‌సైట్: www.nims.edu.in

File No. SRC/AC-4/477/2018
నోటిఫికేషన్

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (NIMS)కి నెఫ్రాలజీ విభాగంలో పరిశోధన ప్రాజెక్ట్ కోసం క్లినికల్ రీసెర్చ్ కో ఆర్డినేటర్ అవసరం. అభ్యర్థులు నిమ్స్ వెబ్‌సైట్: www. nims.edu.in లో వివరాలను చూడవచ్చును.

సం/-ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్
DIPR.No.691-DP/CL/Advt/1/2023-24
తేదీ:13.06.2023

hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.

బహిరంగ ప్రకటన HMDA చట్టం 2008 యొక్క 15(3) సెక్షన్ క్రింద
(ప్రభుత్వ మెమో. నం. 6535/Plg.I(1)/2023, తేది: 08.05.2023)

G.O.Ms.No.33, MA & UD తేది:24.01.2013 ప్రకారం ఆమోదింపబడిన ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్-MDP-2031 లో ఉద్దేశించబడిన భూమి వినియోగానికి ఈ దిగువ ముసాయిదా మార్పు చేయడానికి HMDA చట్టం 2008 (2008 యొక్క చట్టం నం.8) సెక్షన్ 15 యొక్క సబ్ సెక్షన్ (1) చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిసూ ప్రతిపాదించడమైనది. శామీర్‌పేట (గ్రా) శామీర్‌పేట (మం) మేడ్చల్-మల్కాజ్‌గిరి (జిల్లా)లోని సర్వే నం.1258, 1259లో వున్న 31242 చ.మీటర్ల విస్తీర్ణ స్థలం ఏదైతే ప్రస్తుతం G.O.Ms.No.33, MA & UD తేది: 24.01.2013 ప్రకారం ఆమోదింపబడి ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం పబ్లిక్ యుటిలిటీ వినియోగ జోన్‌గా అధికారయుతంగా నిర్దేశించబడిందో ఆ స్థలం ప్రస్తుతం నివాసిత వినియోగ జోన్‌గా ఉద్దేశించబడటానికి ప్రతిపాదించడమైనది. పై దాని యొక్క వివరాలు వెబ్‌సైట్లు http://gazette.telangana. gov.in// మరియు http://hmda.gov.in// లలో అందుబాటులో ఉన్నాయి. ఏ వ్యక్తి లేదా సంస్థ నుండి సదరు ప్రతిపాదనలకు సంబంధించిన అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడును. వారు తమ అభ్యంతరాలు/సూచనలు లిఖితపూర్వకంగా M.C, HMDA కు గానీ లేదా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, MA & UD విభాగం, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్‌కుగానీ ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (15)పదిహేను రోజులలో దాఖలు చేయవచ్చును.

సం/-. మెట్రో పాలిటన్ కమిషనర్ HMDA తరపున.
DIPR No.3107-PP/CL/Advt/1/2023-24 తేది: 13.06.2023

BHEL
భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
మానవ వనరుల విభాగం రామచంద్రాపురం, హైదరాబాద్-502032

ప్రకటన నం. PTMC/2023/01

బి.హెచ్.ఇ.ఎల్, హెచ్.పి.ఇ.పి, హైదరాబాద్ వారు: ఎం.బి.బి.ఎస్ (ఒక సంవత్సరం అనుభవంతో) ఎం.బి.బి.ఎస్(ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీలో ఒక సంవత్సరం అనుభవంతో), మరియు స్పెషలిస్ట్ (అప్తమాలజిస్ట్) గైనకాలజిస్ట్, రేడియోలోజిస్ట్) ఉద్యోగాలలో పార్ట్ టైం మెడికల్ కన్సల్టెంట్లు (PTMC) గా నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. సంబంధిత నియామకం పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికపై ఒక సంవత్సరం వ్యవధికి మాత్రమే వర్తిస్తుంది. (ఆవశ్యకత, పనితీరును బట్టి పొడిగించబడవచ్చు). పారితోషికం ఉద్యోగాన్ని అనుసరించి గంటల ప్రాతిపదికపై ఉంటుంది. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు, దరఖాస్తు ఫారం దాఖలు మరియు ఇతర సమాచారానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మా వెబ్‌సైట్ https://hpep.bhel.com/ మరియు https://careers.bhel.in పై లభించే వివరమైన ప్రకటనను పరిశీలించగలరు.

### బెంగాల్ సిఎం మమతాబెనర్జీకి బంగ్లా ప్రధాని మామిడి పండ్ల బహుమతి



**ఢాకా, జూన్ 13:** బంగ్లాదేశ్‌ప్రధాన మంత్రి షేక్ హసీనా పశ్చిమ బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తమ దేశంలో పండించిన అత్యంత ప్రాచుర్యం కలిగిన 600 కిలోల మామిడిపండ్లను పంపించారు. ఇరుప్రాంతాలమధ్య కొనసాగుతున్న స్నేహ, దౌత్యబంధాలకు గుర్తుగా ఈ మామిడి పండ్లను పంపించినట్లు బంగ్లాప్రభుత్వం ప్రకటించింది. హిమ్‌సాగర్, లాంగ్రారకాల మామిడిపంట్లను మమతాదీదీకి పంపించామని బంగ్లా అధికారులు తెలిపారు. గత ఏడాది ఇకూడా మేం బెంగాల్‌ముఖ్యమంత్రికి మామిడిపంట్లను పంపించామని బంగ్లాదేశ్ డిప్యూటి హైకమిషన్‌లోని అధికారి ఒకరు తెలిపారు. అయితే బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా ఈశాన్య రాష్ట్రాల్లోని అందరు ముఖ్యమంత్రులకు ఈ మామిడిపండ్లను సాంప్రదాయంగా పంపిస్తున్నారు. గత ఏడాది ఆమె ప్రధాని నరేంద్ర మోడీతోపాటు పశ్చిమబెంగాల్, త్రిపుర, అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్నేహబంధానికి గుర్తుగా మామిడి పండ్లను పంపించారు.

# సిసిఎస్‌కు చిక్కిన పాత నేరగాళ్లు

● చోరీ సొత్తు స్వాధీనం

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** నగరంలో దొంగతనాలను పాల్పడుతున్న ఇ ద్దరు పాత నేరగాళ్లను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 25 లక్షల రూపాయల విలువచేసే నగలు, నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శబరీష్ మంగళవారం మీడియాకు వెల్లడించా రు. ఈ నెల నాలుగవ తేదీన మాదన్నాపేట్‌లో నివసించే సుదర్శన్ సింగ్ అనే వ్యక్తి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు బద్దలు కొట్టి బంగారు నగలు దోచుకున్న ట్లు అందిన ఫిర్యాదు మేరకు సెంట్రల్ జోన్ సిసిఎస్ పోలీసులు విచారణ చేబట్టగా దీని వెనుక పాత నేరగాళ్ల పాత్ర వెలుగు చూసింది. తలాబ్‌కట్టకు చెందిన మహమ్మద్ షాబాజ్ హుస్సేన్ (42) అనే ఆటో డ్రైవర్ (ఇతను ఓ పాత నేరగాడు) పాటు అతని అనుచరుడు పహాడిషరీఫ్‌కు చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (33) అనే ప్రైవేటు ఉద్యోగి హస్తం వున్నట్లు తేలింది. వీరిలో షాబాజ్ గతంలో ఖమ్మంతో పాటు లంగర్‌హౌస్‌లో జరిగిన చోరీ కేసుల్లో నిందితుడుగా వున్నాడు. వీరిద్దరిపై నిఘా వుంచగా సోమవారం రాత్రి పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 209 గ్రాముల బంగారు నగలు, 1.250 కిలోల వెండి నగలు, 35 వేల రూపాయల నగదును, రెండు ద్విచక్ర వాహనా లు, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఎసిపి హరీష్ కౌశిక్ నేతృత్వంలోని పోలీసు బృందం వీరిని అరెస్టు చేసింది.



పాత నేరగాళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తును మీడియాకు చూపుతున్న సిసిఎస్ డి సిపి శబరీష్

# సైబర్ నేరగాళ్ల భరతం పడుతున్న టిఎస్‌సిఎస్‌బి

● తెలంగాణసహా ఐదు రాష్ట్రాలకు నోడల్ ఏజెన్సీగా గుర్తింపు
● ప్రజాచైతన్యం ద్వారా సైబర్ నేరాలకు అడ్డుకట్ట..
టిఎస్‌సిఎస్‌బిని పటిష్టం చేస్తాం: డైరెక్టర్ స్టీఫెన్ రవీంద్ర



టిఎస్‌సిఎస్‌బి గురించి వివరిస్తున్న డైరెక్టర్ స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** అంతకంతకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలను నివారించేందుకు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూ రిటీ బ్యూరో (టిఎస్‌సిఎస్‌బి)ను రాబోయే రోజుల్లో మరింత పటిష్ట పరుస్తామని ఈ విభాగం డైరక్టర్ స్టీపెన్ రవీంద్ర అన్నారు. ఇదే సమయంలో సైబర్ నేరాల నివారణ కు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేబడతామని ఆయన తెలిపారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో వున్న టిఎస్‌సిఎస్‌బి పనితీరును ఆయన మంగళవారం మీడియా ప్రతినిథులకు వివరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పాటైన టిఎస్‌సిఎస్‌బి దేశంలోనే మొద టిదని, రాజస్తాన్, మహారాష్ట్ర, కర్నాటక, గోవా, ఝార్కండ్ రాష్ట్రాలకు నోడల్ ఏజెన్సీగా వుందని తెలిపారు. సైబర్ నేరాలను సమూలంగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక దృష్టితో ఏర్పాటు చేసిన టిఎస్‌సిఎస్‌బి వల్ల రాబోయే రోజుల్లో మెరుగైన ఫలితాలు వుంటాయని ఆయన తెలిపారు. టిఎస్‌సిఎస్‌బిలో రెండు ఉప విభాగాలు వున్నాయని మొదటి క్రైం వింగ్, రెండవది సైబర్ సెక్యూరిటీ వింగ్ అని స్టీపెన్ రవీంద్ర తెలిపారు. ఈ రెండు ఉప విభాగాలకు ఎస్‌పి స్థాయిలో వున్న ఇద్దరు అధికారు లు పర్యవేక్షకులుగా వుంటారని ఆయన తెలిపారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన సైబర్ నేరాలు నేడు మా రుమూల ప్రాంతాలకు సైతం విస్తరించాయని, ఇది వరకు దేశంలోని సుదూర ప్రాంతాలో వుండే నేరగాళ్ల నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేకచోట్ల వుండి నేరాలకు పాల్పడు తున్నారని ఆయన తెలిపారు. ఇందుకు టెక్నా లజి పెరగడం ఒక కారణంగా ఆయన వెల్లడించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం దేశ వ్యాప్తంగా వున్న టోల్ ఫ్రీ నం బర్ 1930 నంబర్‌కు నిత్యం వేలాది కాల్ స వస్తుంటాయని, ఇందులో తెలంగాణకు సంబంధించిన కాల్స్‌ను టిఎస్‌సిఎస్‌బిలోని కాల్ సెంటర్‌లోని ఉద్యోగులు రిసీవ్ చే సుకుంటారని ఆయన అన్నారు. బాధితులు నేరుగా ఫోన్ చేసే అవకాశం వుండడంతో పాటు వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని స్టీపెన్ రవీంద్ర తెలిపారు. టిఎస్‌సిఎస్‌బిలో ఐదు వందల మంది వరకు నిపుణులైన అధికారులు, ఇతర సిబ్బంది వున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోని సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదు లను అక్కడి అధికారులు విచారిస్తామని, రాష్ట్రంలోని మిగతా జిల్లాలు, కమిషనరేట్లలో వస్తున్న ఫిర్యాదులను టిఎస్‌సిఎస్‌బి పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. టిఎస్‌సి ఎస్‌బికి నిత్యం 700 కాల్స్ వస్తుంటాయని ఇందులో 50 శాతం ఇదివరకు చేసిన ఫిర్యాదులపై బాధితులు దర్యాప్తు ఏ స్థాయిలో వుందో తెలుసుకునేందుకు చేస్తుంటార ని, మిగతా కాల్స్ సాధారణ ఫిర్యాదులుగా వుంటున్నాయని ఆయన అన్నారు. సైబర్ నేరాల విచారణ వరకు వస్తే ఇదివరకు ఒక కేసు విచారణకు సగటున రెండు వేల గంటల సమయం పట్టేదని, దీనిని ప్రస్తుతం 250 గంటలకు కుదించామని ఆయన తెలిపారు. టిఎస్‌సిఎస్‌బి ఏర్పాటు వల్ల రాబోయే రోజుల్లో కచ్చితంగా సైబర్ నేరా లు తగ్గే అవకాశం వుందని, ఇదే సమయంలో నేరగాళ్ల అరెస్టు పెరుగుతుందని, దీంతో పాటు పట్టుబడ్డ నిందితులకు శిక్షలు కూడా వుంటాయని స్టీపెన్ రవీంద్ర తెలిపా రు.

### సైబర్ క్రైం వింగ్, సైబర్ సెక్యూరిటీ వింగ్‌ల పనితీరు వివరించిన ఎస్‌పిలు రఘువీర్, విశ్వజిత్

అంతకుముందు టిఎస్‌సిఎస్‌బిలో ఉప విభాగాలుగా వున్న సైబర్ క్రైం వింగ్, సైబర్ సెక్యూరిటీ వింగ్‌ల పనితీరును వాటి ఎస్‌పిలు రఘువీర్, విశ్వజిత్‌లు మీడియా కు వివరించారు. సైబర్ క్రైంతో పోలిస్తే సైబర్ సెక్యూరిటీకి ఆవశ్యత ఎక్కువగా వుండడం విశేషం. ఈ విభాగం పనితీరు గురించి వివరించిన ఎస్‌పి విశ్వజిత్ రాబోయే రోజుల్లో అన్ని ఐటి కంపెనీల సహా పెద్ద సంస్థలు కచ్చితంగా సైబర్ సెక్యూరిటీ విషయంలో కచ్చితంగా భద్రత ప్రమాణాలను పాటించాల్సి వుంటుందని అన్నారు. ఈ విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా భారీ మూల్యం చెల్లించాల్సి వుంటుందని ఆయన అన్నారు. సైబర్ సెక్యూరిటీ విభాగంలో వున్న వ్యవస్థ గురించి ఆయన వివరి స్తూ ప్రపంచంలో ఎక్కడ తీవ్రమైన సైబర్ నేరం జరిగినా దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుంటామని, ఇలాంటిది మన దగ్గర జరగకుండా జాగ్రత్తలు తీసు కుంటామని తెలిపారు. ఇందుకు సంబంధించి సైబర్ సెక్యూరిటీ వింగ్‌లో వున్న ఉపకరణాలు మంచి ప్రమాణాలతో కూడుకున్నవని ఆయన తెలిపారు. సైబర్ క్రైం విం గ్ ఎస్‌పి రఘువీర్ ఈ విభాగం పనితీరు గురించి వివరిస్తూ తమ విభాగంలో సైబర్ నేరాల ఫిర్యాదుకు ఒక పోలీసు స్టేషన్ ఏర్పాటయ్యిందని, దీనికి అధిపతిగా ఒక డిఎస్‌పి వున్నారని తెలిపారు. సైబర్ నేరాల పర్యవేక్షణ ఇప్పటి వరకు సిఐడి ఆధ్వర్యంలో వుండేదని, ఇకముందు టిఎస్‌సిఎస్‌బి పరిధిలో వుంటుందని ఆయన తెలిపా రు. సైబర్ నేరాల విచారణకు తమ వద్ద వున్న ఉపకరణాలను ఆయన మీడియాకు చూపించడంతో పాటు వాటి పనితీరును వివరించారు. ఇదే సమయంలో సైబర్ నే రాలకు సంబంధించి బాధితులు 1930కి చేసే ఫిర్యాదులను రిసీవ్ చేసుకునేందుకు ఇక్కడ వున్న సిబ్బంది ఎలా పనిచేస్తారనేది కూడా ఆయన వివరించారు. సైబర్ నే రాల నివారణకు ప్రతీ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని రఘువీర్ చెప్పారు.

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ ఫోకాల్డ్

# మిస్టరీగా మిస్సింగ్ కేసులు!

దేశంలో నేరాలతోపాటు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. దేశవ్యాప్తంగా వేలాది మంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాల తరబడి కూడా వారి ఆచూకీ లభ్యంకావడం లేదు. ఈ కేసుల దర్యాప్తుల్లో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇటీవల న్యాయస్థానాల దృష్టికి కూడా ఈ విషయం వచ్చింది. మిస్సింగ్ కేసులపై ఎందుకు సమగ్రమైన చర్యలు తీసుకోలేకపోతున్నారని పోలీసులను తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. గత ఐదేళ్లల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎనిమిదివేల మందికిపైగా అదృశ్యమైపోయారని ఆ మేరకు కేసులు కూడా నమోదయ్యాయని వారిలో ఎస్సీ,ఎస్టీ, బిసివర్గాలకు చెందినవారే అధికంగా ఉన్నారని దాఖలైన పిటిషన్‌ను గతంలో తెలంగాణ హైకోర్టు విచారించింది. ఒక్క తెలంగాణలోనే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా రానురాను మిస్సింగ్ కేసులు పెరిగిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొని దేశంలోని అనేక కోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినసందర్భాలున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గతంలో హైదరాబాద్ ఒక యువతి అదృశ్యమైపోతే పోలీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో ఆ యువతి తండ్రి హైకోర్టులో 'హెబిఎస్ కార్పస్' పిటిషన్ దాఖలు చేయడంతో డిజిపి స్వయంగా కోర్టుకు వచ్చి జవాబు చెప్పుకోవాల్సిన పరిస్థితిఏర్పడింది. అయితే ఎంతోకాలంగా అదృశ్యమైన ఆ యువతి కోర్టు హాలులో ప్రత్యక్షమైంది. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఫలితం ఉంటుందనే విశ్వాసం సాధారణ ప్రజల్లో పెరిగిపోతున్నది. అనారోగ్యంతోనో, ప్రమాదాల్లోనో, ఇతర కారణాలతో మరణిస్తే కుటుంబ సభ్యులకు బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తుల జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథిలాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేసుకుంటారు. కొందరు పెద్దలు, ప్రముఖులు, నాయకులు అయితే ఈ వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలు పెట్టి వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. కానీ ఎవరైనా ఆకస్మికంగా అదృశ్యమైతే ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో,బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు. తిరిగివస్తారో రారో తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం.ఇక మరికొందరు అయితేగుడులు,గోపురాల చుట్టూ తిరుగుతుంటారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతుంటారు.వారు చెప్పేదంతా అమలు చేస్తుంటారు. ఇందుకు ఎన్ని వ్యయప్రయాసలు పడుతున్నారో చెప్పలేం. పోలీసుల దృష్టికి రాకుండా ఎన్నో కేసులున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గ్రామాల్లో యువతీ యువకుల అదృశ్యం గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకు గురిచేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొందరు ముందుకు రావడం లేదు. ఇలా ఎన్నో కేసులు నమోదు కావడం లేదు. నమోదైన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడంలేదు. వారికిఉన్న పనులు, ఒత్తిడి, ప్రాధాన్యతల దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపే సమయం కానీ, అవకాశం కానీ లేకుండాపోతుంది. ఎవరైనా విఐపిలో లేక వారి కుటుంబ సభ్యులో మిస్సయినప్పుడు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కనపడినా ఫలితం లేకుండాపోతున్నది. చాలా కాలం క్రితం సీనియర్ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి మనువడు అదృశ్యమైన కేసును రాష్ట్ర పోలీసులు ప్రతిష్టాకరంగా తీసుకొని దర్యాప్తు కొనసాగించారు. ఫలితం లేకపోవడంతో ఆ తర్వాత ఆ కేసును సిబిఐకి అప్పగించారు. ఇంతవరకు ఆచూకీ లేదు. సాక్ష్యాత్తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సెక్షన్ ఆఫీసర్‌గా ఉన్నఅధికారి 1990లో అదృశ్యమైతే ఇంతవరకు ఆచూకీ లేదు. ఎంసెట్ టాప్ ర్యాంకర్లు, వైద్య, ఇంజినీరింగ్ అభ్యసిస్తున్న ప్రతిభా వంతులైన విద్యార్థులు నలుగురు అదృశ్యమై రెండు, మూడు దశాబ్దాలు దాటిపోతున్నా ఇప్పటికీ వారుఏమ య్యారో తెలియదు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీవిరమణ చేసిన సైదులు అదృశ్యమైపో యారు.ఆయన సోదరీ, కుటుంబ సభ్యులు కాలికి బలపంకట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు.ఇలాంటి కేసులు ఎన్నో మిస్టరీగా మిగిలిపోతున్నాయి.ఆ కుటుంబాలు అను భవిస్తున్న బాధ వర్ణనాతీతం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. దీనికి ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఏర్పాటు చేయడంతోపాటు చట్టానికి మరింత పదును పెట్టాలి.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం. ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

## ప్రజావాక్కు



### భారత్ మేల్కొనాలి

తాజాగా భారత వైద్య పరిశోధనా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఒకపరిశోధనాపత్రం ప్రముఖఅంతర్జాతీయ పత్రిక లాన్‌సెట్‌లో ప్రచురితమైంది.దానిప్రకారం భారత్‌లో ఇప్పుడున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు 10 కోట్లమంది. మరికొద్ది కాలంలో ఆ వ్యాధిబారిన పడబోయే రిస్క్ ఉన్నవారు (సాధారణం కన్నా ఎక్కువ బ్లడ్‌షుగర్ కలిగి ఉన్నవారు ప్రీ డయాబెటిక్స్)13 కోట్ల మంది.ఈ వ్యాధి మాత్రమే కాకుండా స్థూలకాయం, అధిక రక్తపోటు, రక్తంలో ఎక్కువ కొలెస్ట్రాల్ ఉన్నవారు ఈ దశాబ్దంలో ఎక్కువ సంఖ్యలో నమోదయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం రానున్న ఏడేళ్లలో భారత్ అదనంగా ఆరు లక్షల కోట్ల రూపాయల్ని ఈ వ్యాధుల వల్ల నష్టపోతుంది. ఈ నివేదికల్లో అంకెలపై భేదాభిప్రాయాలు ఎవరికైనా ఉండొచ్చు. కానీ అందరూ అంగీకరించేది ఒకటే. అదేమిటంటే భారత్ ప్రపంచ మధుమేహ కేంద్రంగా మారిందని, జీవనశైలి వ్యాధులు అంటురోగాల కన్నా ఎక్కువగా విజృంభిస్తున్నాయని, ఇది భయపడాల్సిన విషయం. ఇక ధైర్యం పొందాల్సిన విషయం ఏమిటంటే సరైన ప్రణాళికతో ఈస్థితినుండి బయట పడొచ్చు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సెలవులు పొడిగించాలి

**తెలంగాణలో** సోమవారం నుండి బడులు ప్రారంభం అయ్యాయి. తీవ్రఎండలకు విద్యార్థులు తక్కువగా బడులకు వస్తున్నారు. వేడి వడగాలుల ప్రభావంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉన్నారు. సుమారు 48 డిగ్రీల వరకుఉష్ణోగ్రత నమోదు అవుతూఉంది. తీవ్ర ఉక్కపోత మధ్య ఇబ్బందులు పడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. పక్క రాష్ట్రంలో ఎండల తీవ్రతకు ఒంటిపూట బడులు పెట్టారు. వాతావరణం చల్లబడే వరకు మన రాష్ట్రంలో కూడా ఒంటిపూట బడులు లేదా వారం రోజుల పాటు సెలవులు ప్రకటించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలరెడ్డిజిల్లా

### బదలీలు చేయాలి

**రాష్ట్రప్రభుత్వం** పరిధిలోపనిచేస్తున్న ఉద్యోగులు చాలా మంది తమ ప్రాంతాలకు వెళ్లి,ఇతర జిల్లాల్లో పనిచేస్తున్నారు. కన్నవారిని, కుటుంబ సభ్యులను వదలి చాలా దూరం వెళ్లి పని చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. చాలా మనోవేదనను చెందుతున్నారు. తాము ఒక చోట, తమ కుటుంబ సభ్యులు మరో చోట ఉన్నారని తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఇలా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టాలి. ఇలా ఇబ్బందులకు గురవుతున్న వారిని కనీసం ఉమ్మడి జిల్లాలకు అయినా బదలీ చేస్తే బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### అశ్లీలతను అరికట్టాలి

**ప్రస్తుతం** ఓటిటిల హవా కొనసాగుతోంది. ఓటిటిలు వచ్చాక ప్రజలు సినిమాలని సినిమా థియేటర్‌కి వెళ్లి చూడడం తగ్గించి వేసి కుటుంబ సమేతంగా ఇంట్లోనే చూడడం ప్రారంభించారు. ఓటిటిలకి సెన్సార్ కట్‌లు లేకపోవడం వల్ల తమ వ్యూవర్‌షిప్ కోసం సినిమాలని, వెబ్‌సిరీస్‌లను అశ్లీలతతో కూడిన అలాగే అసాంఘిక కార్యకలాపాలతోకూడిన కంటెంట్‌తో డైరెక్ట్‌గా రిలీజ్ చేస్తున్నారు.ఇలాంటివాటిని కుటుంబ సమేతంగా చూసేటప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చేసింది. ఇప్పుడు పిల్లలు, పెద్దలు అని తేడాలేకుండా ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. ఇటువంటి బోల్డ్ కంటెంట్‌తో కూడిన సినిమాలు, వెబ్‌సిరీస్‌లని ఓటిటిలలో చూడడం వల్ల పిల్లలు పెడదారి పట్టే అవకాశం ఉంది. కాబట్టి ఓటిటిలని సెన్సార్ షిప్ పరిధిలోకి తెచ్చి అశ్లీలతను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బోయ వీరస్వామి, సోగనూర్, కర్నూలు

### పార్టీలకు మిగిలేది ఆశాభంగమేనా!

**కర్ణాటకలో** ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంది. బొమ్మై పాలన అధ్వాన్నంగా ఉంది. కర్ణాటక కమిషన్‌ల రాష్ట్రంలో పేరుపడిపోయింది. ఇవికాక ఆ రాష్ట్రంలో ఒకసారి గెలచిన పార్టీ వరసగా రెండోసారి గెలచిన దాఖలాలు లేవు.కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడానికి ఇలా ఎన్నో కారణాలున్నాయి. కానీ తెలంగాణలో పరి స్థితి అలాలేదు. సంక్షేమ పథకాలకు మరోపేరులా చేసారు కెసిఆర్. కర్ణాటకలో బిజెపికి ఉన్నంత ప్రజావ్యతిరేకత టిఆర్ ఎస్‌కి లేదు.కర్ణాటకలోఉన్న సాంప్రదాయం తెలంగాణలోలేదు. ఇప్పటికెటిఆర్ వరుసగా రెండుసార్లు ఎన్నికల్లో గెలిచింది. గ్రూపు గొడవలు,కొట్లాటలతో సతమతవుతున్న కాంగ్రెస్, తెలం గాణకు ఏమీచేయని,ఏమీవ్వని బిజెపిలు అధికారంలోకి ఎలా వస్తాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

**రాష్ట్రవ్యాప్తంగా** పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీకావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీలభర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-జి.వెంకటేశ్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మద్దతు ధర రైతులకు ఊరట కల్పించేనా?

*దళారుల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తిచేసేందుకు 1966-67వార్షిక సంవత్సరంలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తున్నట్లు చెప్పింది. వాస్తవ పంట వ్యయానికి అనుగుణంగా ఎప్పుడు ఏ ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించలేదు. అందువలన అవి రైతాంగ ప్రయోజనాలను కాపాడలేకపోయాయి. ఏ పార్టీ ప్రభుత్వం కూడా తాము ప్రకటించే మద్దతుధరలకు చట్టబద్ధత కల్పించడం కానీ, పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించడం కానీ చేయలేదు. మార్కెట్లో మద్దతు కన్నా పంటల ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వమే భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా పంటలు కొనుగోలు చేయిస్తానని చెప్పినా ఆచరణలో ఉద్దేశపూరితంగా విఫలమయ్యాయి. ఎఫ్‌సిఐ నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితమైంది. పంటల అమ్మ కాలకు ప్రైవేట్ వ్యాపారులే రైతులకు శరణ్యమైనారు.*

**బొల్లిముంత సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వం మరోసారి మద్దతు ధరల మాయాజాలానికి తెర లేపింది. 2023-24 సంవత్సరానికి 23 పంటలకు మద్దతు ధరలను ప్రకటించింది. చెప్పిన మాట ప్రకారం సేద్యపు ఖర్చులపై అదనంగా 50 శాతం మద్దతు ధర ప్రకటించింది. ఫలితంగా ఈ మద్దతు ధరలతో రైతాంగం నష్టపోవడం, అప్పులపాలై సంక్షోభంలో కొట్టుమిట్టాడటం, ఆత్మహత్యలపరంపర కొనసాగడం ఎక్కువ అవుతుందేగాని తగ్గదు. వ్యవసాయమంత్రిత్వ శాఖ విభాగం కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా వ్యవసాయ ఖర్చులను తీసుకుని వాటి సరాసరి లెక్కించి కేంద్రానికి ధరల సిఫార్సులను నివేదిస్తుంది. తక్కువ పంట ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ధరలను సిఫార్సులు చేయడంగానే ఉంటుంది. కనీసం ఈ సిఫార్సులను గాని, రాష్ట్రాలు పంపే సిఫార్సులను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ఇష్టానుసారంగా మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది. మద్దతు ధరలకు గీటురాయిగా కేంద్రం తీసుకుంటున్న పంట ఖర్చులకు వాస్తవ, ఖర్చులకు చాలా వ్యత్యాసం ఉంది. ఎ2 విధానం ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,కూలి, లీజుకి తీసుకునే భూమి, ఇంధనం నీటిపారుదల ఖర్చులు, పంట ఖర్చులుగా పరిగణించబడుతుంది.ఎ2+ఎఫ్‌ఎల్‌లో, ఎ2లో చేర్చని కుటుంబ ఖర్చు కూడా కలిగి ఉంటుంది. సి2 పద్ధతి అనేది ఎ2+ఎఫ్‌ఎల్‌పై అద్దెలు, యాజమాన్యంలోని భూమిపై స్థిర, మూలధనంపై వడ్డీ కూడా కలిపి మద్దతు ధర నిర్ణయించడం.కేంద్ర ప్రభుత్వం ఎ2 ఖర్చులలో భూమి అద్దె మినహాయించి మిగతావి పంట ఖర్చులుగా తీసుకుని మద్దతు ధరలను ప్రకటిస్తున్నది. ఎకరా వరి సేద్యపు ఖర్చుదాదాపు 35వేలు.దీనిసగటు దిగుబడి 22క్వింటాళ్లు. క్వింటా ఉత్పత్తి ఖర్చు 1600.దీనిపై 50 శాతం అదనంగా పెంచి మద్దతు ధర ప్రకటిస్తే 2400గా ఉండాలి. ప్రభుత్వం మాత్రం క్వింటా మేలురకం వరికి ఉత్పత్తి ఖర్చు 1470 రూపాయలుగా నిర్ణయించి దానిపై 50 శాతం పెంచి మేలు రకం ధాన్యానికి 2203 నిర్ణయించింది. సాధారణ రకానికి 2183 మద్దతు ధర ప్రకటించింది. ఎ2+ఎఫ్ఎల్ ప్రకారం ఎ2లో కలపని కౌలు ఖర్చు 15వేలు కలిపితే ఎకరా వరి పంట ఖర్చు 50 వేలు. క్వింటా వరి ఉత్పత్తి ఖర్చు రూ.2272. దానిపై 50 శాతం పెంచితే 3336 మద్దతు ధర ప్రకటించాలి. సి2 ప్రకారం ఎ2+ఎఫ్‌ఎల్‌లో కలపని అద్దెలు, అప్పులపై వడ్డీలను పంట ఖర్చులో అదనంగాఉంటుంది. ఈ వడ్డీ 8వేల దాకా ఉంటుంది. దీని ప్రకారం ఉత్పత్తి ఖర్చు 58వేలు. దాని ప్రకారం క్వింటా ఉత్పత్తి ఖర్చు 2636 రూపాయలు.దానిపై యాభైశాతం కలిపితే 3954 రూపాయలు మద్దతు ధర ఉండాలి. తెలంగాణలో ఎకరా పత్తి పంట సాగు వ్యయం 40వేలు కాగా, సగటు దిగుబడి ఏడు క్వింటాళ్లు. క్వింటా ఉత్పత్తి ఖర్చు 5,900 రూపాయలు.దీనిపై యాభై శాతం పెంచితే 7958 రూపాయల మద్దతు ధర ఉండాలి. కౌలు చెల్లింపు 12వేలు కలిపితే వడ్డీలు ఐదువేల కలిపితే సేద్యపు ఖర్చు 53,400గా ఉంది. దీని ప్రకారం క్వింటా ఉత్పత్తి ఖర్చు 7628 రూపాయలు. దీనికి 50 శాతం కలిపితే 11,442 రూపాయలు మద్దతు ధరగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొడవు పింజ పత్తికి 7020, మీడియం పత్తికి 6620 రూపాయలు. మిగతా పంటలకు కూడా ఈ విధంగానే కేంద్రం మద్దతు ధరలు ప్రకటించడం జరిగింది. ఈ వాస్తవాన్ని గమనిస్తే సేద్యానికి వాస్తవంగా రైతాంగం పెట్టేపెట్టుబడికి, ప్రభుత్వం నిర్ణయించిన పెట్టుబడికి చాలా ఎక్కువ తేడాఉన్న వాస్తవాన్ని గమనిస్తే కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర మోసం వలన రైతాంగం ఎంతగా నష్టపోతుందో అర్థమవుతుంది. దళారుల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తి




చేసేందుకు 1966-67 వార్షిక సంవత్సరంలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తున్నట్లు చెప్పింది. వాస్తవ పంట వ్యయానికి అనుగుణంగా ఎప్పుడు ఏ ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించలేదు. అందువలన అవి రైతాంగ ప్రయోజనాలను కాపాడలేకపోయాయి. ఏ పార్టీ ప్రభుత్వం కూడా తాము ప్రకటించే మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం కానీ, పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించడం కానీ చేయలేదు. మార్కెట్లో మద్దతు కన్నా పంటల ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వమే భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా పంటలు కొనుగోలు చేయిస్తానని చెప్పినా ఆచరణలో ఉద్దేశపూరితంగా విఫలమయ్యాయి. ఎఫ్‌సిఐ నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితమైంది. పంటల అమ్మకాలకు ప్రైవేట్ వ్యాపారులే రైతులకు శరణ్యమైనారు. తమ ఇష్టానుసారంగా ధరలు వ్యాపారులు ఇవ్వడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోళ్లకు తిలోదకాలు ఇచ్చింది. ఎఫ్‌సిఐ ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకుంది. ప్రజాపంపిణీ వ్యవస్థకు అవసరమైన బియ్యాన్ని మిల్లుల నుండి తీసుకుంటున్నది. పంటల కొనుగోళ్ల నుంచి వైదొలగడానికి రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే మూడు వ్యవసాయ చట్టాలను చేసి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిని ఉపసంహరించుకున్నట్లు ప్రకటన చేయక తప్పలేదు. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి పరిశీలించేందుకు కమిటీ వేస్తానని చెప్పి ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదు. ప్రతి సంవత్సరం పంట ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి.1956లో ఎకరా పంట ఖర్చు 152 రూపాయలు. నేడు 35వేల రూపాయలు. 1956 దిగుబడి తక్కువగా ఉన్న రైతాంగం జీవనం సాఫీగానే సాగింది. ఇప్పుడు దిగుబడులు బాగా పెరిగినా, రైతాంగ జీవితం కల్లోల భరితంగా మారింది. అందుకు కారణం పంట ఖర్చులు పెరగడం, న్యాయమైన ధరలు లభించక సేద్యం గిట్టుబాటు కాక రైతాంగం అప్పుల్లో కూరుకుపోతున్నారు. కేంద్ర నాయకత్వం ఎన్డీయే కూటమి మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పి అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరుపుతున్నది. ఫలితంగా వ్యవసాయం నష్టంగా మారి రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇదే కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి రైతులకు ఇచ్చిన 'కానుక'. దేశవ్యాప్తంగా ప్రతి రైతుపైన దాదాపు లక్ష రూపాయల అప్పు ఉంది. ఆంధ్రప్రదేశ్ తలసరి రైతాంగం అప్పు 2,45,554గా ఉన్నట్లు పార్లమెంట్‌లో వ్యవసాయ శాఖమంత్రి ప్రకటించారు. తెలంగాణ రైతాంగ తలసరి అప్పులు 1,52, 121 రూపాయలు.ఆ తర్వాత స్థానంపంజాబ్‌ది. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో రైతుల తలసరి అప్పు లక్షపైగా ఉంది. ఈ అప్పులు తీర్చడానికి ఉన్న కొద్దిపాటి సేద్యపు భూమి, ఇతర ఆస్తులు అమ్మినా అప్పులు తీరక, బ్యాంకు అధికారుల, వడ్డీ వ్యాపారులు పెట్టే వేధింపులు, అవమానాలు భరించలేక, అప్పులు తీర్చేమార్గం కానరాక, రైతాంగం బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. గత 18 సంవత్సరాల కాలంలో 3 లక్షల 50వేల మంది రైతులు బలవన్మరణాల పాలయ్యారు. 1995-2014 మధ్య 2,96,438 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2018-20 సంవత్సరాల మధ్య 17వేలమంది రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు. రోజూ 30మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు.2.6కోట్ల మంది వ్యవసాయ కూలీలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. ప్రతి సంవత్సరం వందలాది రైతులు ప్రాణాలు కోల్పోయారు. దేశంలో సరళీకరణ ఆర్థికవిధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, వ్యవసాయ ఒప్పందాలను ఆమోదించడంతో దేశీయ వ్యవసాయరంగంలోకి, సామ్రాజ్యవాదులు, ముఖ్యంగా అమెరికా, దాని అనుబంధ సంస్థలు ప్రవేశించడానికి భారత పాలకులు దేశ తలుపులు బార్లా తెరిచారు. వాటి విత్తనాలు, ఎరువులు, తెగుళ్ల దేశంలోకి దిగుమతి కావడం, తెగుళ్ల నివారణకు ఆ సంస్థ పురుగుమందుల విక్రయాలు విపరీతంగా పెరగడంతో రైతాంగానికి సేద్యం మోయలేని భారంగాతయారైంది. మన వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టి ఆహారధాన్యాలకు తనపై భారతదేశం ఆధారపడేలా చేసుకునేందుకు ప్రపంచ మార్కెట్లో దాని ఆహార ఉత్పత్తులు చౌకగా లభ్యమయ్యేలా చేస్తున్నది. అందుకు భూ ఎస్టేట్‌దారులకు పెద్దఎత్తున సబ్సిడీలు అందిస్తున్నది. ఒక్కో భూ ఎస్టేట్‌దారులకు యేటా లక్షల దాకా సబ్సిడీ అందిస్తున్నది. చిన్న రైతులకు మాత్రం నామమాత్రపు సబ్సిడీనే లభిస్తున్నది. యూరోపియన్ యూనియన్ ఉమ్మడి బడ్జెట్‌లో 40 శాతం వ్యవసాయ సబ్సిడీలకు కేటాయిస్తున్నది. భారత రాజ్యాంగానికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ 16వేలు మాత్రమే. ●

# యుద్ధనీతి గీత దాటుతున్న పుతిన్


**బుమరెడ్డి**

ఫిబ్రవరి 24, 2022న ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 470 రోజులు దాటుతూ ఏడాదిన్నర కాబోతున్న తరుణంలో రోజురోజుకు తీవ్రరూపం దాల్చి భీకరంగా కొనసాగుతూ యుద్ధనీతిని మంటగలిపి మానవత్వాన్ని మాయం చేస్తూ సాగుతున్న విషయం మనకు తెలుసు. దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతంలోని నైపర్ నదిపై 68ఏళ్ల క్రితం నిర్మితమైన కఖోవ్కా డ్యామ్ జూన్ 06, 2023న పేల్చివేయబడడంతో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ ప్రజానీకం అత్యంత ప్రమాదకర మానవీయ, పర్యావరణ సంక్షోభంలోకి నెట్టబడినట్లు నిపుణుల అభిప్రాయాలతో స్పష్టం అవుతున్నది. ప్రస్తుతం రష్యా సైన్యం ఆధీనంలో ఉన్న ఉక్రెయిన్‌లోని 2000 చదరపు కిలోమీటర్ల నీటి సంపద కలిగిన అతిపెద్దదైన డ్యామ్‌గా కఖోవ్కా జలాశయానికి పేరుంది. డ్యామ్ పేలిపోవడంతో లోతట్టు ప్రాంతాలకు చెందిన 20వేలకు పైగా సామాన్య జనం నిరాశ్రయులై ఆవాసాలు, రహదారులు, 55వేల హెక్టార్ల అడవులు, హరిత క్షేత్రాలు, ముఖ్యమైన చిత్తడి నేలలు, మౌలిక వసతుల నిర్మాణాలను క్షణాల్లో కోల్పోవలసి వచ్చింది. కఖోవ్కా డ్యామ్ పేలక ముందు 19 ఘనపు కిమీ నీటి నిలువ ఉండగా నేడు కొద్దిపాటి నీరు మాత్రమే మిగిలి ఉంది. దాదాపు ఏడు లక్షల ఉక్రెయిన్ వాసులకు తాగు నీరందిస్తున్న డ్యామ్ పేలిపోవడంతో సమీప నగరాలైన ఖెర్సన్, మర్హనెట్స్, పోక్రోవ్ లాంటివి తాగునీటి తీవ్ర కొరతను ఎదుర్కోనున్నాయి. కరెంటు, తాగునీరు, ఆహారం దొరక్క ప్రజలు నిత్యం అలమటిస్తున్నారు. 24 ఫిబ్రవరి 2022 నుంచి నేటి వరకు తొమ్మిదివేల వరకు సామాన్యుల మరణాలు, 15వేలకు పైగా గాయపడడం జరిగింది. ఉక్రెయిన్ సైన్యంలో 20వేల మరణాలు, 1,30,000 మంది గాయపడ్డారు. రష్యాసైనికుల్లో 66,300 మరణాలు, 2,31,700 మంది గాయాలపాలయ్యారు. డ్యామ్ పేలడంతో రానున్న రోజుల్లో సాగు, తాగు నీటికి కరవు ఏర్పడనుంది. డ్యామ్ పేలిన తరువాతి క్షణాల్లో ప్రవహించిన తీవ్ర వరదలకు పంటలు పూర్తిగా కొట్టుకుపోవడం, నేలపై ఉన్న సారవంతమైన మట్టిపొరలు కొట్టుకుపోవడంతో భవిష్యత్తులో అనేక ఏళ్లపాటు పంటలు పండడం ప్రశ్నార్థకంగా మారనుందని పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్షణాల్లో భయంకర వరదలు రావడంతో దాదాపు 1,60,000 జీవరాశులు,20వేల పక్షిజాతుల మనుగడ సంక్షోభంలో పడిందని తెలుస్తున్నది.కఖోవ్కా డ్యామ్‌లోని అనేక జాతుల చేపలు,ఇతర జలచరాలు వరదలో కొట్టుకుపోయి సముద్రలవణ జలంలో కలవడంతో అవి చనిపోవచ్చని విచారం వ్యక్తంచేస్తున్నారు. జీవవైవిధ్యం దెబ్బతినడంతో పర్యావరణ విపత్తు అంచున దక్షిణం ఉక్రెయిన్ నిలబడి ఉందని హెచ్చరిస్తున్నారు. డ్యామ్ పేల్చివేత వల్ల యూరోప్‌లోని అతిపెద్ద న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ జపోరిజియా కఖోవ్కా జలాశయం (150 కిమీదూరంలో ఉన్నం దున) ప్రమాదంలో పడిందని కూడా ఆవేదన వ్యక్తం అవుతున్నది. గత 8నెలలక్రితమే మూసివేసిన ప్లాంట్‌కు అవసరమైన నీరు దొరకని దుస్థితి వచ్చింది. రష్యా పేల్చి వేసి ఉండవచ్చని నమ్ముతున్నవేళ వరదల్లో డ్యామ్‌జలాలు కలుషితమై రానున్న రోజుల్లో తాగునీటి కొరతతోపాటు తీవ్ర అనారోగ్యాలుకూడా రానున్నాయని తెలుస్తున్నది. రానున్న ఏళ్లలో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోనున్నారని, నేటికైనా పుతిన్ పుట్టించిన యుద్ధానికి శాశ్వత పరిష్కారం దొరకాలని, మానవీయ విత్తులు నాటాలని కోరుకుందాం. ●

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టుమిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది. రక్తం ఎ, ఒ,బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న 'ప్రపంచ రక్తదాతల దినోత్సవం' ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపుకుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు సురక్షితమైన రక్తం అవశ్యకతను తెలియచేసేందుకు రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరిచే విధానాలను మెరుగుపరుచుకునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి, రక్తదానం ఎలా చేయాలి? ఎవరు చేయాలి. ఎవరు రక్తదానానికి అర్హులు. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం.రక్తదానం చేయాలంటే చాలా మంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడుతుంటారు.అయితే దీనిపై ప్రతిఒక్కరికి అవగాహన రావాలి.ఎంత రక్తం బయటికిపోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతుంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్యశాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించారు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కొనుగొన్నాడు. అవి ఎ,బి, ఎబి, ఒ అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్‌గా వర్గీకరణ చేశారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించాలనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డిరంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని 'ప్లాస్మా' అంటారు. దీని దిగువన అతి తక్కువ మందంతో ఉండే తెల్లటిపొర తెల్లరక్త కణాలు, అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్తకణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవుతూంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగ్గినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని 'గ్రహీత' అని ఇచ్చే వ్యక్తిని 'దాత' అని అంటారు. 'ఒ'గ్రూప్ రక్తం కలిగిన వారిని 'విశ్వదాత' అని ఎబి గ్రూపుల రక్తం కలిగినవారిని 'విశ్వగ్రహీత' అనిఅంటారు. రక్తం రంగు చూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంత మంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగపడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయవచ్చంటే ఎబి గ్రూప్ వారు ఎబిగ్రూప్‌కి, ఎ గ్రూప్ వారు ఎబి గ్రూప్ వారికి, బి గ్రూప్ వారు బి, ఎబి




గ్రూపుల వారికి, 'ఒ'గ్రూప్ వారు ఎ,బి, ఎబి, ఒ గ్రూప్‌ల వారందరికి దానం చేయొచ్చు. అదే విధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటే ఎబి గ్రూప్ వారుఅన్ని గ్రూపుల వారినుంచి, బి గ్రూప్ వారు బి,ఒ, గ్రూపుల వారి నుంచి, ఎ గ్రూప్ వారు ఎ,ఒ గ్రూపుల వారి నుంచి 'ఒ' గ్రూప్ వారు 'ఒ' గ్రూప్ నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసులోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీరేటు, గుండె కొట్టుకునేస్థితి, సాధారణంగా ఉన్న వారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయవచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్‌సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు, దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చేప్రమాదం తగ్గుతుంది.తరచూ రక్తదానం చేయడంవల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతంపూర్తిగా నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం కేన్సర్ బారినపడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్తపరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్యవంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు.కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలోఉండి శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్‌వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది.యేటా మనదేశంలో నాలుగుకోట్లయూనిట్ల రక్తం అవసరమవుతుంటే అందుబాటులో ఉన్నదికేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతిరోజూ కనీసం 38వేల మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం 'ఒ' గ్రూప్. దేశంలో యేటా కొత్తగా 10 లక్షల మంది కేన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కిమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తంఉంటే సుమారుగా ఒక యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దానివల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్యవంతుడైన దాత ప్రతి 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం ఏడు రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. ●

# బిజెపి, షిండేశివసేన మధ్య పోస్టర్ల వార్

## పొత్తుకు చిచ్చుపెట్టిన సర్వే గణాంకాలు

**ముంబయి, జూన్ 13:** మహారాష్ట్రలో ఇపుడు పోస్టర్ల వార్ నడుస్తోంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే శివసేన ఇపుడు ఈ వివాదంలో కేంద్ర బిందువుగా నిలిచింది. సేనా బిజెపి పొత్తులకు బీటలు వారేందుకు ఈ పోస్టర్లు ఆజ్యంపోస్తున్నాయి. మోడీ ఇన్ రాష్ట్ర, షిండే ఇన్ మహారాష్ట్ర నినాదంతో వెలిసిన పోస్టర్లు ఇపుడు రాష్ట్రంలో బిజెపి షిండేవర్గం శివసేనమధ్య చిచ్చురేపుతున్నాయి. అంతకుముందు ఇదే నినాదాన్ని బిజెపి కేడర్ ప్రచారంలోనికి తెచ్చింది. ఢిల్లీమే నరేంద్ర ఔర్ రాజ్యమే దేవేంద్ర అన్న నినాదాన్ని ప్రచారంచేసింది.



ఇపుడు అదే తరహాలో షిండే ఇన్ మహారాష్ట్ర, మోడీ ఇన్ రాష్ట్ర నినాదాన్ని షిండే వర్గం ప్రచారానికి శ్రీకారంచుట్టింది. దీనితో ఇపుడు రెండుపార్టీల మధ్య రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అగాథం మరింతపెరిగే ప్రమాదం ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా ఈప్రకటనలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తన డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కంటే ఎక్కువ పరపతి పొందుతున్నట్లు వర్ణించారు. ఒక ప్రవేట్ ఛానెల్, మరో ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో షిండేకే ఎక్కువ ప్రజాదరణ ఉన్నట్లు ఆ వర్గం చెప్పుకుంటున్నది. సర్వేప్రకారంచూస్తే మహారాష్ట్రలో 26.1శాతం మంది ఏక్‌నాథ్‌షిండేను తదుపరి ముఖ్యమంత్రిగా భావిస్తుంటే 23.2 శాతం మంది దేవేంద్ర ఫడ్నవిస్‌కు మద్దతిస్తున్నట్లు తేలిందని ఈ పోస్టర్లలో ఉటంకించారు. అంతే కాకుండా ఇదే ప్రకటనలో బిజెపని 30.2శాతం ప్రజలమద్దతు పొందుతుంటే షిండే వర్గం శివసేనకు 16.2శాతం మద్దతు లభిస్తోందని, ఈ రెండుపార్టీలు సంయుక్తంగా 46శాతం ప్రజాదరణను పొందుతున్నట్లు వెల్లడించింది. ప్రధానిమోడీ, సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలే కారణమని ఆ పోస్టర్లలోప్రచారంచేసారు. ఈ ప్రకటనపోస్టర్లపై ఉద్ధవ్‌థాకరే వర్గం సంజయ్‌రౌత్ మండిపడ్డారు. బాలాసాహెబ్ థాకరే పేరును సైతం ప్రస్తావించకుండా కోట్లరూపాయలు ప్రచారానికి ఖర్చుచేసారని షిండేవర్గంపై మండిపడ్డారు. షిండే వర్గం ప్రధానిమోడీ, అమిత్‌షాలకు భయపడుతున్నదని, అందువల్లనే శివసేన వ్యవస్థాపకులు బాలాసాహెబ్ థాకరేను పూర్తిగా విస్మరించారన్నారు. ఎన్‌సిపి నేత క్లైడ్‌క్యాస్ట్రో మాట్లాడుతూ ఎవరైతే రాష్ట్రమే నరేంద్ర, రాజ్యమే దేవేంద్ర అని అన్నారో ఇపుడు ఏక్‌నాథ్‌షిండేను ముఖ్యమంత్రిగా అంగీకరించారని, ఫడ్నవిస్‌కంటే షిండేవైపే మొగ్గుచూపించారని, ఇది ఎంతో విషాదకరమైన రోజు అని ఎద్దేవాచేసారు. షిండే వర్గం ప్రతినిధి దీపక్ కేసార్కర్ మాట్లాడుతూ ఎలాంటి అపోహలకు తావులేదని, డిప్యూటిసికి ఫడ్నవిస్‌తో ఈరోజువచ్చిన అడ్వర్టయిజ్‌మెంట్‌పై మాట్లాడామని, ముఖ్యమంత్రి, ఆయన డిప్యూటి ఇద్దరూ కలిసి సమిష్టిగా ప్రభుత్వ సుపరిపాలనకు పనిచేస్తున్నారని కేసార్కర్ అన్నారు. ఇదిలా ఉంటే సిఎం, డిప్యూటీ సిఎంలు ఏకాంతంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. భిజెపి షిండేసేనలో ఉన్న విభేదాలపై ప్రస్తావించి ఈ యాడ్‌ను కూడా చర్చించినట్లు సమాచారం. బిజెపి బాస్‌ల అంగీకారంతోనే ఈ ప్రకటన విడుదలయిందని చెపుతున్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేపై జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బిజెపి షిండేసేన వర్గాలు సంయుక్తంగా మరింతగా ప్రజాదరణ పొందేందుకు ఈ వ్యూహంఅనుసరిస్తున్నట్లు తేలింది. అలాగే పనితీరు సక్రమంగాలేని షిండేశిబిరం మంత్రుల తొలగింపు అంశం కూడా సమావేశంలోప్రస్తావించారు. ప్రతిపక్షాలు మన ఐక్యతమధ్య చిచ్చుపెట్టేందుకు కృషిచేస్తుననదని రెండు పార్టీలమధ్య మరింత సమన్వయంతో ముందుకువెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపని ఎమ్మెల్సీ ప్రవీణ్ దారేకర్ మాట్లాడుతూ షిండేనను ప్రశంసిస్తు వెలిసిన పోస్టర్లపై మాకేలాంటి అభ్యంతరాలు లేవని అన్నారు. అయితే ఫడ్నవిస్‌కు ఉన్న ప్రజాదరణ షిండేకంటే తక్కువగా ఉందని చెప్పడం మంచిది కాదని అన్నారు. మనం సంయుక్తంగా మన బలం ప్రతిపక్షానికి చూపించాలని, మనలో మనకి కాదని అన్నారు. శివసేన ఎంపి గజాన కిరిటికర్ 40 మంది షిండే శిబిరం ఎమ్మెల్యేలే బిజెపిని మహారాష్ట్రలో మళ్లీ అధికారంలోకి తెచ్చారనిచేసిన వ్యాఖ్యలను వ్యతిరేకించారు. ఒక్కచేతితో చప్పట్లు కొట్టలేరని, బిజెపి షిండేసేన సమిష్టిగా కలిస్తేనే ప్రభుత్వం ఏర్పాటుచేయగలిగాయని గుర్తుచేసారు.

# ద్వారకా నగరం వైపు దూసుకొస్తోన్న పెను తుఫాన్



**అహ్మదాబాద్, జూన్ 13:** అరేబియా సముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ బిపర్‌జాయ్ మరింత ఉగ్రరూపాన్ని దాల్చింది. గుజరాత్ తీరం వైపు దూసుకొస్తోన్న ఈ తుఫాన్ అంతకంతకూ బలపడుతోంది. తుఫాన్ ధాటికి గుజరాత్ గజగజ వణికిపోతోంది. అటు పాకిస్థాన్ తీరంపైనా ఈ తుఫాన్ ప్రభావం పడింది. బుధవారం జఖావ్ పోర్ట్ వద్ద తీరాన్ని దాటుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం తెల్లవారు జామున 5.30 గంటల సమయానికి పోర్బందర్‌కు నైరుతి దిశగా 300 కిలోమీటర్లు, దేవభూమి ద్వారక నగరానికి 290, జఖావ్ పోర్ట్‌కు 340, నలియా తీరానికి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. గంటకు ఏడు కిలోమీటర్ల వేగంతో గుజరాత్ తీరంవైపు కదులుతోంది. బుధవారం మధ్యాహ్నం తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జఖావ్ పోర్ట్ వద్ద తీరాన్ని తాకుతుందని తెలిపింది. దీని ప్రభావంతో గుజరాత్ తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తోన్నాయి. సౌరాష్ట్ర, కచ్ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ద్వారక, నలియాల్లో అర్ధరాత్రి నుంచి ఓ మోస్టరు వర్షం పడిందని, తుఫాన్ తీరానికి సమీపిస్తోన్న కొద్దీ తీవ్రత పెరుగు తుదని అహ్మదాబాద్‌లోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. మత్స్యకారులెవరూ సముద్రంలోకి వెళ్లకూడదని సూచించింది. సౌరాష్ట్ర, కచ్ జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరేజర్ అలర్ట్‌ను జారీచేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను మోహరింపచేసింది. మత్స్యకార గ్రామాలను ఖాళీ చేయించింది. తుఫాన్ ప్రభావానికి గురయ్యే పట్టణాల్లో చర్యలను తీసుకుంది. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించింది. ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసింది. తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ప్రకృతి వైప రీత్యాల నిర్వహణ విభాగం అధికారులను వర్ష తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.

# అమెరికా పర్యటనలో ప్రధాని మోడీకి బైడెన్ ప్రత్యేక విందు ఏర్పాట్లు!

**వాషింగ్టన్, జూన్13:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 21 నుంచి 24 వరకు అమెరికాలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అగ్రరాజ్య అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్‌లు జూన్22న వైట్‌హౌస్‌లో మోడీకి అధికార విందు ఇవ్వనున్నారు. అయితే అంతకుముందు రోజే బైడెన్ కుటుంబం ప్రధాని మోడీతో ప్రత్యేక విందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. జూన్ 22న వైట్‌హౌస్ సౌత్ లాన్‌లో మోడీకి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. అంతకు ముందు రోజు రాత్రి మోడీ తో బైడెన్, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశం చాలా ప్రత్యేకం. ఇద్దరు నేతల మధ్య స్నేహపూర్వక భాగస్వామ్యానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. త్వరలో వైట్‌హౌస్ వర్గాలు అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉందని చెప్పారు.



# ఒక్కో ఉద్యోగానికి ఒక్కో రేటు కార్డు పెట్టి అమ్ముకున్నారు

## మమత, లాలూపై మోడీ ఘాటు వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్13:** కాంగ్రెస్ నేతృత్వం లోని యుపిఎ ప్రభుత్వంలో రైల్వేశాఖ మంత్రులుగా పనిచేసిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఉద్యోగాలకు డబ్బులు తీసుకుని, ఒక్కో రేటు కట్టి అమ్ముకున్నారని మోడీ ఆరోపించారు. కానీ తమ ప్రభుత్వం యువత భవిష్యత్తును కాపాడేందుకు కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. రోజ్‌గార్ మేళాలో భాగంగా ఉద్యోగాలు సాధించిన 70 వేల మందికి నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఒక రాష్ట్రంలో ఉద్యోగాల కోసం డబ్బులు తీసుకున్న కుంభకోణం గురించి మన మీడియాలో కథనాలను చూశాం. మరో రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో భారీ కుంభకోణం జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ఇది దేశంలోని యువతకు చాలా ఆందోళన కలిగించే విషయం అని ప్రధాని వ్యాఖ్యానించారు. మీకు ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే అక్కడ ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి ఓ రేటు చూపే కార్డు ఉంటుంది. ఈ కార్డుల ద్వారా పేదలను దోచుకున్నారు. ఒక్కో పోస్టుకు ఒక్కో రేటు నిర్ణయించారు. స్వీపర్ ఉద్యోగానికి ఒక రేటు. డ్రైవర్ ఉద్యోగానికి ఇంకో రేటు. మీకు నర్సు, క్లర్క్ లేదా టీచర్ ఉద్యోగం కావాలంటే మరో రేటు ఉంటుంది. ప్రతి పోస్ట్ కోసం రేటు కార్డ్ ఆ రాష్ట్రంలో నడుస్తుంది. స్వార్థ రాజకీయ పార్టీలు ఉద్యోగాల కోసం రేటు కార్డులను నిర్ణయిస్తున్నాయి అని పరోక్షంగా దీదీ, లాలూలపై మోడీ విరుచకుపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో మున్సి పాలిటీలు, కార్పొరేషన్లలో డబ్బులకు ఉద్యోగాలిచ్చే రాకెట్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బయటపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రధాని ప్రస్తావించారు. బీహార్‌లో రైల్వే ఉద్యోగం కోసం భూములు లంచంగా తీసుకున్న కుంభకోణం గురించి కూడా ప్రధాని చెప్పుకొచ్చారు. ఇటీవల మరో కేసు బయటకు వచ్చింది. ఓ రైల్వే మంత్రి ఉద్యోగం ఇప్పిస్తానంటూ పేద రైతుల భూమిని లాగేసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించడానికి భూములు తీసుకున్న కేసుపై సిబిఐ దర్యాప్తు కూడా సాగుతోంది అని మోడీ చెప్పారు. ఇక్కడ రెండు విషయాలు స్పష్టంగా ఉన్నాయి. బంధుప్రీతి పార్టీలు, వారసత్వ రాజకీయాలు చేసే పార్టీలు, ఉపాధి పేరుతో దేశంలోని యువతను దోచుకుంటున్నాయి. మరోవైపు యువత భవిష్యత్తు, కలలను సాకారం చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు.

# తల్లిని హత్య చేసి.. సూట్ కేసులో కుక్కి, పోలీస్ స్టేషన్‌కు..

**బెంగళూరు, జూన్ 13:** సమాజంలో అరాచకాలు, హత్యలు పెరిగిపోతున్నాయి. మానవత్వం మరచి క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. రక్తసంబంధాలను కూడా విస్మరించి దారుణాలకు తెగపడుతున్నారు. క్షణికావేశంలో నిండు జీవితాలను బలి తీసుకుంటున్నారు. తాజాగా కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇలాంటి ఘోరమే వెలుగుచూసింది. 39 యేళ్ల ఓ మహిళ నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లినే అతి కిరాతకంగా హత్య చేసింది. అంతేకాకుండా తల్లి మృతదేహాన్ని సూట్‌కేసులో కుక్కింది. తర్వాత సూట్‌కేసును బెంగళూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయింది. మైకో లేఅవుట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. నిందితురాలిని ఫిజియోథెరపిస్ట్ సేనాలి సేన్‌గా గుర్తించారు. ఆమె తన భర్తతో కలిసి పశ్చిమ బెంగాల్‌లో నివసిస్తోంది. కొంతకాలంగా తన తల్లి బీవాతో కలిసి బిలేకహళ్లిలోని ఎంఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో ఉంటోంది. తల్లీకూతుళ్లకు తరచూ గొడవలు అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య సోమవారం మరోసారి వాగ్వాదం జరిగింది. కోపంతో తల్లికి ఎక్కువ మోతాదులో నిద్రమాత్రలు ఇచ్చింది. దీంతో బీవా అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో టవల్‌తో గొంతు నులిమి హత్య చేసింది. మృతదేహాన్ని ట్రాలీ బ్యాగ్‌లో కుక్కి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లింది. ఇంట్లో తగాదాల కారణంగా తల్లిని తానే హతమార్చినట్లు పోలీసుల ఎదుట లొంగిపోయింది. పోలీసులు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. సోనాలీ భర్త టెక్కీ, ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఘటన జరిగినప్పుడు అతను ఆఫీస్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ హత్యవిషయాన్ని పోలీసులు అతనికి తెలుపగా, షాక్ అయ్యాడు. తన తల్లే తనను చంపేయమని కోరిందట..ఎఅమ్మ తన భర్త వద్దకు వెళ్తానన్నది. అక్కడి ఆయనతో ప్రశాంతంగా ఉంటానని చెప్పింది. తనను చంపమని ఆమె కోరింది. అందుకే మొదట నిద్రమాత్రలు ఇచ్చాను. ఆ తర్వాత మూర్ఛ రావడంతో మెత్తతో ఊపిరిఆడకుండా చేసి అమ్మను చంపేశా' అని చెప్పుకొచ్చింది. ఇది విని పోలీసులు నిర్ఘాంతపోయారు.



# ప్రపంచదేశాల్లో వైరస్ కేసులు 69.03 కోట్లు

**జెనీవా, జూన్ 13:** ప్రపంచదేశాల్లోకరోనా మళ్లీ పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 69.03 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.90 లక్షలమందిచనిపోయారు. మరో 37,562 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.64 లక్షల మందిచనిపోయారు.

**68.90 లక్షలకు చేరిన మరణాలు**

మరో 5626 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.18 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.35 లక్షల మందిచనిపోయారు. మరో 6007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రిక వరీలు 12.28 కోట్లకుపైగా ఉన్నాయి. వీరు కాకుండారో 2.389 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.78 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.47 లక్షల మందిచనిపోయారు. మరో 15,178 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.56 లక్షల మంది చని పోయారు. మరో 10.104 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.47 కోట్లకు పైగా ఉంటే మరో 9,30,203 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,782 మంది చనిపోయారు.



# జెలెన్‌స్కీ సొంత నగరంపై క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా!

**కీవ్, జూన్ 13:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీ రిహ్‌పై రష్యా సోమవారం అర్ధరాత్రి క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఓ ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ భవనం సహా పలు ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయి ఉండొచ్చని ఆ నగర మేయర్ ఆందోళన వ్యస్తం చేశారు. దీనికి సంబంధించి చిత్రాలను డెనిప్రోపెట్రోవ్‌స్క్ గవర్నర్ షెర్హీలిసాక్ టెలిగ్రామ్‌లో పోస్టు చేశారు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోగా, దాదాపు 25 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. ఇక దాడిలో దెబ్బతిన్న ఐదంతస్తుల భవనం ఇప్పటికీ మంటల్లోనే చిక్కుకుని ఉందన్నారు. మరోవైపు కీవ్‌పై కూడా రష్యా దాడులను కొనసాగించింది. కానీ ఆ నగరానికి రక్షణగా ఉన్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పలు క్షిపణులను కూల్చివేశాయని కీవ్ ప్రాంత మిలిటరీ రీజియన్ ప్రతినిధులు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు నగరాల్లో సోమవారం మొత్తం గగనతల రక్షణ వ్యవస్థ సైరన్ మోగుతూనే ఉంది. మరోవైపు ఖర్కీవ్‌పై డ్రోన్ దాడులు జరిగినట్లు మేయర్ వెల్లడించారు. ప్రధానంగా పౌర నివాసాలపై రష్యా డ్రోన్లు దాడులు చేసినట్లు తెలిపారు. క్రైవ్‌స్కీ జిల్లాలో ఓ కంపెనీ, సాల్టివిస్కీ జిల్లాలో ఓ గిడ్డంగి దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. క్రైవీ రిహ్‌పై రష్యా దాడులు చేయడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. రష్యా హంతకులు, సామాజన్య ప్రజలు, వారు నివసించే భవనాలు, పట్టణాలపై యుద్ధం ప్రకటించారు అన్నారు.
రష్యా దాడిలో మృతి చెందిన వారికి సంతాపం, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనకు కారణమైన క్షిపణులను ప్రయోగించిన వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# టాటాస్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్ 19 మందికి అస్వస్థత

**భువనేశ్వర్;జూన్ 13:** ఒడిశాలోని టాటాస్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్ అయి 19 మంది అస్వస్థతకు లోనయ్యారు. టాటస్టాల్ మేరామండలి వర్క్స్ ప్రాంతంలో బిఎఫ్‌పిపి2 పవర్‌ప్లాంట్‌నుంచి ఒక్కసారిగా వాయువు ఎగజిమ్మింది. దీనితో ప్లాంట్‌లోపనిచేస్తున్న 19 మంది తీవ్ర అస్వస్థతకు లోనయినట్లు అధికారులు తెలిపారు. ఒడిశాలోని ఢెంకనాల్ ప్లాంట్‌లో ఈ సంఘటన జరిగిందని టిసిఎస్ ఒక ప్రకటనకూడా విడుదలచేసింది. మొత్తం పవర్‌ప్లాంట్‌ఆవరణలోనికి ఎవ్వరికీ ప్రవేశించేందుకు అనుమతించకుండా అత్యవసర పనులను ప్రారంబించినట్లుకంపెనీ ప్రకటించింది. ఈ సంఘటన మధ్యాహ్నం ఒంటిగంటప్రాంతంలో జరిగింది. ఆసమయంలో ప్లాంట్‌లోపనిచేస్తున్న అతికొద్దిమందిని కూడా ఆక్యుపేషనల్ హెల్త్‌సెంటర్‌కు తరలించామని, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కంపెనీ అంబులెన్స్‌లోనే వారిని చికిత్సా కేంద్రానికి తరలించామని టిసిఎస్ వెల్లడించింది. బాధిత కుటుంబసభ్యులను సంప్రదించామని, వారికి తగినంత సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయంతోపనిచేస్తున్నామని, అంతర్గతంగా కంపెనీ తరపున సంఘటనపై విచారణకు ఆదేశించినట్లు కంపెనీ ప్రకటించింది.

# జరిమానా తగ్గించేందుకు 12 లక్షల లంచం డిమాండ్

## ఇపిఎఫ్‌ఒ ఉద్యోగిని వలవేసి పట్టుకున్న సిబిఐ అధికారులు

**న్యూఢిల్లీ,జూన్ 13:** కార్మికశాఖపరిధిలోని ఇపిఎఫ్ఒ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి 12 లక్షల లంచం తీసుకుంటుండగా సిబిఐ అధికారులు పట్టుకుని అరెస్టుచేసారు. ఆసుపత్రిమేనేజర్‌పై విధించిన పెనాల్టీమొత్తం సరిచేసేందుకుగాను ఇపిఎఫ్‌ఒ అధికారి 12 లక్షల లంచం డిమాండ్‌చేసినట్లు తేలింది. ఇపిఎఫ్ఒతూర్పు ప్రాంతీయ కార్యాలయంలోపనిచేస్తున్న రిషిరాజ్ ఈ స్కెచ్‌వేసుకున్నాడు. అయితే సమాచారం సిబిఐకి తెలియడంతో మాటువేసి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. దేశరాజధానిలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఈమేరకు సిబిఐకి ఫిర్యాదు చేయడంతో ఈ దాడులు నిర్వహించారు. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రిషిరాజ్ తనిఖీలుచేసారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణలో అనేక లోపాలునానయని, ఫలితంగా ఆసుపత్రిపై 15 కోట్ల జరిమానా కూడా విధించే స్రపమాదం ఉందని చెప్పాడని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. జరిమానాను గణనీయంగా తగ్గించేందుకుగాను రాజ్ జరిమానా మొత్తంలో 20శాతం తనకు లంచం ఇవ్వాలని డిమాండ్‌చేసాడని, ఆ తర్వాత ఈ మొత్తం కాస్తా 12 లక్షలకు అంగీకరించాడని అధికారులు తెలిపారు. 12 లక్షలను తీసుకుంటుండగా సిబిఐ అధికారులు స్వయంగా దాడిచేసి పట్టుకున్నారు. అలాగే నిందితుడి నివాసాల్లోకూడా దాడులు నిర్వహించారు. సమాచారంకోసం లోతుగా దర్యాప్తుచేస్తున్నట్లు సిబిఐ ప్రతినిధి వివరించారు.




# ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంత్రివర్గం నుంచి వైదొలగిన సంతోష్‌సుమన్

**పాట్నా, జూన్ 13:** బీహార్‌లో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంత్రివర్గం నుంచి సంతోష్‌సుమన్ మంగళవారం వెలదొలగారు. ఈ నెల 23న పాట్నాలో ప్రతిపక్షాల సమావేశం నిర్వహించనున్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి జితన్‌రామ్ మాంజీ కుమారుడు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి సంతోష్‌సుమన్ తన పదవికి రాజీనామా చేయడం ముఖ్యమంత్రికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే కనిపిస్తున్నది. జనతాదళ్ (యు) సీనియర్ నేత, ఆర్థికమంత్రి విజయ్‌కుమార్‌చౌదరితో సమావేశమైన వెంటనే మంత్రి సంతోష్‌సుమన్ రాజీనామా చేశారు. ప్రతిపక్షాలతో సమావేశం జరగాల్సిన ఉన్న కీలకమైన తరుణంలో నితీశ్ మంత్రివర్గం నుంచి వైదొలగడానికి కారణమేమిటన్న ప్రశ్నకు.. తమపై ఎంతో ఒత్తిడి ఉందని, పైగా తమ పార్టీని జెడి(యు)లో విలీనం చేయాలని పదేపదే అడుగుతున్నారని, అయితే దీనికి తమ పార్టీ నాయకత్వం అంగీకరించే స్థితిలో లేదన్నారు. అయితే తమ పార్టీ ఉనికికే ప్రమాదం కలుగుతున్న దశలో తమ పార్టీ జెడి(యు)లో విలీనం చేయడం కన్నా మంత్రివర్గం నుంచి తప్పుకోవడమే మంచిదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాము పార్టీ ఏర్పాటు చేయడానికి చాలా కష్టపడ్డామని, ఆ దృష్ట్యా తమ పార్టీని విలీనం చేసే ఎటువంటి అవకాశం లేదన్నారు. హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) హెచ్ఎఎం(ఎస్) మహాగట్‌బంధన్‌తోనే కొనసాగుతామని, కూటమి నుంచి ఇంకా బయటకు రాలేదని సంతోష్‌సుమన్ స్పష్టం చేశారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి 5 లోక్‌సభ సీట్లు ఇవ్వాలని హెచ్ఎఎం(ఎస్) అధినేత జితిన్‌రామ్ మాంజీ డిమాండ్ చేశారు. అంతేగాకుండా పాట్నాలో ఈ నెల 23న జరగనున్న ప్రతిపక్షాల సమావేశానికి తమకు ఆహ్వానం అందకపోవడంపై కూడా మాంజీ తీవ్రంగా అసంతృప్తి చెందారు. ప్రస్తుతం.. బీహార్ రాష్ట్ర అసెంబ్లీలో మాంజీకి చెందిన హెచ్ఎఎం(ఎస్) పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. గత సంవత్సరం బిజెపితో నితీశ్‌కుమార్ పొత్తు విచ్ఛిన్నం కావడంతో మహాగట్‌బంధన్‌కు మాంజీ బేషరతుగా మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. బిజెపి నుంచి చాలా పెద్ద ఆఫర్ ఉన్న హెచ్ఎఎం(ఎస్) అధినేత మాంజీ రాజకీయ ఎత్తుగడ వేశారని, అందులో భాగంగా తన కుమారుడితో రాజీనామా చేయించే సాహసం చేశారు. అలాగే రెండు నెలల క్రితం ఏప్రిల్‌లో .. ఢిల్లీలో బిజెపి అగ్రనేత కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షాను తన కుమారుడు సంతోష్‌కుమార్‌తో కలిసి వెళ్లి మాంజీ కలిశారు. ఇదిలా ఉండగా.. పార్టీ హోపర్‌గా పేరున్న మాంజీ ఓ ముఖ్యమైన దళిత ప్రముఖుడు కూడా. ముఖ్యమంత్రి అభ్యర్థిగా చాలామంది వివాదాస్పదులున్న తరుణంలో తమ కుమారుడు సంతోష్‌సుమన్ వివాదరహితుడని ఇటీవలే ఆయన వ్యాఖ్యానించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ వారసుడిగా ఆర్‌జెడి నేత, డిప్యూటీ సిఎం తేజశ్వీప్రసాద్‌యాదవ్ తెరపైకి వస్తున్న తరుణంలో మాంజీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అయితే ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి సంతోష్‌సుమన్ రాజీనామాపై మరో మంత్రి లేసిసింగ్ మాట్లాడుతూ ఈ అంశం ప్రభుత్వంపై ఎటువంటి ప్రభావం చూపబోదని అన్నారు. అలాగే ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఇటువంటి నాయకులు వస్తుంటారు.. పోతుంటారు అంటూనే సుమన్ రాజీనామా వల్ల ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమి లేదన్నారు. ఇదిలా ఉండగా.. బిజెపి అధికార ప్రతినిధి నిఖిల్‌ఆనంద్ సంతోష్‌సుమన్ రాజీనామా గురించి స్పందిస్తూ.. జితన్‌రామ్ పరిణతి ఉన్న, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడుని, ఆయనను ఎవరూ నిర్దేశించలేరన్నారు. ఇటీవలే మాంజీ దళితుల సంక్షేమం అంశాన్ని లేవనెత్తారని, అయితే దళితులకు సంబంధించిన ఎటువంటి కార్యక్రమాన్ని నితీశ్‌కుమార్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఎంతసేపు ముఖ్యమంత్రి నితీశ్.. మాంజీని, అతనికున్న బ్రాండ్ ఇమేజ్‌ను వాడుకున్నారే తప్ప ఆయన లేవనెత్తిన డిమాండ్లపై దృష్టి కేంద్రీకరించలేదన్నారు. భవిష్యత్‌లో మాంజీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఆయనకే తెలుసునని బిజెపి అధికార ప్రతినిధి నిఖిల్‌ఆనంద్ అన్నారు.



# పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై ఆయిల్ ట్యాంకర్ బోల్తా

**ముంబయి, జూన్13:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ముంబై, పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై వెళుతున్న ఓ ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. లోనావాలా సమీపంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ట్యాంకర్ బోల్తా పడటంతో మంటలు చెలరేగాయి. ట్యాంకర్ నుంచి ఆయిల్ లీకై చుట్టుపక్కలకు వ్యాపించడంతోఅక్కడా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు, పొగ అలుముకున్నాయి. ఈ దుర్ఘటనలో నలుగురు వ్యక్తులు చనిపోయారు. మరికొంత మందికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంటలు బ్రిడ్జి కిందకు కూడా వ్యాపించడంతో పరిస్థితి మరింత తీవ్రతరమైంది. భారీగా ఎగిసి పడుతున్న మంటలు చాలా దూరం కనిపించాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ముంబై , పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై వెళుతున్న అయిల్ ట్యాంకర్ లోనావాలా వద్ద ప్రమాదానికి గురైంది. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న ఓ బండరాయిని ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరి కొంతమందికి గాయాలయ్యాయి. ట్యాంకర్ బోల్తా పడిన సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేసే ప్రయత్నాలు చేపట్టారు. ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడటంతో ముంబై, పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై ట్రాఫిక్ స్తంభించింది. ముంబయి నుంచి పుణెకు, పుణె నుంచి ముంబైకి వెళ్లే వాహనాలు జాతీయ రహదారిపై ఎక్కడిక్కడ నిలిచిపోయాయి.



# ఒక్కరోజులో కరోనా కేసులు 79 దేశంలో మొత్తం కరోనా బాధితులు4,49,92,960

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 79 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,960కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,820మంది కోలుకోగా 2248 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,892 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,539కి చేరగా, 80,20,838మంది వరకు కోలుకున్నారు.

# మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణించాలి



వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## స్త్రీ మూర్తిగా ఆరాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## మహిళా సంక్షేమ దినోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 13,ప్రభాతవార్త:** మహిళలు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, అన్ని రంగాలలో రాణిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వనపర్తి పట్టణంలోని కళ్యాణసాయి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతంలో మహిళలకు విద్య అభ్యసించకపోవడం, బాల్య వివాహాలు ఉండేవని, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కుటుంబంలో చిన్న వయసు నుండి బాలికలను, బాలురను సమానంగా పెంచాలని, స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని ఆయన అన్నారు.

ప్రతి పనిలోను మహిళలకు సమాన హక్కులు కల్పించాలని అన్నారు. లింగ వివక్ష రూపుమాపాలని ఆయన అన్నారు. భారతదేశంలో అత్యధిక జనాభా, గ్రామాలు ఉండడం, వ్యవసాయ రంగం ప్రధాన వృత్తిగా ఉండడం చేత మహిళలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని, ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశంగా మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నారని ఆయన అన్నారు. మహిళలను స్త్రీ మూర్తిగా ఆరాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్క, సావిత్రిబాయి పూలే, ఇందిరా గాంధీ వంటి మహిళలు నేటి తరానికి ఆదర్శం అని మంత్రి సూచించారు. నేటి తరంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని విజయాలు సాధిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మంత్రి మహిళా సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... మహిళలు, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయిలను అధిరోహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం మహిళా పారిశ్రామికులను ప్రోత్సహిస్తున్నదని, మహిళలు ఎంతో నైపుణ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని ఆయన అన్నారు.

వివిధ రంగాలలో అభివృద్ధి సాధించిన మహిళలను గుర్తిస్తు ప్రశంసా పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతులు పొందిన అధికారులతో డిజిపి అంజనీకుమార్‌సహా ఇతర అధికారులు.

## మహిళాభద్రతా విభాగం అధికారులకు పదోన్నతులు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** మహిళా భద్రతా విభాగంలో పనిచేస్తున్న పలువురు డిఎస్‌పిలు, అదనపు ఎస్‌పిలకు పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా డిజిపి అంజనీకుమార్ మంగళవారం వారిని తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజిలు శిఖా గోయల్, విజయ్ కుమార్, సిఐడి చీఫ్ మహేష్‌భగవత్, ఐజిలు తరుణ్ జోషి, కమలాసన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాలీసెట్-2023 తొలివిడత కౌన్సెలింగ్

### 16 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు వ్యవసాయ, ఉద్యానవన మరియు వెటర్నరీ డిప్లమా కోర్సుల్లో చేరేందుకు నిర్వహించిన పాలీసెట్-2023కి సంబంధించిన మొదటి విడత కౌన్సెలింగ్ నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానుంది. మే15న పాలీసెట్-2023 పరీక్షను నిర్వహించగా.. మే 26న ఫలితాలను విడుదల చేశారు. పాలీసెట్-2023లో 82.77 శాతం అర్హత సాధించారు. పాలీసెట్-2023కు రాష్ట్ర వ్యాప్తంగా 1,05,742 మంది పరీక్షకు హాజరు కాగా.. వారిలో 98,274 మంది అర్హత సాధించారు. వారికి అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు.

**పాలీసెట్- 2023 కౌన్సెలింగ్ వివరాలు..**

జూన్ 14 నుంచి 18 వరకు విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోవాలి.. 16 నుంచి 19 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 16 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొదలవుతుంది. 16 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్, పాలీసెట్ అడ్మిషన్స్ కన్వీనర్ నవీన్ మిత్తల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సిద్దిపేటలో గోవా మద్యం పట్టివేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గోవా మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. హైదారాబాద్ ఘట్‌కేసర్ ప్రాంతంలో కొందరూ వ్యక్తులు గోవా మద్యాన్ని అమ్ముతుండగా అక్కడి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తులను విచారించగా గోవా మద్యాన్ని సిద్దిపేట నుంచి తీసుకవచ్చినట్లు తెలిపినట్లు సమాచారం. దీంతో వెంటనే ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు సిద్దిపేట శ్రీనగర్ కాలనీలో దాచి ఉంచిన ఇంటిపై దాడి చేసి పెద్ద మొత్తంలో గోవా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. నిందితుల నుంచి సుమారు 200 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నిందితుల వివరాలు తెలియాల్సి ఉంది.

## భూస్వాములకు మేలు చేసేది ధరణి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** భూస్వాములకు మేలు చేసే విధంగా ధరణి ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషం 'మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మాట్లాడారు. కీసర మండలంలోని కీసర దయాల గ్రామంలో 1981లో 10 కుటుంబాలకు ఇందిరమ్మ 94 ఎకరాలు భూమి ఇచ్చింది. 2003లో హెచ్ఎండిఏ 94 ఎకరాలను రాగిడి కృష్ణారెడ్డికి లోకల్ అధికారులు అక్రమంగా రాసేశారు. భూస్వా ములకు మేలు చేసేది ధరణి, ఇందిరమ్మ ఇచ్చిన భూములకు బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకుంటుంది. రెవెన్యూశాఖలో విఆర్ఓలను తీసేసి కెసిఆర్ తప్పు చేశారన్నారు.

### శిరీష మృతి కేసు..

## నీటికుంటను పరిశీలించిన ఎస్పీ కోటిరెడ్డి

**పరిగి, జూన్ 13, ప్రభాతవార్త :** శిరీష మృతి హత్యనా.. ఆత్మహత్యనా అనే మిస్టరీని అతి తొందర్లోనే ఛేదిస్తామని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాళ్లాపూర్‌లో అనుమానాస్పదనంగా మృతి చెందిన నీటికుంటను పరిశీలించి, శిరీష కుటుంబసభ్యులను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



శిరీష మృతి చెందిన కుంటను పరిశీలిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

కలిసి యువతి మృతికి ముందు ఇంట్లో జరిగిన గొడవపై ఆరా తీశారు. మృతికి ముందు సెల్‌ఫోన్ విషయంలో బావ అనిల్‌తో గొడవపడి ఇంట్లోనే ఆత్మహత్య చేసు కునే ప్రయత్నం చేసిన వివరాలను కుటుంబీకులతో అడిగి తెలుసుకున్నారు. బయటకు వెళ్లి ఆత్మహత్య చేసుకుందా లేదా ఆమెను హత్య చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. శిరీష మృతదేహంపై ఉన్న గాయాలు, పోస్టుమార్టం కూడా పూర్తయ్యిందని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక పూర్తి వివరాలు వెల్లడి స్తామన్నారు. ఫోన్ లాక్ ఉన్నందున దాన్ని సైబర్‌క్రైంకు పంపించి ఫోన్ పూర్తి డాటా తీయిస్తామని తెలిపారు. ఫోన్ డాటా, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్, సాంకేతిక ఆధారాల పరిశీలించాకే శిరీషది హత్యనా.. లేదా ఆత్మహత్యనా అనేది నిర్ధారి స్తామన్నారు. నిందితులు ఎవరినేది తేల్చి వారిని చట్టపరంగా శిక్షిస్తామని కుటుంబీకులు, గ్రామస్థులకు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువజంట ఆత్మహత్య

**కీసర, జూన్ 13, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక యువజంట ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో జరిగింది. సిఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. ఆరు నెలల క్రితం మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్ గ్రామానికి చెందిన దాసరి ఆంజనేయులు (25) కాప్రా జమ్మిగడ్డకు చెందిన బొట్టు వైష్ణవి (22) ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. రాజీవ్‌గృహకల్ప కాలనీలో 4 బై 42లో ఇంటిలో నివాసం ఉంటున్నారు. కాగా ఆంజనేయులు డ్రైవర్‌గా పనిచేస్తూ భార్యను పోషి స్తున్నాడు. కొన్నిరోజులుగా ఆంజనేయులు పనిచేయకుండా ఇంటి దగ్గర ఉంటు న్నాడు. దీంతో ఇల్లు గడవడం భారంగా మారింది. సోమవారం రాత్రి ఇదే విషయమై ఇద్దరు గొడవపడ్డారు. ఇల్లు గడవకపోవడం.. ఆర్థిక ఇబ్బందులతో భార్య భర్తలకు తరచూ గొడవపడుతూ ఉండేవారన్నారు. వైష్ణవి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య చేసుకోవడంతో ఆంజనేయులు కూడా పురుగులమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కెసిఆర్ అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం అప్పులపాలు

- ఊరికో మినరల్ ప్లాంట్ పెడితే రూ.4 వేల కోట్లే ఖర్చు
- మిషన్ భగీరథతో రూ.40 వేల కోట్ల అప్పులు
- కాళేశ్వరంతో ప్రజలపై రూ.1 లక్ష 20 వేల కోట్ల రుణభారం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ అనాలోచిత అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం లక్షల కోట్లలో అప్పులపాలు అయిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ధర్మపురిలో నాలుగు రోజులుగా నీళ్ల రావడం లేదు కానరావడం లేదా అని అన్నారు. ధర్మపురిలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పక్షాన నిరసన వ్యక్తం చేయకుండా డిసిసి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తాగునీళ్ల కావాలని అడిగితే అరెస్టు చేస్తారా ఇదేనా సుపరిపాలన అని నిలదీశారు. తుమ్మడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును 100 మీటర్ల దిగువకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని అన్నారు. 148 మీటర్ల బ్యారేజి నిర్మించేందుకు మహారాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకున్నా ఎందుకు నిర్మించలేదని కెసిఆర్‌ను నిలదీశారు. కాలువను రీడిజైనర్ పేరుతో ఒక్క లిఫ్ట్‌తో ఎల్లంపల్లికి చేర్చాల్సిన నీరు మూడు లిఫ్టులు ఏర్పాటు చేశారని, గోదావరి నది ప్రవాహాన్ని మళ్లింపు చేసే అవకాశముండగా 1,20,000 కోట్లు వెచ్చించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. ఊరికో ప్లాంట్ ఏర్పాటుచేస్తే రూ. 10 లక్షల చొప్పున రూ. 1000 కోట్లు, పైపు లైన్, నీటి సరఫరాకు మరో 3000 కోట్లు మొత్తం 4000 కోట్లతో రాష్ట్ర ప్రజలందరికీ తాగునీరు అందించే అవకాశం ఉండగా రూ. 40 వేల కోట్ల అప్పులు చేశారని అన్నారు. నీటి తరలింపులో కేవలం 20-30 కిలోమీటర్లు మాత్రమే క్లోరినేషన్ ఉంటుందని, భగీరథ నీరు డబ్బా నుండి జగిత్యాలకు వచ్చే సరికి క్లోరినేషన్ సున్నా అవుతోంది అన్నారు. మిషన్ భగీరథ నీరు నెలకు నాలుగు సార్లు బంద్ అవుతున్నాయని అన్నారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన వ్యక్తం చేయకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒక వైపు తాగునీరు సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతుంటే 2కెరన్ పేరిట డిజె పెట్టుకొని డాన్సులు చేసుడా దశాబ్ది ఉత్సవాలు అంటే అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణ వ్యవసాయం విద్యుత్ ఆధార పడిందని రాష్ట్ర పునర్ విభజనలో రాష్ట్రంలో ఆర్థిక భారం లేకుండా 4000 మెగా వాట్లకు ఒప్పందం చేస్తే 2400 మెగా వాట్లకు అతీలేదు గతిలేదని విమర్శించారు. సిఎం కెసిఆర్ తప్పుడు ఆలోచన విధానంతో రాష్ట్రాన్ని 2 లక్షల కోట్లు అప్పులు ఊబిలోకి నెట్టారని, నాలుగు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రోజులుగా నీళ్ల ఇవ్వకపోవడం కారణం ఏమిటనీ, బాధ్యులైన అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ హాయంలో 0.5 టిఎంసి సామర్థ్యంతో అందించిన దానికన్నా అదనంగా ఒక్క ఎకరానికి నీరు అందుతుందా అని నిలదీశారు. రోళ్లవాగు తెగిపోయి మత్స్య సంపద కొట్టుకుపోతే ఒక్క రూపాయి సాయం చేశారా అని, పొలాల్లో ఇసుక మేటలు వేస్తే ఒక రూపాయి ఇచ్చారా అని మంత్రిని నిలదీశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ పత్రికల ద్వారా చర్చకు సిద్ధమని చెప్పడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పందించారు. వాస్తవాలు వెలిక్కి రావాలని, ఏ పథకంపై అయినా పత్రికా ముఖంగానైనా చర్చకు సిద్ధమేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. వాస్తవిక దృక్పథంతో ఆలోచించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, గుంటి రాజేశ్వర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మన్సూర్, ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, కిషన్, మోగిలి, పూర్ణచందర్‌రెడ్డి, గర్వందుల నరేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, మామిడి మహిపాల్, బోగ సందీప్ పాల్గొన్నారు.

## నవజాత శిశువును అమ్మకానికి పెట్టిన తల్లి

### అడ్డుకున్న బాలల పరిరక్షణ అధికారులు



అమ్మకానికి పెట్టిన నవజాత శిశువు

**సిద్దిపేట. ప్రభాతవార్త ప్రతినిధి :** నవజాత శిశువును తల్లి అమ్మడానికి పెట్టగా బాలల పరిరక్షణ విభాగం అధికారులు అడ్డుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం బూర్గుపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం మోతె గ్రామానికి చెందిన మంజుల సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆసుపత్రి నుంచి సిబ్బందికి తెలియజేయకుండానే బయటకు వచ్చిన మంజుల గజ్వేల్‌లో నివాసం ఉంటున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎండి జామిన్, ముంతాజ్ దంపతులకు రూ. 20 వేలకు అమ్మడానికి సిద్ధమైంది. ఈ విషయమై మంజుల బంధువులు తెలుపగా నమ్మదగిన సమాచారం మేరకు డిసిపియు బృందం విషయాన్ని సిడబ్ల్యూసికి సమాచారం అందించారు. బాలల పరిరక్షణ విభాగం అధికారులు రాజు, శిశుగృహ కార్యకర్త రాజారాం బాల రక్షక వాహనంలో విక్రయిస్తున్న స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం మంజుల భర్త చనిపోయినట్లు తెలిపారు. పాప 4వ సంతానం కావడం భర్త చనిపోవడంతో నవజాత శిశువును అమ్మకాని పెట్టినట్లు తెలిసింది. పిల్లలను పోషించలేని స్థితిలో ఉంటే జిల్లా బాలల పరిరక్షణ విభాగంకు అప్పగించినచో సంరక్షణ బాధ్యతను తాము తీసుకుంటామని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము తెలిపారు.



నిందితులను మీడియాకు చూపుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు

### 45 కిలోలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**వికారాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** గంజాయిపి తరలిస్తున్న ఇద్దరు నింధితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసిన సంఘటన వికారాబాద్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పరీక్షిత్ స్విన్, సాగర్ అనే యువకులు మంగళవారం ఒరిస్సా నుంచి ముంబాయి కి 45.6 కిలోల గంజాయి తీసుకుని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎక్సైజ్ పోలీసులు, రైల్వే పోలీసులు తాండూరు రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించి నింధితులను పట్టుకున్నారు. నింధితులను అరెస్టు చేసి వద్ద నుంచి 45.6 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకుని, నింధితులను రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర తెలిపారు.

## సిద్దిపేటలో తిర్చి కార్పొరేషన్ పాలకమండలి సభ్యులు



మంత్రి హరీశ్‌రావుతో తమిళనాడు రాష్ట్రానికి చెందిన తిర్చి కార్పొరేషన్ పాలక మండలి సభ్యులు, అధికారుల బృందం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తమిళనాడు రాష్ట్రానికి చెందిన తిర్చి కార్పొరేషన్ పాలక మండలి సభ్యులు, అధికారులు మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు సిద్దిపేట మున్సి పాలిటీలోని డిఆర్‌సి సెంటర్, స్వచ్ఛ బడి, డంప్‌యార్డులను పరిశీలించారు. ఈ మేరకు పట్టణంలో తడి, పొడి చెత్తసేకరణ విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్వచ్ఛబడి, స్టీల్ బ్యాంకు నిర్వాహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోమటిచెరువు మినీ ట్యాంకుబండ్‌పై జరిగిన అభివృద్ధిని పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు తమిళనాడు తిర్చి కార్పొరేషన్ పాలక మండలి సభ్యులు, అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తమిళనాడులోని చెన్నై, కోయాంబత్తూర్ పట్టణాల తర్వాత మూడో అతిపెద్ద పట్టణమైన తిర్చి కార్పోరేషన్ పాలక మండలి సభ్యులు సిద్దిపేటలో పర్యటించడం గర్వంగా ఉందన్నారు. తిర్చిలో 10 లక్షల జనాభా ఉంటే సిద్దిపేటలో లక్షపైగా జనాభా ఉందన్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధిలో అదర్శంగా నిలుస్తుందన్నారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని అదర్శంగా తీసుకుంటామన్నారు. స్టీల్ బ్యాంకు పని తీరు తడి, పొడి చెత్త నిర్వాహణ బాగుందని కితాబు ఇచ్చారు. తిర్చి డిప్యూటీ మేయర్ దివ్యగొవింతరాజు, జోనల్ చైర్‌పర్సన్లు జయనిర్మల పుష్పరాజ్, దుర్గాదేవి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌జీత్‌కౌర్. ఫొటోలో గిరి, ఎస్.బాల్‌రాజ్, బి.చంద్రయ్య, ఎం.నర్సింహా తదితరులు

## కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా ఆగస్టు 9న మహాధర్నాలు

### ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 13, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా కే ంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9న మహాపడావ్ (మహా ధర్నాలు నిర్వహిస్తున్నామని ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్ తెలిపారు. క్విట్ ఇండియా రోజున జరిగే ఈ కార్యక్రమంలో సేవ్ నేషన్-సేవ్ పీపుల్ అనే నినాదంతో ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 తరువాత జరిగే కేం ద్ర కార్మిక, రైతు సంఘాల సంయుక్త సమావేశంలో వ్యవసాయ, కార్మిక సమస్యలపై ఉద్యమ కార్యాచరణను రూపొందించి డిసెంబరు మాసంలో జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రం దేశ సంపదను కార్పోరేట్, ప్రైవేటు సంస్థలకు దోచిపెడుతున్నదని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వ తీరును క్షేత్రస్థాయిలో ఎండగట్టెందుకు మహాపడార్ నిర్వహించాలని గత జనవరి 30న జరిగిన జాతీయ సదస్సులో 14 సంఘాలు నిర్ణయించాయని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజలను చైతన్యవంతం చేస్తామని, తమ ఆందోళన కార్యాచరణను నిర్మిస్తామని, బిజెపిని గద్దె దించేందుకు నర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. కర్ణాటక తరహాలో దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించేందుకు గల్లీ, గల్లీలో, ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షుడు గిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్, ఉపాధ్యక్షుడు బి. చంద్రయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహ్మా, కార్యదర్శులు నందూరి కరుణకుమారి, బి. వెంకటేశం, బోడ్డుపల్లి కీషన్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగానికి పరిహారమేది?

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడగళ్ల వానలతో నష్ట పోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు 10వేల సహాయం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చి విస్మరించారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. మంగళవారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటూ రైతులకు మోసం చేస్తూ గత పాలకుల లాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటి నెరవేర్చకపోగా ఇటీవల వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు నష్ట పోయిన రైతులకు పరిహారం అందించలేదని, అంతేకాకుండా రైతులకు 1లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు మాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రెవేన్యూ చట్టంలో భూ సమస్యలు పరిష్కరిస్తామన్న ముఖ్యమంత్రి నేటివరకు పరిష్కరించకపోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న 11లక్షల మంది పోడు రైతులకు పట్టాలు అందిచాలన్నారు. ఇక బిసిలకు అందించే లక్ష రూపాయల రుణానిన బిసిలలోని కొన్ని కులాలకు మాత్రమే పరిమితం చేశారని ఆ రుణాన్ని అన్ని కులాలకు వర్థింప జేయాలన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ విషాయానికి వస్తే ఈ ప్రాతం నుండి ఎంపిగా ఉన్న బండి సంజయ్ పార్లమెంట్ అభివృద్ధికి చేసింది ఏమి లేదని అభివృద్ధి ఏం చేశారని అడిగితే హైవే లైన్ మంజూరు చేశామనడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విభజన చట్టం హామీలను ఇప్పటికి పరిష్కరించకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్, నాయకులు జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, సంజీవరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం హుస్నాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

# మహిళా శిశుసంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం, అనుసరణీయం

## ● తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవంలో మంత్రి సత్యవతిరాథోడ్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ప్రత్యేక తెలంగాణ ఉద్యమనేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గత 9 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, శిశు సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలుచేస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి, అన్నిరంగాల్లో అభ్యున్నతికి పెద్దపీటవేసి విశేషంగా కృషిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అమలౌతున్న మహిళా శిశుసంక్షేమ పథకాలు యావత్ భారతదేశానికే ఆదర్శం, అనుసరణీయమని తెలంగాణ రాష్ట్ర మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ప్రభుత్వ పాలకులకు తల్లి, తండ్రి లాంటి మంచిమనస్సు, సద్భావన, ఆలోచనలుంటే యావత్ ప్రజలు, ముఖ్యంగా సమాజంలోని శిశువులు, స్త్రీలు ఆనందోత్సాహాలతో విరాజిల్లుతారని, సంక్షేమం వెల్లివిరుస్తుందని, అట్టి పాలకుడు కెసిఆర్ అని సత్యవతిరాథోడ్ అభివర్ణించారు. విశ్వంలో సగభాగం మహిళని దేవుడు స్త్రీని సృష్టించినా గత ప్రభుత్వాలు మహిళలపట్ల చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యంతో వారిని అన్నిరంగాల్లో అణచివేశారని, అభ్యున్నతికి విఘాతాలు కల్పించారని ఆవేదన వ్యక్తపరుస్తూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఈ దశాబ్దికాలంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టి వివిధ పథకాల ద్వారా రాష్ట్రంలో మహిళలు అన్నిరంగాల్లో స్వయంసమృద్ధి దిశగా పయనిస్తున్నారని స్పష్టం చేశారు. మహ్మూద్‌అలీ ఆడబిడ్డ పుట్టింది మొదలు పెరుగుతున్న అన్ని దశల్లో వారి భద్రత, సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు, షీటీం, మహిళా పోలీసు స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి సంరక్షించుకోవడం జరుగుతుందన్నారు. తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్త్రీ శిశుసంక్షేమానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు, అమలవుతున్న వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి సవివరంగా తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది మూడువారాల ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమ, ఎస్టీ సంక్షేమశాఖల మంత్రి సత్యవతి రాథోడ్ విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ, పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వి.సునీత లక్ష్మారెడ్డి, స్మిత సబర్వాల్, శీకాగోయల్, ప్రియాంక, భారతి, మహిళ శిశుసంక్షేమశాఖ ఉన్నతాధికారులు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రసంగించారు. ముందుగా రవీంద్రభారతి కారిడార్‌లో ఏర్పాటు చేసిన ఫోటో, ఆర్ట్ ప్రదర్శనను ఆసక్తితో తిలకించారు. ఈ సందర్భంగా




కిశోరామృతం-పదార్థాలు కిట్‌లను ఆవిష్కరిస్తున్న మంత్రులు సత్యవతిరాథోడ్, మహమూద్‌అలీ, శ్రీనివాస్‌యాదవ్, సునీతాలక్ష్మారెడ్డి, శీకాగోయల్, స్మితసబర్వాల్ తదితరులు

మహిళా సంక్షేమంపై నిర్మించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. తదనంతరం పౌష్టికాహార సరుకులతో కూడిన కిశోరామృతం-పదార్థాలు, తదితర కిట్‌లను ఆవిష్కరించారు. సభకుముందు వివిధ సంస్థలకు చెందిన చిన్నారులు, విద్యార్థులచే నిర్వహించబడిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఉర్రూతలూగిస్తూ మంత్రముగ్ధులను చేశాయి. చివరిగా అతిథుల చేతులమీదుగా ఈనాటి సాంస్కృతిక కార్యక్రమాల్లోని ఉత్తమ ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

# ఆదిపురుష్‌కు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

### 6 షోలు, టికెట్ ధర రూ.50 పెంపునకు అనుమతి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన ఆదిపురుష్ సినిమాకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రోజుకు 6 షోలు ప్రదర్శించేందుకు అనుమతినిచ్చింది. ఈ మేరకు మంగళవారం దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేసింది. అంతేకాకుండా సింగిల్ స్క్రీన్ థియేటర్లకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. రిలీజైన మొదటి మూడు రోజులకు సినిమా టికెట్ ధర 50 రూపాయలు చొప్పున పెంపునకు అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉదయం 4 గంటలకే మొదటిషో ప్రారంభం కానుంది. కాగా జూన్ 16వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఆదిపురుష్ భారీ అంచనాలతో విడుదల కానుంది. రామాయణం ఆధారంగా బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన ఈ సినిమాలో రాముడిగా ప్రభాస్, సీతగా హీరోయిన్ కృతిసనన్ కనిపించనున్నారు. ఇక రావణుడి పాత్రలో బాలీవుడ్ లెజెండ్ సైఫ్ అలీఖాన్, హనుమంతుడిగా సన్నీసింగ్ నటించారు. భూషణ్‌కుమార్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది.సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు యు సర్టిఫికెట్ జారీ చేసింది. సెన్సార్ బోర్డ్ వివరాల ప్రకారం ఈ సినిమా నిడివి 2 గంటల 59 నిముషాలుగా ఉంది. ఈ సినిమా ప్రదర్శితమయ్యే ప్రతీ థియేటర్‌లోనూ ఓ సీటును హనుమంతునికి కేటాయిస్తున్నట్లుగా ఇప్పటికే ఆదిపురుష్ టీమ్ ప్రకటించింది. అలాగే తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు 10 వేలకు పైగా టికెట్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు ఆదిపురుష్ సినిమా నిర్మాత అభిషేక్ అగర్వాల్ ప్రకటించారు.



భరోసా కేంద్రంలో జరిగిన మహిళా సాధికారికత దినోత్సవంలో పాల్గొన్న అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఎఆర్ శ్రీనివాస్, డిసిపి స్నేహ మెహ్రా తదితరులు

# షి టీమ్స్, భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మహిళా సాధికారత దినోత్సవం

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మహిళా సాధికారికత దినోత్సవం సందర్భంగా నగరంలోని షీ బృందాలు, భరోసా కేంద్రం ఆధ్వర్యంలో పలుచోట్ల ఘనంగా కొనసాగాయి. మొదట సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాలలో జరిగిన కార్యక్రమంలో 300 మంది విద్యార్థినులు చేత ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా షీ బృందాలు, భరోసా కేంద్రం సాధించిన విజయాల గురించి పోలీసు అధికారులు వివరించారు. దీని తరువాత అంబర్‌పేట్‌లో జరిగిన మరో కార్యక్రమంలో 500 మహిళలు పాల్గొనగా అక్కడ మహిళా సాధికారత విషయంలో రాష్ట్రం సాధించిన విజయాలను వివరించారు. దీని తరువాత భరోసా కేంద్రం లో ఇక్కడి అధికారులు, షీ బృందాల పోలీసులు మరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ.ఆర్ శ్రీనివాస్, డిసిపి స్నేహ మెహ్రాలు ముఖ్య అతిథిలుగా పాల్గొని షీ బృందాలు, భరోసా కేంద్రంలో ఉత్తమ అధికారులుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు.

# పత్తి విత్తులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు: మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త :** పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ధరల నియంత్రణ చట్టం ప్రకారం 450 గ్రాముల ప్యాకెట్ ధర 853 రూపాయలకు విక్రయించాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో కొన్ని కంపెనీలు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అవసరమైతే అటువంటి డీలర్ల లైసెన్సులను రద్దు చేయడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ సీజన్‌లో 65 లక్షల ఎకరాలలో పత్తి సాగవుతుందని, ఇందుకు 58,500 క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో మహారాష్ట్ర నేతలు చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 13:** నవీన భారత ఆవిష్కరణ లక్ష్యంగా సాగుతున్న బిఆర్‌ఎస్ అధినేత,సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్‌ఎస్ పార్టీతో కలిసి పని చేసేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న రాజకీయ శక్తులు,ప్రగతికాముక శక్తులు, మేధావులు కలిసి వస్తున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో మహారాష్ట్రలోని నాగ్‌పూర్, ఔరంగాబాద్ ప్రాంతాలకు చెందిన పలువురు రాజకీయ నాయకులు,ప్రముఖులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఔరంగాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ వినోద్‌బంటే, వంచిత్ బహుజన్ అఘాడీ పార్టీ నుంచి యవత్మాల్ లోక్‌సభ స్థానానికి పోటీ చేసిన ప్రవీణ్‌పవార్‌లు బిఆర్‌ఎస్ పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరితో పాటు షుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ దశాత్ కాంబ్లే,వాగా సంఘటన్ మాజీ అధ్యక్షుడు వికల్ దేశ్ ముఖ్, నితిన్ భోస్లే,జీవన్ భోస్లే,గజానన్ వవాన్, శంకర్ గడేవాడ్,ఔరంగాబాద్ పట్టణ కార్పొరేటర్లు అఫ్జల్ అన్సార్ శేక్,సుభాన్ ఫజిలాన్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఔరంగాబాద్ సెక్రెటరీ ఖాజా అక్బర్ షేక్, కాంగ్రెస్ పార్టీ తాలూకా అధ్యక్షుడు వినోద్ పాటిల్ తంటే తదితర దాదాపు 30 మంది నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్,హిమాన్షు తివారి తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ నోటీసు వెనక్కి తీసుకోవాలి

### లేకపోతే సివిల్, క్రిమినల్ చర్యలు

### ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్‌కు

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** ఓఆర్‌ఆర్ లీజుకు సంబంధించిన వ్యవహారంలో ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్ మే 25న తనకు ఇచ్చిన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోకపోతే ఆయనపై సివిల్,క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఓఆర్‌ఆర్ లీజుకు సంబంధించిన వ్యవహారంలో అరవింద్‌కుమార్ పంపిన లీగల్ నోటీసులు రేవంత్ తన అడ్వకేట్ ద్వారా అరవింద్‌కుమార్‌కు సమాధానం ఇచ్చారు. అరవింద్‌కుమార్ ఎఐఎస్ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్‌గా వంటి శాఖల్లో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక ఐఎఎస్ అధికారి ఏ విధంగా వ్యవహరించాలి, బాధ్యతలను ఎలా నిర్వహించాలి అనే విషయంలో సర్వీస్ రూల్ ఉన్నాయి. కానీ అరవింద్‌కుమార్ ఆ రూల్స్ పాటించకుండా అధికార సమాచారం ఇవ్వకుండా ప్రశ్న అడిగిన నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ 1968 ప్రకారం ఐఎఎస్ అధికారి రాజకీయ ఉద్దేశాలు లేకుండా తటస్థంగా వ్యవహరించాలి. కానీ అరవింద్‌కుమార్ అధికార పార్టీ తరుపున వకాల్తా పుచ్చుకున్నట్టు మాట్లాడుతున్నారు. నెహ్రూ ఓఆర్‌ఆర్ సంగం భాగం నేను ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజిగిరి పార్లమెంట పరిధిలోకి వస్తుంది. అధిక ఆదాయం వచ్చే అస్కారం ఉన్నా ఆ విధంగా బిడ్లను ఆహ్వానించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి కేవలం రూ.7380 కోట్లకే ఐఆర్‌బి సంస్థకు 30 సంవత్సరాలకు ఓఆర్‌ఆర్ టోల్ వసూలు టెండర్ కట్టబెట్టారు. అంతేకాకుండా ఐఆర్‌బి టెండర్ కట్టబెట్టే క్రమంలో అన్ని నిబంధనలు ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘించారు. టెండర్ ప్రక్రియ కొనసాగుతుండగానే "హెచ్‌జిసిఎల్ స్థానంలో హెచ్ఎండిఏను తీసుకుని వచ్చారన్నారు. అంతేకాకుండా ఓఆర్‌ఆర్ టెండర్‌కు సంబంధించిన బేస్ ప్రైజ్ ఎంతో వెల్లడించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన అరవింద్‌కుమార్ నుండి ఎటువంటి స్పందన లేదన్నారు.

# తెలంగాణలోకి నాలుగు రోజుల్లో నైరుతి

## రెండు రోజులపాటు వర్ష సూచన

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త :** తెలంగాణలోకి మరో నాలుగు రోజుల్లో నైరుతి రుతు పవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌ను తాకడంతో పాటు, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరిస్తుండగా, రానున్న మూడు నాలుగు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నాయి. తదుపరి తెలంగాణను కూడా నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. ఈ నెల 17, 18 తేదీల నాటికి తెలంగాణలోకి ప్రవేశించే నైరుతి రుతుపవనాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది. మరోపక్క ఆంధ్రప్రదేశ్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించి క్రమేపీ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే ప్రక్రియ కొనసాగుతండటంతో దాని ప్రభావంతో తెలంగాణలోనూ అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. గత కొద్ది రోజులుగా పలు జిల్లాల్లోలన వానలు కురుస్తుండగా, రానున్న రెండు రోజుల పాటు రాష్ట్రానికి వాతావరణ శాఖ వర్ష సూచన జారీ చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ములుగు, పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల, కరీంనగర్, కొత్తగూడెం జిల్లాలోని పలు చోట్ల వడగాల్పుల తీవ్ర ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. బుధవారం రాష్ట్రంలోని వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట్, నాగర్‌కర్నూలు జిల్లాల్లోని పలు చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురవనుండగా, మిగిలిసన జిల్లాల్లోన కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడనున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకూ కొన్ని జిల్లాలలో అక్కడక్కడా వర్షాలు పడతాయని స్పష్టం చేసింది.

# తెలంగాణకు మూడు పవన విద్యుత్ ప్రాజెక్టులు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 2500 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించిన టెండర్లను అహ్వానిస్తూ కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్‌ఆర్‌ఇ) నియంత్రణలోని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఇసిఐ) తాజాగా నోటీసు జారీ చేసింది. దేశంలోని తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో సహా ఐదు రాష్ట్రాల్లోని ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ నెట్ వర్క్‌కు ఈ ప్రాజెక్టులు ఇంటర్ కనెక్ట్ చేయబడతాయని తెలిపింది. మొత్తం 2500 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో తెలంగాణలో 400 మెగావాట్లు సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టులను రాష్ట్రంలోని నిజామాబాద్, రంగారెడ్డి, మెదక్‌లలో ఏర్పాటు చేయనున్నారు.

> ఆంధ్రకు రెండుచోట్ల 300 మెగావాట్ల యూనిట్లు
>
> దేశవ్యాప్తంగా 2500 మెగావాట్ల విండ్ ప్రాజెక్టులకు టెండర్లు

అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురంలలో 300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవన విద్యుత్ ప్రాజెక్టులను మంజూరు చేసింది. వీటితో పాటు, తమిళనాడులోని కరూర్‌లో 300 మెగావాట్ల విద్యుత్‌ను డెలివరీ పాయింట్‌కు అనుసంధానించనున్నారు. కర్నాటక రాష్ట్రంలోని కొప్పల్, గడగ్, బీదర్, బీజాపూర్, దేవంగిరి, చిత్రదుర్గలో 1200 మెగావాట్లు సామర్థ్యంతో 6 ప్రాజెక్టులు, మహారాష్ట్రలోని షోలాపూర్, ధూలే, పర్లీలో 300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసేయనుంది. కాగా ఈ 2500 మెగావాట్ల ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టిఎస్)కు అనుసంధానం చేయబడిన విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం పవన్ విద్యుత్ డెవలపర్‌ల ఎంపిక నిమిత్తం త్వరలో జారీ చేయబోయే ఎంపిక కోసం అభ్యర్థన (రిక్వెస్ట్ ఫర్ సెలక్షన్ (ఆర్‌ఎఫ్‌ఎస్)) పత్రం ద్వారా సోలర్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డెవలపర్‌లను ఎంపిక చేయనుందని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. టారిఫ్ బేస్డ్ కాంపిటేటివ్ బిడ్డింగ్ కింద టెండర్ దాని సవరణలు మరియు స్పష్టీకరణలతో సహా ప్రభుత్వం జారీ చేసిన విండ్ పవర్ ప్రాజెక్టుల కోసం స్టాండర్డ్ బిడ్డింగ్ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేయబడుతుందని స్పష్టం చేసింది.

# 17 బిసి గురుకుల డిగ్రీ కాలేజీలకు అనుమతి

### ఈ యేడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభం

### సిఎం కెసిఆర్‌కు మంత్రి గంగుల కృతజ్ఞతలు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మరో 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు తీసుకొని క్లాసులను ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన పరిపాలన అనుమతులు త్వరలోనే రానున్నాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

రాష్ట్రంలో మరో 17బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి గంగుల కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం ప్రకటించారు. గత ఏడాది వర్గల్‌లో ఉన్న బీసీ గురుకుల డిగ్రీ కాలేజీతో పాటు అదనంగా 15 డిగ్రీ కాలేజీలను మంజూరు చేశారని.. ఈ ఏడాది మరో 17 కాలేజీలను మంజూరు చేయడంతో జిల్లాకు ఒక బీసీ గురుకుల డిగ్రీ కాలేజీ ఏర్పాటు కానున్నాయని మంత్రి తెలిపారు. బీసీకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యం వైపు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకకు నెట్టివేయబడ్డ బీసీల జీవితాల్లో స్వరాష్ట్ర సాధన అనంతరం కేసీఆర్ గారి సారథ్యంలో అన్ని రంగాల్లో స్వర్ణయుగం సాధిస్తున్నామన్నారు. గతంలో కేవలం 19 గురుకులాలే ఉండేవని వాటిలో కేవలం 7వేల మంది విద్యార్థులు చదువుకునే వారని మంత్రి గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం 261 నుంచి 310కి చేరాయని. ఈ ఏడాది ఏకంగా 327 బీసీ గురుకులాలు అయ్యాయని చెప్పారు. ప్రస్తుతం బీసీ గురుకులాల్లో 1,68,000 కంటే ఎక్కువ మంది బీసీ విద్యార్థులు విద్యను పొందుతూ కీర్తి పతాకను వినువీధుల్లో ఎగరేయడం సంతోషంగా ఉందన్నారు.

# స్వరాష్ట్రంలో వైద్యఆరోగ్య విప్లవం

### 9 యేళ్లలో దేశానికే ఆదర్శం.. సిఎం కెసిఆర్

### మార్గనిర్దేశనంలో అగ్రస్థానానికి చేరిన తెలంగాణ రాష్ట్రం

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత స్వరాష్ట్రంలో వైద్యారోగ్య విప్లవం సాధించింది. 9 ఏళ్లల్లోనే వైద్య, ఆరోగ్య రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచింది. సీఎం కేసీఆర్ నిర్దేశమనంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానానికి చేరింది. 9 సంవత్సరాల్లో రాష్ట్రంలో 21 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించుకున్నాం. వరంగల్‌లో హెల్త్ సిటీగా.. హైదరాబాద్ నగరం నలువైపులా టిమ్స్ ఆసుపత్రులను ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు నిమ్సకు అదనంగా మరో 2000 పడకలతో నిమ్స్‌ను అభివృద్ధి చేసుకోబోతున్నాం. సీఎం కేసీఆర్ 9 ఏళ్లల్లో వైద్య, ఆరోగ్య శాఖను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంతో బలోపేతం చేశారు. ఫలితంగా ఉమ్మడి రాష్ట్రంలో కునారిల్లిన వైద్య, ఆరోగ్య రంగం.. ఇప్పుడు దేశానికే ఆదర్శంగా ఎదిగింది. రాష్ట్రంలో చేపడుతున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలు ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. 2015-16లో వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 4932 కోట్ల బడ్జెట్ కేటాయించగా.. అదికాస్త 2023-24 ఆర్థిక



సంవత్సరానికి రూ. 12,364 కోట్లకు పెరిగింది. 9 సంవత్సరాల్లో హెల్త్ బడ్జెట్ రెండున్నర రెట్లు పెరిగింది. 60 ఏళ్ల ఉమ్మడి పాలకుల హాయాంలో 3 ప్రభుత్వ మెడికల్ కాలేజీలుండగా ప్రస్తుతం 21 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించుకోవడం జరిగింది. 2014లో 2950 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే ప్రస్తుతం 8340 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. మాతా, శిశు సంరక్షణ కోసం దేశంలోనే మొదటిసారిగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్ పథకం సూపర్ హిట్ అయింది. కేసీఆర్ కిట్‌లో భాగంగా గర్భిణిలకు బాబు పుడితే రూ. 12వేలు, పాప పుడితే రూ. 13వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ప్రసవం అనంతరం రూ. 2వేల కిట్‌ను అందిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 అమ్మఒడి వాహనాలు అందుబాటులో ఉన్నాయి. కేంద్రం ఇటీవల విడుదల చేసిన హెచ్ఐఎంఎస్ నివేదిక ప్రకారం దేశంలో 100 శాతం సురక్షిత ప్రసవాలు జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. గర్భిణిల్లో పోషకాహార లోపం నివారించడానికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో 350 బస్తీ దవఖానాలను హైదరాబాద్‌లో 150 దవఖానాలను మున్సిపాలిటీల్లో ప్రారంభించాలని నిర్ణయించుకుని ప్రస్తుతం 400 ప్రారంభించింది. మహిళ ఆరోగ్యం.. ఇంటికి సౌభాగ్యం అని నమ్మిని సీఎం కేసీఆర్ ఆరోగ్య మహిళ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో డయాలసిస్ కేంద్రాలను 3 నుంచి 102కు పెంచుకుని డయాలసిస్ రోగులకు ఇబ్బంది లేకుండా చేశారు. 57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలను నిర్వహించేందుకు తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రాలను ప్రారంభించింది. నివారింప దగిన అంధత్వ రహిత తెలంగాణ సాధన కోసం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని రెండోసారి కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే కోటిన్నర మందికి కంటి పరీక్షలను పూర్తి చేశారు.

# నీట్ ఫలితాలు విడుదల

### సత్తా చాటిన తెలుగు విద్యార్థులు

### ఎపి విద్యార్థికి 720 / 720 మార్కులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 13:** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న నీట్ యూజీ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ఏపీకి చెందిన విద్యార్థి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ఏపీకి చెందిన బోర వరుణ్ చక్రవర్తి,తమిళనాడుకు చెందిన ప్రభంజన్ ఇద్దరూ 720/720 మార్కులు సాధించి 99.99 పర్సంటైల్‌తో అదరగొట్టారు. ఈడబ్ల్యుఎస్ కేటగిరిలో ఏపీ విద్యార్థి వైఎల్ ప్రవధాన్‌రెడ్డి రెండో ర్యాంకు సాధించగా... ఎస్సీ కేటగిరిలో ఎపీకి చెందిన కె.యశశ్రీకి రెండో ర్యాంక్ వచ్చింది. తెలంగాణకు చెందిన కెజి రఘురాంరెడ్డి జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించాడు. నీట్ అర్హత సాధించిన వారిలో యుపీ, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఉన్నట్లు ఎన్‌టిఏ తెలిపింది. ఈ ఏడాది నీట్‌కు దేశ వ్యాప్తంగా మొత్తం 11,45,976 మంది అర్హత సాధించగా, ఏపీ నుంచి 42,836,తెలంగాణ నుంచి 42,654 మంది అభ్యర్థులు ఉన్నారు. వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం భారత్‌తో పాటు విదేశాల్లోని పలు నగరాల్లో 4,097 కేంద్రాలో మే 7న నిర్వహించిన ఈ పరీక్షకు 20,87,449 మంది విద్యార్థులు హాజరయ్యారు. జూన్ 4న ప్రిలిమినరీ ఆన్సర్ కీని విడుదల చేసిన ఎన్‌టిఏ,దీనిపై జూన్ 6 వరకు విద్యార్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించిన విషయం తెలిసిందే. వాటిని పరిగణలోకి తీసుకున్న ఎన్‌టిఏ అధికారులు తుది ఆన్సర్ కీతో పాటు ఫలితాలను విడుదల చేశారు.

# డికె శివకుమార్‌తో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి భేటీ

### బెంగళూరు వేదికగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 13:** కర్ణాటక రాజధాని బెంగుళూరు వేదికగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. తెలంగాణలో అధికారంలోకి రావడానికి హస్తం పార్టీ పావులు కదుపుతోంది. ఈ క్రమంలో కర్ణాటక పీసీసీ చీఫ్ డికె శివకుమార్‌తో మంగళవారం టిపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. టి.కాంగ్రెస్‌లో చేరికలకు సంబంధించి డికెతో రేవంత్ చర్చించారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో డికె శివకుమార్ కీలక పాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో డికె శివకుమార్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించడం ద్వారా అక్కడ పార్టీకి మరింత బలం చేకూరుతుందని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల్లోనూ డికె అంతా తానై చక్రం తిప్పుతున్నాడు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ వ్యతిరేకులను మళ్లీ పార్టీలోకి రప్పించే యత్నాలు బెంగుళూరు కేంద్రంగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

# కుల వృత్తుల ఆర్థిక సాయంపై దరఖాస్తుల వెల్లువ

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** కుల వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కోసం కుప్పలుతెప్పలుగా దరఖాస్తులు స్తున్నాయి. ప్రతీ రోజు తహశీల్దార్ కార్యాలయాలకు కనీసం వెయ్యి నుండి 15 వందల దరఖాస్తులు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపు 55 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అంచనా. వాటిపై సంతకాలు చేయలేక రెవెన్యూ ఇనెస్పెక్టర్లు, వెరిఫికేషన్ చేయలేక సెక్షన్ అధికారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీపిరి తగినట్లుగా కొన్ని మండల కార్యాలయాల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. మరోపక్క కులవృత్తిదారులు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల సర్టిఫికెట్ అవసరం ఉంది. దాంతో మీ సేవ, జిరాక్స్ సెంటర్లకు పెద్ద ఎత్తున గిరాకీ ఏర్పడింది.

# రాష్ట్రంలో వాహన పొల్యూషన్ టెస్టింగ్ ఫీజు పెంపు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** వాహనాల పొల్యూషన్ టెస్టింగ్ ఫీజును పెంచుతూ తెలంగాణ రవాణా శాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించి మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇక నుండి వాహనాన్ని పరీక్షించి సర్టిఫికెట్‌ను జారీ చేసేందుకు ద్వి చక్రవాహనానికి 50 రూపాయలు, పెట్రోల్ త్రీవీలర్స్‌కు 60 రూపాయలు, పెట్రోల్ కార్లకు 75 రూపాయలు, డీజిల్ కార్లకు 100 రూపాయలు, డీజిల్ ఇతర కేటగిరి వాహనాలన్నింటికీ 100 రూపాయల చొప్పున ఫీజు వసూలు చేయనున్నట్లు రవాణా శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఏడేళ్ల క్రితం ఉన్న చార్జీలనే అమలు చేస్తున్నామని, అప్పటి నుండి వేతనాలు, ఇతర వ్యయాలు పెరిగాయని అందుకనే వాహనాల పొల్యూషన్ టెస్టింగ్ ఫీజును పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించింది.

# గురుకుల పోస్టుల దరఖాస్తుల్లో ఎడిట్ ఆప్షన్

### నేటి నుంచి 19 వరకు జెఎల్, పిడి, పిజిటిలకు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లోని వివిధ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు(టీఆర్ఈఐఆర్‌బీ) దరఖాస్తు దారులకు ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. మొత్తం 9 నోటిఫికేషన్లకు కూడా ఎడిట్ ఇస్తున్నట్టు రిక్రూట్‌మెంట్ బోర్డు కన్వీనర్ డాక్టర్ మల్లయ్య భట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గురుకులాల్లోని 9210 పోస్టుల భర్తీ కోసం గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు 9 నోటిఫికేషన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో అత్యధికంగా 4006 పోస్టులున్న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులున్నాయి. జూనియర్ లెక్చరర్స్, ఫిజికల్‌డైరక్టర్స్, లైబ్రేరియన్స్ ఇన్ జూనియర్ కాలేజెస్, పీజీటీలకు ఈ నెల 14 నుంచి 19 వరకు ఎడిట్ ఆప్షన్ కల్పించారు. అలాగే డిగ్రీ కాలేజీల్లోని లెక్చరర్స్, పీడీ, లైబ్రేరియన్స్‌కు, స్కూల్స్‌లోని లైబ్రేరియన్స్, పీడీ, డ్రాయింగ్ టీచర్స్, ఆర్ట్ టీచర్స్, క్రాఫ్ట్ టీచర్స్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్, మ్యూజిక్ టీచర్స్ దరఖాస్తు దారులకు ఈ నెల 20 నుంచి 24 వరకు ఎడిట్ ఆప్షన్ కల్పించారు. టీజీటీ దరఖాస్తులకు ఈ నెల 25 నుంచి 30 వరకు ఎడిట్ ఆప్షన్స్‌ను ఇచ్చినట్టు మల్లయ్య భట్టు తెలిపారు. అభ్యర్థులకు ఒకేసారి ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఎడిట్ ఆప్షన్‌లో పేరులో తప్పులు, విద్యార్హతల్లో తప్పులు, స్పెల్లింగ్ మిస్టేక్స్, తదితర వాటిని సరి చేసుకోవడానికి అవకాశం కల్పించారు. సరిచేసుకున్న ఎడిట్ ఆప్షన్‌కు సంబంధించిన దరఖాస్తు ఫారమ్‌ను పీడీఎఫ్ రూపంలో తీసి జాగ్రత్త చేసుకోవాలని సూచించారు.

# 'మనుచరిత్ర' పెద్ద విజయం సాధిస్తుంది: విశ్వక్‌సేన్

యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా నూతన దర్శకుడు భరత్ పెరగాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మనుచరిత్ర' విడుదలకు సిద్ధమవుతోంది.. ప్రొద్దుటూర్ టాకీస్ బ్యానర్‌లో ఎన్.శ్రీనివాసరెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో మేఘా ఆకాష్, ప్రియా వడ్లమాని,ప్రగతి శ్రీవాత్సవ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమా ట్రైలర్‌ను హీరో విశ్వక్‌సేన్ లాంచ్ చేశారు.. ట్రైలర్‌ను బట్టి చూస్తే మను చరిత్ర ఒక ఇంఎటన్స్ ప్రేమకథగా తెలుస్తోంది.. ఇందులో శివ ఒక ఇంటెన్స్ పాత్రను పోషిస్తున్నారు. తన పాత్రలో ఆయన అద్భుతంగా నటించారు.. చాలా వైవిధ్యాన్ని ప్రదర్శించారు.. ఈసందర్భంగా హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, రాజ్‌కందుకూరిగారికి శివ ఎంతో తానూ అంతే అన్నారు.. నా మొదటి సినిమా విడుదల కాకముందు నన్ను ఎంతో ప్రోత్సహించారన్నారు.. నన్ను బలంగా నమ్మారని అన్నారు. శివ సినిమా హిట్ అయితే నా సినిమా హిట్ అయినంత ఆనందపడతానని అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు.



ప్రామిసింగ్‌గా ఉందన్నారు. కచ్చితంగా ఈచిత్రం మంచి అనుభూతిని ఇచ్చి పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. జూన్23న అందరూథియేటర్లలో సినిమాను చూడాలని అన్నారు. శివ కందుకూరి మాట్లాడుతూ, ప్రతి నటుడికి ఒక బకెట్ లిస్టు ఉందని, రా సెట్టింగ్ ఫైట్‌చేఊయాలని అన్నారు. డ్యాన్స్ చేయాలని అన్నారు. ఇవన్నీ నాకు మనుచరిత్ర కంప్లీట్ చేసిందన్నారు. విశ్వక్ ఈట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. టీం అంతా కష్టపడ్డామని తెలిపారు.. కచ్చితంగా మంచి సినిమాను ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేఘా ఆకాష్, రాజ్ కందుకూరి, భరత్, తదితరులు మాట్లాడారు. మనుచరిత్ర చిత్రం జూన్ 23న శ్రీ విజయ ఫిల్మ్స్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.

# ఆడియెన్స్‌కు థాంక్స్: మనోజ్ బాజ్‌పాయి

ఉత్తరాదితో పాటు దక్షిణాదిన కూడ విలక్షణమైన పాత్రలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న నటుడు మనోజ్ బాజ్‌పాయి ప్రధానపాత్రలో నటించిన వెబ్ ఒరిజినల్ మూవీ 'సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై' ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్‌తో పాటు భన్సాలి స్టూడియోస్ బ్యానర్స్‌పై కమలేష్ భన్సాలి, విశాల్ గుర్నాని, ఆసిఫ్ షేక్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అపూర్వ సింగ్ కర్కి దర్శకత్వం వహించారు. హిందీలో బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన ఈచిత్రం యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందటంతో దీన్ని జూన్7న తెలుగు, తమిళంలో రిలీజ్ చేశారు.. అమేజింగ్ స్పందన వచ్చింది. ఈసందర్భంగా తాజాగా మీడియాతో యూనిట్ మాట్లాడింది. ఈసందర్భంగా నటుడు మనోజ్ బాజ్‌పాయి మాట్లాడారు.. ఈచిత్రం ఇంత పెద్దసక్సెస్ అవుతుందని మేం ఎవ్వరం ఊహించ లేదన్నారు.. అయి తే ఓ మంచి సినిమాను చేయాలని మేం భావించామని అన్నారు. అందు లో భాగంగా అందరం ఎంతో కష్టపడి సినిమాను చేయటం జరిగిందన్నారు. అలాగే ఆ దేవుడు దయ కూడ తోడు కావటంతో ఓ మంచి సినిమాను అందించామని భావిస్తున్నామని తెలిపారు. ఈచిత్రానికి ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. కొందరైతే రెండు మూడు సార్లు చూస్తున్నారని అన్నారు. ముఖ్యంగా



క్లైమాక్స్‌ను రిపీట్‌గా చూస్తున్నారని తెలిపారు. దర్శకుడు అపూర్వ సింగ్ కర్కి, అయితే క్లైమాక్స్ కోసం మూడు నాలుగు కెమెరాలు పెట్టారని అన్నారు. సింగిల్ టేక్‌లో ఏడు పేజీలున్న మోనోలాగ్‌ను కంప్లీట్ చేయాలని నాతో అన్నారని అన్నారు. అందుకోసం నాకు రెండు రోజుల సమయం కూడ ఇచ్చారని తెలిపారు. ఆయన చెప్పినట్టుగానే నేను వాటిని నేర్చుకుని రెండు రోజులపాటు బాగా ప్రాక్టీసు చేసి చేశానని అన్నారు. ఇపుడు చూస్తుంటే వస్తున్న స్పందన చూసి ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రంలో తాను చేసిన లాయర్ పాత్ర కామన్ మ్యాన్‌కు దగ్గరగా ఉంటుందన్నారు. అందుకనే ఆపాత్ర అందరికీ కనెక్ట్ అవుతోందన్నారు. ఎన్నో కష్టాలున్నప్పటికీ దాన్ని చిరునవ్వుతో ఎదుర్కొనే సాధారణ మధ్యతరగతి ప్రజలందరికీ ఈ పాత్ర ఓ ఉదాహరణ అన్నారు. సోలంకి పాత్ర అందరికీ కనెక్ట్ అవుతోందన్నారు. అందుకనే మంచి అప్రీషియేషన్స్ వస్తున్నాయని తెలిపారు. మనచుట్టూ జరుగుతున్న పలు నిజ సంఘటనలను ఆధారంగా తీసుకుని ఈచిత్రకథను తయారుచేయటం జరిగిందన్నారు. ప్రధానంగా ఈసినిమా అంతా 16ఏళ్ల అమ్మాయి చుట్టూ తిరుగుతుందని అన్నారు. ఆమె తన జీవితంలో ఎదుర్కొనన ఇబ్బందిరకరమైన పరిస్థితులను చూపించామని తెలిపారు. ఈచిత్రాన్ని లాయర్స్‌కు, న్యాయవ్యవస్థకు అందించిన నివాళిగా భావిస్తున్నామని తెలిపారు. సోలంకి పాత్రలో నటించటానికి చాలా హోం వర్క్ చేసినట్టు తెలిపారు. హిందీలో ఇది ఓ హిస్టరీ క్రియేట్ చేసిందన్నారు.

# 'బూట్‌కట్ బాలరాజు' నుంచి సాంగ్



'బిగ్‌బాస్' ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో ఎండీ పాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్‌కట్ బాలరాజు'.. మేఘలేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని ఎండీ పాషా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజా గా ఈచిత్ర ంనుంచి 'తాగుదాం.. తాగి ఊగు దాం' అనే పాటను సంచ లన దర్శకుడు రామ్ గోపాల్‌వర్మ విడుదల చేశారు.. ధమాకా కంపో జర్ భీమ్స్ సిసిరోలియో ఈపాటను తనదైన స్టయిల్‌లో మాస్ నెంబర్ గా కంపోజ్‌చేశారు. రాహు ల్ సిప్లిగంజ్, సాయి మాధవ్ మాస్ ఎనర్జీతో పాడిన ఈపాటకు అఫ్రోజ్ ఆలీ క్యాచీ లిరిక్స్ అందిం చారు. ఈపాటలో సోహెల్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టు కుంటున్నాయి. డిఒపి శ్యామ్‌కెనాయుడు కెమెరా మెన్‌గా పనిచేస్తున్నారు.

# రెండేళ్లలో పాన్‌వరల్డ్ సినిమాలు, హాలీవుడ్ ప్రాజెక్టులు

అనతికాలంలోనే తెలుగు సినీపరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.. టీజీ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈసంస్థ వరుస ఘనవిజయాలతో దూసుకుపోతోంది. పవన్‌కల్యాణ్, ప్రభాస్ వంటి అగ్ర హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తోంది.. ప్రస్తుతం పదికి పైగా నిర్మాణ దశలో ఉన్నాయి.అలాగే ప్రతిష్టాత్మక చిత్రం 'ఆదిపురుష్'ను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. జూన్ 16న ఈచిత్రం విడుదల అవుతున్న సందర్భంగా తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదిపురుష్ మూవీతోపాటు ఆయన బ్యానర్‌లో రూపొందుతున్న సినిమాల గురించి టీజీ విశ్వప్రసాద్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



**'ఆదిపురుష్' తెలుగు హక్కులు తీసుకోవటానికి కారణం?**

ఆదిపురుష్ పై భారీ అంచనాలున్నాయి.. ట్రైలర్ విజువల్‌గా ఉంది. ఇది కచ్చితంగా బాక్సాఫీసు వద్ద సంచలనాలు సృష్టి స్తుందని మేం భావించాం.. మార్కెట్ లెక్కలు వేసుకుని మంచి ధరకు ఈ సినిమా తెలుగు రైట్స్ ను తీసుకున్నాం.. భవిష్యత్‌లోనూ టిసిరీస్ నిర్మించే సినిమాలతో అవగాహన ఉంటుంది. స్పిరిట్ ని కూడ తెలుగులో మేమే విడుదలచేస్తున్నాం.

**'ఆదిపురుష్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రభాస్ మిమ్మల్ని కుటుంబసభ్యుడు లాంటివారని అన్నారు.. ఎలా అన్పించింది?**

ఆయన అందరితో మంచిగా ఉంటారు. ఆయనతో అంత మంచి అనుబంధం ఏర్పడటం మా అదృష్టం

**నిర్మాతగా మీ ప్రయాణం ఎలా ఉంది?**

నేను గతంలోనూ చెప్పాను.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌ను ఒక ఫ్యాక్టరీ మోడల్‌లోనే స్టార్ట్‌చేశాం.. అదృష్టం కొద్దీ మాకు విజయాల శాతం ఎక్కువగానే ఉంది. కానీ ఈసినిమా అనేది ఒక ప్రయాణం.. ఇందులో విజయాలు ఉంటాయి.. పరాజయాలు ఉంటాయి... అవన్నీ ఆలోచించే ఈ రంగంలోకి అడుగుపెట్టాం.. పరాజయం ఎదురైనా అది మళ్లీ పునరావృతం కాకుండా మరింత కృషి చేస్తాం.. పరాజయాల నుంచి కొత్త విషయాలు నేర్చుకుని ముందుకు వెళ్లాలి.

**వేగంగా వంద సినిమాలు నిర్మించటం మీలక్ష్యమని గతంలో చెప్పారు... ఆ లక్ష్యం సినిమాల నాణ్యతపై ప్రభావం చూపుతుందా?**

వేగంగా వంద సినిమాలు నిర్మించాలనేది ఇటీవల పెట్టుకున్న లక్ష్యం. త్వరలోనే మా బ్యానర్‌లో 25 సినిమాలు పూర్త వుతాయి.. మా మొదటి 25 సినిమాల కోసం మేం కాస్త ఎక్కువ సమయం తీసుకున్నాం. కానీ తదుపరి 25 సిఇమలాను వేగంగా ఏడాదిన్నరలో పూర్తిచేసి, 50 సినిమాల మార్క్‌ను అందుకుంటాం... ఇప్పటికే నాలుగైదు దాదాపు సినిమాలు పూర్తయ్యాయి. మరో 15 దాకా నిర్మాణ దశలో ఉన్నాయి. ఎక్కువ సినిమాలు తీయటం వల్ల క్రియేటివిటీ పరంగా ఎటువంటి ఇబ్బందులు ఇన్ని సినిమాలు చేయటం వల్ల, విడుదల సమయంలో మాత్రం చాలెంజ్‌లు ఎదురవుతాయి.. మాది ఒక ఫ్యాక్టరీ. మాకు టీం ఉంది.. ఎప్పటికపుడు కొత్త విషయాలు నేర్చుకుంటూ చేసిన తప్పులకు మళ్లీ చేయకుండా మంచి సినిమాలను అందించటానికి నిరంతరం కృషిచేస్తూనే ఉంటాం.

**మీరు సొంతంగా నిర్మించిన దానికంటే, ఇతర బ్యానర్లు భాగస్వామ్యంతోనే ఎక్కువ విజయాలు అందుకున్నట్టున్నారు?**


పరాజయాలకు భాగస్వామ్యానికి సంబంధం లేదు. మేం ఇతర నిర్మాణ సంస్థలతో కలిసి చేసిన వాటిలో పరాజయంపాలైనవి ఉన్నాయి.. అలాగే మేం సోలోగా నిర్మించిన వాటిలోనూ పరాజయం చెందినవి ఉన్నాయి. భాగస్వామ్యంతో చేసినా ఎక్కువ శాతం మా ప్రమేయం ఉంటుంది. కాబట్టి జయాపజయాల్లోనూ మా బాధ్యత ఉంటుంది.

**ఇతర భాషల్లో తెలుగు సినిమాకు ఉన్న డిమాండ్, ఓటిటి రైట్స్ కారణంగా సినిమాలకు ఆదాయం పెరిగింది అంటే ఏకీభవిస్తారా?**

దాని వల్లే మేం వంద సినిమాలు చేయబోతున్నాం.. కేవలం థియేట్రికల్ బిజినెస్ మీద ఆధారపడితే అది సాధ్యం కాదు.. ఓటిటి బిజినెస్ కూడ ఇపుడు చాలా కీలకం... అందుకే వచ్చే ఏడాదిన్నరలోనే 25 సినిమాలు చేస్తామని చెప్పగలుగుతున్నాం.

# సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌గా 7:11 పిఎం

సాహస్, దీపికా నటించిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్‌థ్రిల్లర్ 7:11 పిఎం.. ఫస్ట్‌లుక్, ఫస్ట్ సింగిల్ తర్వాత టీజర్‌తో అందరిలో క్యూరియాసిటీని పెంచింది. చైతు మాబాల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆర్కస్ ఫిల్మ్స్ పతాకంపై నరేన్ యనమదల, మాధురి రావిపాటి, వాణి కన్నెగంటి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమవు తోంది.. ఈసినిమా విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. మైత్రి ద్వారా జూన్ 30న విడుదల కానుంది. ప్రముఖ ప్రొడక్షన్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ దీనికి సపోర్ట్ ఇవ్వటంతో ఈచిత్రం భారీగా విడుదల కానుంది.



# 'హిడింబ' గీతం

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో అశ్విన్ బాబు హీరోగా అనీల్ కన్నె గంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తిక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న చ్రిరం హిడింబ... ఏకె ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర సమర్పి స్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈచిత్రం నుంచి మెమోరీస్ మెమోరీస్ అనే పాటను విడుదల చేశారు. ఈచిత్రానికి బి.రాజశేఖర్ సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు. అశ్విన్‌బాబు, నందితా శ్వేత, శ్రీనివాస్‌రెడ్డి, సాహితి అవంచ, సంజయ్ స్వరూప్ తదితరులు నటిస్తున్నారు.



# 'జవాన్'పై పెరుగుతున్న అంచనాలు

## సెప్టెంబర్ 7న అందరం కలుద్దాం: షారూక్ ఖాన్



బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్‌కు అంతర్జాతీయం ఉన్న అభిమానుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. ఈ ఏడాది పఠాన్ మూవీతో ఈ ఏడాదిపాన్ ఇండియా రేంజ్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సాధించి హిస్టరీ క్రియేట్ చేశారాయన.. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సోషల్‌మీడియా ద్వారా ఆయనెపుడూ తన అభిమానులతో చాలా సన్నిహితంగా ఉంటారు.. ప్రతి నెలా ఎఎస్‌కె ఎస్‌ఆర్‌కె అనే పేరుతో ఆయనఫ్యాన్స్ తో మాట్లాడుతుంటారు. వాళ్లు అడిగే ప్రశ్నకు ఆయన చమత్కారంగా సమాధానం చెబుతుంటారు.. ఈనేపథ్యంలో జూన్‌లో ఆయన మరోసారి సెషల్‌లో పాల్గొన్నారు.. ఈసాయంత్రం మీ ప్లానింగ్ ఏంటి? అని ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు షారూక్ సమాధానం ఇస్తూ. అట్లీతో కలిసి 'జవాన్' సినిమానుచూడాలనుకుంటున్నాను అన్నారు... ప్రస్తుతం మీరు డంకీ. జవాన్ సినిమాలు చేస్తున్నారు. వీటిలో మీకు ఛాలెంజింగ్‌గా అన్పించిన సినిమా ఏది? అని అడిగితే.. జవాన్ అని అందుకు కారణం... అందులో యాక్షన్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటమే అన్నారు. 'జవాన్' నుంచి ఓ ఫొటోను అయినా చూపించాలని ఓ అభిమాని రిక్వెస్ట్ చేయగా.. తప్పకుండా సెప్టెంబర్ 7న కలుద్దాం.. అని సమాధానం ఇచ్చారు.. 'జవాన్'లో విలన్‌గా నటించిన విజయ్ సేతుపతితో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి ఓ అభిమాని అడిగినపుడు ..విజయ్ సేతుపతి అద్భుతమైన నటుడు. నేనెంతో అభిమానించే నటుడు.. 'జవాన్'లో అతనితో నటించటం ఓ కూల్ ఎక్స్‌పీరియన్స్..' అంటూ షారూక్ బదులిచ్చారు.

# 'రాజుగారి కోడి పులావ్' నుంచి సాంగ్

ఎఎంఎఫ్, కోన సినిమా బ్యానర్లపై అనిల్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం 'రాజుగారి కోడిపులావ్'.. కుటుంబ కథా విచిత్రం' అనేది ఉపశీర్షిక.. ఈ సినిమాకు శివ కోన దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి విడుదలైన సునో సునామి... ఫస్ట్ సింగిల్ ప్రోమో ఆకట్టుకోగా, తాజాగా మంగళవారం ఫుల్‌సాంగ్‌ను విడుదల చేశారు. క్యాచీ పదాల తో శ్రోతల్ని విపరీతంగా ఆకట్టుకుంటోంది.. లవ్, రొమాంటిక్ సాంగ్‌గా తెరకెక్కుతున్న ఈపాటకు మల్లిక్ వల్లభ చరణాలు అందించారు.. ప్రవీణ్ మని సంగీత సారధ్యంలోప్రముఖ గాయకులు ఎన్సీ కారుణ్య, వైశాలి శ్రీప్రతాప్ ఆలపించారు. ఈ పాట ప్రస్తుతం సోషల్‌మీడియాలో విజయ వంతంగా దూసుకుపోతోంది.. రాజుగారి కోడిపులావ్ చిత్రం నుంచి గతంలో విడుదల చేసిన వీడియో మూవీ లవర్స్‌ను అందరినీ ఆకట్టుకుంది.. నిర్మాతగా, దర్శకుడిగా బాధ్యతలు వహిస్తూనే శివ కోన ఈచిత్రంలో ద్యాని పాత్రలో నటించారు. ఈటివి ప్రభాకర్ కీలకపాత్రలో నటిస్తున్నారు. వీరితోపాటు నేహాదేశ్‌పాండే, కునాల్ కౌశల్, ప్రాచీ కెథర్, రమ్య దేవష్, అభిలాష్ బండారి తదితరులు నటిస్తున్నారు. రీ యూనియర్ బ్యాచ్‌గా కలిసిన కొంతమంది స్నేహితులు సరదాగా గడపటానికి ఒక అడవి ప్రాంతానికి వెళ్లి అక్కడ ఎదురైన విపత్కర పరిస్థితుల నుంచి తమ ప్రాణాలను కాపాడుకోవటానికి చేసిన సాహసమే ఈచిత్ర కథ అని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే ఈసినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పాడ్డాయి.



# 'మాయాపేటిక' నుంచి లిరికల్ సాంగ్



సాయొనారా. ఇన్నాళ్ల కలలకు సాయొనారా.. అంటూ పాయల్ రాజ్‌పుత్ తన ఫ్రెండ్స్‌తో చిల్ అవుతోంది.. అసలామె అలా ఎందుకు చేసిం దో తెలియాలంటే మాయా పేటిక సినిమా చూడా ల్సిందే అంటున్నారు మేకర్స్.. విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్ రాఘవ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం మాయా పేటిక. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్ టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్ చంద్రారెడ్డి, తారక్‌నాద్ బొమ్మిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈచిత్రాన్ని జూన్ 30న విడుదల చేస్తున్నారు.. సినిమా ప్రమోషన్స్ వేగంగా జరుగుతు న్నాయి.. తాజాగా సాయొనారా..అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. నిర్మాతలు మాట్లా డుతూ, జూన్ 30న మాయా పేటిక విడుదల కానుందని తెలిపారు. ఇదొక డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. ఓ సెల్ ఫోన్ ఆధారంగా చేసిన మూవీ అన్నారు. అదేంటో తెలుసు కోవాలంటే మాయాపేటిక మూవీ చూడాల్సిందే అన్నారు.

# పోస్ట్‌ప్రొడక్షన్‌లో 'ఎవోల్'



సూర్య శ్రీనివాస్, శివ బొద్దురాజు, జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ జంటగా నటిస్తున్న చిత్రం ఎవోల్.. రామ్‌యోగి వెలగపూడి దర్శక,నిర్మాతగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. తేడా బ్యాచ్ సినిమా సమర్పణలో నక్షత్ర ఫిల్మ్ ల్యాబ్స్ పతాకంపై రూపొం దుతున్న ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉంది.. దర్శక,నిర్మాత రామ్‌యోగి మాట్లాడారు.. ఇద్దరు స్నేహితుల మధ్య అండర్‌స్టాండింగ్ , నేపథ్యంలో సాగే కథ అన్నారు. డిఫరెంట్ జానర్ అంశాలు వాణిజ్య విలువలతో క్రైమ్‌థ్రిల్లర్‌గా రూపొందుతోందని తెలిపారు. ఆద్యంతం ఉత్కంఠగా సాగుతుందన్నారు. త్వరలో సెన్సార్‌కు వెళ్లనుందని తెలిపారు.

# 'మంగళవారం' షూటింగ్ కంప్లీట్



అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'మంగళ వారం'. ఆర్‌ఎక్స్ 100 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న చిత్రమిది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతోంది. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి , సురేష్ వర్మ.ఎం నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది.. నిర్మాత మాట్లా డుతూ, కంటెంట్, క్వాలిటీ పరంగా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్న చిత్రమనానరు. జూన్ 12తో షూటింగ్ కంప్లీట్ చేశా మన్నారు. సినిమా పూర్తి చేయటానికి మొత్తం 99 రోజులు పట్టిందన్నారు. అందులో కేవలం 48 రోజులు పగటి పూట షూట్ చేశామని తెలిపారు. 51 రోజులు రాత్రి వేళల్లో చిత్రీకరిం చినట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఇండియన్‌స్క్రీన్‌పై రానటువంటి కంటెంట్‌తో అజయ్ భూపతి అద్భుతమైన సినిమా అందిస్తున్నారని తెలిపారు. టీజర్, ట్రైలర్, విడుదల తేదీ వివరాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అజయ్‌భూపతి తదితరులు మాట్లాడారు.

# హాలీవుడ్ స్టార్ హీరో కన్నుమూత

హాలీవుడ్ ప్రముఖస్టార్ హీరో ట్రీట్ విలియమ్స్(71) రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. ఆయన రోడ్డుప్రమాదంలో మృతిచెందినట్టు ది హాలీవుడ్ రిపోర్టర్ పేర్కొంది.. విలియమ్స్ కొలరాడో లో బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి ఓ కార్డును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడగా, హుటిహుటిన ఆసుపత్రికి తరలించారు. వైద్యం అందిస్తుండగానే ఆయన కన్నుమూశారని పేర్కొన్నారు. 120 సినిమాల్లో పైగా ఆయన టించారు. 1975లో డెడ్లీ హీరోతో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 1979లో విడుదలైన 1941 మూవీ ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈచిత్రానికి స్టీవెన్ స్పీల్బర్గ్ దర్శకత్వం వహించారు.. అప్పటి



నుంచి వెనక్కితిరిగి చూసుకోలేదు.. 120 సినిమాలు వెబ్‌సిరీస్‌లు, టివి షోల్లో ట్రీట్ విలియమ్స్ నటించారు. ప్రస్తుతం ఓ వెబ్‌సిరీస్ చేస్తుండగా, హఠా త్తుగా రోడ్డుప్రమాదంలో కన్నుమూశారు.. కాగా 'హెయిర్ ' సినిమాతో విలియ్స్ 'గోల్డెన్ గ్లోబ్' అవార్డును అందుకున్నారు.. చివరిగా ఆయన 2021లో '12 మైటీ అర్ఫన్స్'లో నటించారు. ఇది ఆ ఏడాది సూపర్‌హిట్‌గా నిలిచింది. విలియమ్స్ మృతి విషయాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

# ఇవీ ఒత్తిడి కారకాలే !

పిల్లలు తెల్లటి కాన్వాస్ లాంటివాళ్లు. వాళ్లల్లో మంచి భావాలను నింపితే మంచిగా తయారవుతారు. క్రమశిక్షణ లేకుండా పెంచితే పట్టు తప్పి పాడైపోతారు. కనుక




అద్భుత చిత్రాల్లా రూపొందించాల్సిన బాధ్యత పెద్దలదే. అందుకు ఈ సూత్రాలు పాటించ మంటున్నారు నిపుణులు.

- చిన్నారులు తల్లిదండ్రులను చూసి చాలా విషయాలు నేర్చుకుంటారు. కనుక ముందు మనం పద్ధతిగా ఉండాలి. మనం ఎలా ప్రవర్తించినా వాళ్లను అదుపు చెయ్యొచ్చు అనుకుంటే కుదరదు. 'నన్ను చేయమంటున్నావు.. మరి నువ్వెందుకు చేయడం లేదు' అని తప్పక అడుగుతారు. 'ఆవు చేలో వేస్తే దూడ గట్టున మేస్తుందా?' అని సామెత. కనుక ముందు మనం ఆచరించి, ఆనక పిల్లకు చెప్పాలి.
- అన్నం కింద పడకుండా తినడం, పాలు తాగిన గ్లాసు సింక్‌లో పెట్టేయడం లాంటి అతి చిన్నవిషయాల దగ్గర నుంచి 'స్థాయి భేదాల్లేకుండా అందరితో మంచిగా, మన్ననగా ఉండాలి. ఎవరినీ తూలనాడొద్దు' లాంటి అంశాల వరకూ ఆయా వయసుల్లో నేర్పించాలి. అంటే దశల వారీగా వాళ్ల ప్రవర్తనను తీర్చిదిద్దుతూ వ్యక్తిత్వాన్ని అందంగా మలచాలి.

3. తప్పులూ పొరపాట్లు జరగడానికి వీల్లేదంటూ భయపెట్టడం సరి కాదంటున్నారు మానసిక నిపుణులు. ఎంతో జీవితాన్ని చూసిన తర్వాత కూడా పొరపాట్లు దొర్లుతుంటాయి. కనుక తప్పు జరిగినప్పుడు సంయమనం కోల్పోక వాళ్లను సరిదిద్దాలి.

- ప్రశంసలు మరిన్ని మంచిపనులు చేసేలా ప్రోత్సహిస్తాయి. ప్రేరేపిస్తాయి. కనుక మీ చిన్నారి ఎంత చిన్న మంచి పని చేసినా మెచ్చుకోండి. అలాగే మొరాయించినప్పుడు కోపగించుకుని శిక్షించే బదులు పర్యవసానాలు వివరించి చెప్పండి. ఇది వాళ్లలో పశ్చాత్తాపానికీ, మంచి మార్పుకూ దారితీస్తుంది.
- 'స్పర్థయా వర్ధతే' అన్నారు. అయితే పోటీ అనేది ఆరోగ్యకరంగా ఉండాలి. 'ఫలానా వ్యక్తి అంత బాగా చదవడం వల్ల ఇంత మంచి స్థితి సాధ్యమైంది' తరహాలో ఉండాలే తప్ప 'ఆమె చూడు, ఏదైనా గొప్పగా చేస్తుంది.. నీకేదీ చేతకాదు. నువ్వెప్పటికీ పైకి రావు' లాంటి మాటలతో చెప్పితే నీరుకారి నిస్పృహకు లోనవుతారు.
- అందరూ అన్నింటిలో గొప్పగా ఉండరు. మీ చిన్నారి సామర్థ్యాలేమిటో గుర్తించి వాటిలో ప్రోత్సహిస్తే సరిపోతుంది. ❑

# సేంద్రియ వ్యవసాయంలో రైతులకు ఆసరాగా..



రైతే రాజు అన్నది ఒకప్పటి మాట. పండిన పంటని మార్కెటింగ్ చేసుకోలేని పరిస్థితే చాలామందిది. సేంద్రియ వ్యవసాయం చేస్తూనే అలాంటి ఎంతోమంది రైతులకు ఆసరాగా నిలుస్తున్నారు అక్కాచెల్లెళ్లు **రామరాజు లక్ష్మీసుజాత, బద్దులూరి విజయలక్ష్మి**. తమ ఉత్పతులను విదేశాలకూ ఎగుమతి చేస్తూ రూ.కోట్ల వ్యాపారంగానూ మలిచారు. ఆ ప్రయాణాన్ని లక్ష్మీసుజాత తెలియజేశారు.

**రైతు కుటుంబం..** వ్యవసాయంపై ఆసక్తి సహజమే! పైగా అందరిలోనూ తినేది రసాయన రహిత ఆహారమేనా అన్న సందేహం. ఇవే సేంద్రియ వ్యవసాయంవైపు నడిపించాయి. మాది ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం. ఉద్యోగరీత్యా కొన్నేళ్లు హైదరాబాద్‌లో ఉన్నాం. ఓ ప్రైవేటు పాఠశాలకి ప్రిన్సిపల్‌గా చేశా. తర్వాత తిరిగి సొంతూరొచ్చి 2018లో సాగు మొదలుపెట్టాం. ఆలోచన 2012లోనే వచ్చింది. చెల్లితో పంచుకుంటే తనూ చేయి కలిపింది. మాకున్న పొలానికి కొంత సమకూర్చుకున్నాం. సాగు పద్ధతులు, వివిధ పంటలు, రైతుల ఇబ్బందులు తెలుసుకోవడం, హార్టికల్చర్, శాస్త్రవేత్తల సలహాలతో సహజ ఎరువులతో భూమిని సారవంతం చేసుకోవడానికి ఇన్నేళ్లు పట్టింది. ఆడవాళ్లలో చిన్నవయసుకే అనారోగ్యాలు, రక్తహీనత వంటివి చూశాక దానిమ్మ పండించాలనుకున్నాం. పాతిక ఎకరాల్లో దానిమ్మ, పదెకరాల్లో జామ, బొప్పాయి, కూరగాయలు, ఆకు కూరలు వంటివి వేశాం. మాకున్న పరిచయాలతో చుట్టుపక్కల ప్రాంతాల వాళ్లే ఇంటికీ, గ్రామాల్లో అమ్మడానికీ తీసుకెళ్లేవారు మావారు ఐటీసి ఉద్యోగి. దీంతో చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోని ప్రముఖ సంస్థలూ తీసుకెళ్లేవి. అలా మొదటి ఏడాదిలోనే లాభాలు చూశాం.

**రైతుల కోసం..** పరిచయాలతో మాకు మార్కెటింగ్ సులవే! అది లేని రైతుల సంగతేంటి? అన్న ఆలోచనొచ్చింది. పీజెంట్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ప్రారంభించి.. చుట్టుపక్కల రైతులకు సేంద్రియ వ్యవసాయం, గిరాకీపై అవగాహనతోపాటు వారి పంటలను మార్కెటింగ్ కూడా చేసిపెడుతున్నాం. 200 మంది వరకూ రైతులు మాతో కలిసి నడుస్తున్నారు. సంఖ్యను 3 వేలకు చేర్చాలన్నది కల. విదేశాలకూ ఎగుమతి చేయాలి. ఆడవాళ్లకి ఉపాధి కల్పించాలన్నది మొదట్నుంచీ మా లక్ష్యం. అందుకే 'కావ్యఆగ్రో' ద్వారా పండ్ల ఉత్పత్తుల తయారీ ప్రారంభించాం. పండ్ల గుజ్జుతో జ్యూస్, జామ్, జెల్లీ తయారుచేసి విక్రయిస్తున్నాం. దీనికోసం ఆహార పదార్థాల ఉత్పత్తులు, నిల్వ, ప్యాకేజింగ్‌పై సూచనలిచ్చే ఫుడ్ టెక్నాలజీ విభాగ సలహాలు తీసుకున్నాం. ప్రత్యక్షంగా, పరోక్షంగా 130కుపైగా మందికి ఉపాధి కల్పిస్తున్నాం. గతేడాది మావ్యాపారం రూ.6 కోట్ల పైమాటే!

**సేవకీ కొంత...** సమాజసేవకీ ప్రాధాన్యమిస్తున్నాం. పేదపిల్లలను చదివించడం, వృద్ధాశ్రమాలకి ఇవ్వడం, అనారోగ్య సమస్యలకు వీలైనంత సాయం, ఐక్యాంప్‌ల నిర్వహణ.. పేద పిల్లలకు కంటి ఆపరేషన్లు వంటివి చేయిస్తున్నాం. తెల్లవారుజామున 4గం.లకే మారోజు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 1గం.కల్లా చెల్లి, నేను ప్రతి మొక్కను పరిశీలించడమేకాదు. కలుపు, ఎండిన ఆకులు, కొమ్మలు తీయించడం వంటివి చేస్తాం. మధ్యాహ్నం నుంచి కూరగాయల మొక్కలపై దృష్టిపెడతాం. పెద్దమొత్తంలోనే ప్రారంభించాలని ముందే నిర్ణయించుకున్నాం. అందుకే ఒకేదగ్గర ఉండేలా పొలం సమకూర్చుకున్నాం. దాచుకున్నది, బ్యాంకులోను కలిపి రూ.2 కోట్లు పెట్టుబడిగా పెట్టాం. చిన్నచిన్న సమస్యలు మాకు వచ్చాయి. ఇష్టమైన పనికదా.. నేర్చుకుంటూ ఒక్కోటీ దాటుకుంటూ వచ్చాం. మేం చేసిందల్లా పాతవిధానాలకి సాంకేతికతను, నిపుణుల సాయాన్నీ జోడించడమే. ఇతర రైతులతో కలిసి 2500 ఎకరాల పంటని మార్కెటింగ్ చేస్తున్నాం. నాణ్యతను పాటిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి చూపించాలనుకున్నాం. అమెరికా, ఆసియా దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నాం. ఈ ఏడాది యూరోపియన్ దేశాలకీ చేయనున్నాం. 'రైతేరాజు'అనిపించాలి. అందరికీ ఆరోగ్యమైన ఆహారం అందించాలన్నది లక్ష్యం. 42 ఏళ్ల వయసులో 'సేంద్రియ' ఆలోచన చేశా. నాకు శక్తి ఉంది. నేను చేయగలను అనుకుంటే వయసు ఎప్పుడూ అడ్డుకాదు. చేయగలననుకొని ప్రయత్నించాలంతే.. అప్పుడు ఎవరైనా సాధించగలరు. ❑

# బరువుని తగ్గించే సొరకాయ



తేలిగ్గా అరగడమే కాకుండా, వివిధ పోషకాలను అందిస్తూ.. శరీర తాపాన్ని తగ్గించడంలో సొరకాయని మించింది లేదంటారు పోషకాహార నిపుణులు. మరి ఆ ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.


- సొరకాయలో క్యాలరీలు చాలా తక్కువ. వంద గ్రాముల కాయ నుంచి శరీరానికి అందేవి 15 క్యాలరీలే. నీరు 96 శాతం ఉంటుంది. వీటిల్లో జీర్ణశక్తికి సహకరించే పీచు పుష్కలంటా దొరుకుతుంది. ఇది అతిగా తినే అలవాటుని తగ్గిస్తుంది. శరీర బరువుని అదుపులో ఉంచుతుంది.
- శరీరంలోఇన నీరు చెమట రూపంలో బయటకు పోతే, నీటి నిల్వలు తగ్గి నిస్సత్తువ ఆవరిస్తుంది. ఈ పరిస్థితి తలెత్తకూడదంటే.. సొరకాయని తరచూ తింటే మేలు. ఇది అతి దాహం తగ్గిస్తుంది.
- శరీరానికి హాని చేసే కొవ్వు ఇందులో ఉండదు. వ్యాధి నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, రైబోఫ్లేవిన్, జింక్ థయమిన్, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.
- ఇనుముతో పాటు ఆనపకాయలో ఉండే విటమిన్ బి, సిలు వ్యాధి నిరోధక శక్తిని పెంచితే దీనిలోని పొటాషియం బిపి పెరగ కుండా కాపాడు తుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు దీనిని ఆహారంగా తీసుకుంటే మేలు. కొద్ది మొత్తంలో లభించే సూక్ష్మ పోషక ఖనిజాలు గుండెజబ్బులు రాకుండా చూస్తాయి. ❑

## చెలి చిట్కా



జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది.

# ఆన్‌లైన్ షాపింగ్‌తో జాగ్రత్త



పండగ, వేళల్లో కళ్లు చెదిరే ఆఫర్లు మరి అవి సురక్షితమేనా?

- ఇప్పుడు ఆన్‌లైన్‌లో వ్యాపారం చేస్తున్న వారెందరో! అయితే అవన్నీ సురక్షితమైనవే అని చెప్పలేం. కాబట్టి సరిచయమున్న, నమ్మకమైన వాటిల్లోనే కొనుగోళ్లు చేపట్టండి. కొత్తదానన్ని ప్రయత్నించినా.. అవసరమైన దానికంటే ఎక్కువ సమాచారం ఇవ్వకండి. పర్సనలైజ్‌డ్ ఎక్స్‌పరియన్స్ పేరుతో లింగం, వయసు, పుట్టినరోజు వంటివి అడగడం సహజమే! దానికి తోడు ఆధార్ బ్యాంక్ అకౌంట్ సేవ్ చేయడం లాంటివి అడుగుతోంటే ఆలోచించాల్సిందే !
- పాస్‌వర్డ్‌లను సాధారణంగానే మరిచిపోతుంటాం. అందుకే చాలామంది అన్నింటికీ ఒకే పాస్‌వర్డ్ పెడుతుంటారు. అదే తప్పంటారు నిపుణులు తరచూ ఉపయోగించే ఆన్‌లైన్ షాపింగ్ సైట్లకూను ఒక్కొదానికి ఒక్కో పాస్‌వర్డ్ తప్పనిసరి అంటున్నారు. అలాగని తేలికైన వాటిని ఎంచుకోవద్దట. అక్షరాలు, నంబర్లు ప్రత్యేక గుర్తులతో కూడి ఉండేలా చూసుకోవాలి.
- తగ్గింపు.. సంస్థలు వినియోగదారులను ఆకర్షించే మంత్రం. ధర తగ్గుతోంది కాబట్టి, మనమూ తీసుకోవడానికి ఆసక్తి చూపుతాం. కానీ ఎంతవరకూ? నలభై, యాభై వేల రూపాయలది రూ.4-5 వేలకు వస్తుందంటే నమ్మశక్యమేనా! అలాంటివాటిని నమ్మకపోవడమే మంచిది. లేకుంటే డబ్బులు కోల్పోవడమో, పాడైపోయిన లేదా తక్కువ నాణ్యతవి అందుకోవడమో జరుగుతుంది. ఏదైనా మనకు నష్టమే.
- పండగలు, వేడుకల్లో స్నేహితుకలు గిఫ్ట్ ఇవ్వాలనుంటాం. ఏం తీసుకోవాలో తెలియనప్పుడు గిఫ్ట్‌కార్డులను ఇవ్వడం ఇప్పుడు సాధారణమైంది. నమ్మకమైన సంస్థదే తీసుకోండి. వీటికీ కొన్ని నిబంధన లుంటాయి. వాటన్నిం టినీ జాగ్రత్తగా గమనించాకే తీసుకుంటే అవతలి వారికి ప్రయోజనకరం. ❑

# రొయ్యల కిచిడీ



**కావలసినవి :** శుభ్రం చేసిన రొయ్యలు, కారం, ఉప్పు పట్టించిన రొయ్యలు - కప్పు, పసుపు - అరచెంచా, సాంబార్‌పొడి - చెంచా, పచ్చిమిర్చి తరుగు - చెంచా, అల్లం వెల్లుల్లి పేస్టు - చెంచా, ఉప్పు - తగినంత, కరివేపాకు రెబ్బలు - రెండు, టమాటో, బంగాళాదుంప- ఒక్కోటి చొప్పున, కొబ్బరి తురుము - రెండు చెంచాలు, ఉల్లిపాయలు - రెండు బియ్యం -రెండు కప్పులు, నానబెట్టిన పెసరపప్పు -టేబుల్ స్పూను, మినపప్పు-టేబుల్‌స్పూను (నానబెట్టుకోవాలి), నెయ్యి - రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం :** కుక్కర్‌ని పొయ్యిమీద పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగాక ఉల్లిపాయముక్కలు వేయించాలి. అవి వేగాక పచ్చిమిర్చి గరుగూ, అల్లం వెల్లుల్లి ముద్ద, టొమాటో ముక్కలూ, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరితురుమూ, బంగాళాదుంప ముక్కలూ, రొయ్యలు వేయాలి. రొయ్యలు కొద్దిగా వేగాయనుకున్నాక కడిగిన బియ్యం, పెసరపప్పు, మినపప్పు, తగినంత ఉప్పు, పసుపూ, సాంబార్‌పొడి, నాలుగున్నర కప్పుల నీళ్లుపోసి మూత పెట్టేయాలి. మూడు కూతలు వచ్చాక దింపేస్తే చాలు. ❑

# చిన్నారులకు వినయం నేర్పాలి..



చిన్నారులకు కావలసినవన్నీ సమకూర్చడంతో మన బాధ్యత తీరిపోదు. వాళ్ల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడం చాలా అవసరం. వాళ్ల నిజాయతీ అలవరచుకోవడం ఎంత ముఖ్యమో వినయంగా ఉండటమూ అంతే అవసరం. 'నాకిది కావాల్సిందే' అని రుబాబుగా అడిగితే ఇవ్వాలను కున్నది కూడా ఇవ్వాలనిపించదు. పద్ధతిగా ఒద్దికగా అడిగితే సాధ్యం కానిది కూడా కష్టపడి తెచ్చివ్వాలనిపిస్తుంది. ఈ వినయం, విధేయత చిన్నతనంలోనే నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉంది.

- అహం కారం, గర్వం ఎంత హాని చేస్తాయో కథల రూపంలో చెప్పాలి. సున్నితంగా మాట్లాడితేనే అభిమానం, ఆదరణ దొరుకుతాయి. కటువుగా మాట్లాడితే ఆత్మీయత దొరకదు, ఒంటరితనంతో బాధ పడాల్సి వస్తుందని అర్థమయ్యేలా చెప్పండి.
- పెద్దల్ని గౌరవించే పద్ధతులు చిన్నప్పుడే అలవాటు చేయాలి. లేదంటే భవిష్యత్తులో అనర్థాలు తప్పవని, అందరూ దూరం పెడతారని ఉదాహరణలతో వివరించండి.
- వయసుకు విజ్ఞానానికి మర్యాద ఇవ్వాలంటూ పెద్దలు ఆచరించి చూపితే పిల్లలూ అనుసరిస్తారు.
- అందరితోనూ సౌమ్యంగా మాట్లాడాలని, ముఖ్యంగా పెద్దలను గౌరవించాలని, ఒద్దికగా ఉంటూ వాళ్ల అనుభవసారం నుంచి పాఠాలు నేర్చుకోవాలని తెలియజెప్పాలి. మర్యాద మన్ననలతో దేన్నయినా సాధించవచ్చని వివరించండి.
- అహంకారం కారణంగా పరాభవం చెందిన సంఘటనలూ సన్నివేశాలను సందర్భోచితంగా చెబుతుంటే పిల్లలు ప్రభావితమవుతారు. పెద్దలను గౌరవించడం, తోటి వారి పట్ల సాను భూతి చూపడం వంటివి నేర్చు కుంటారు. ❑

# కృష్ణుడి తప్పటడుగులు..



అప్పుడప్పుడే అడుగులు వేయటం మొదలుపెట్టిన కృష్ణుడు మధ్యలో కిందపడతాడు. శరీరమంతా దుమ్ము కట్టుకుపోయి బూది పూతలా, ఉంగరాల జుట్టుని పైకి దువ్వి ముత్యాలహారంతో వేసిన ముడి చంద్రవంకలా ఉందట. నుదుట నిలువుగా పెట్టిన ఎర్రటి తిలకం ఫాలనేత్రంలా, రత్నాలహారంలో నాయకమణిలా ఉన్న నీలమణి శివుడి కంఠానున్న నల్లటి మచ్చలా, మెడలోని ముత్యాలహారాలు సర్పహారాల్లా అనిపించి బాలకృష్ణుడు శివుడేమో అనిపించాడట. పాలు తాగటానికి పేచీ పెడుతున్న కృష్ణుడితో 'పాలు తాగితే జుట్టు బాగా పెరుగుతుంది' అంది యశోద. అంతే గబగబా పాలు తాగి తన జులపాలు తడిమి చూసుకుని ఇంకా పెరగలేదేమని బుంగమూతి పెడతాడు. ఒకసారి ఏడుస్తుంటే 'బిచ్చగాళ్లు వచ్చి తమ భిక్షాపాత్రలో వేసుకుని తీసుకెళ్లి కొడతారు' అని బెదిరించింది. యశోద. గుమ్మలోకి వచ్చిన భిక్షకులని చూసి భయపడుతున్నట్టు తల్లివైపేఉ చేశాడు బాలగోపాలుడు. కథలు చెప్పమని అడిగితే పగలు చెప్పకూడదు. రాత్రికి చెబుతాన'న్న యశోదమ్మను 'రాత్రి అంటే ఏమిటి' అనడిగాడు 'చీకటిగా ఉంటుంది, ఏమీ కనబడదు' అని వివరించిందా వెర్రితల్లి. వెంటనే కళ్లు మూసుకుని 'ఏం కనడటం లేదు, ఇప్పుడు చెప్పు' అని తర్కశాస్త్రప్రవీణుడిలా మాట్లాడితే మురిసిపోయి ముద్దుపెట్టుకుని కౌగిలించుకోటం తప్ప ఇంకేం చేయగలదామె? ఒకసారి మేనల్లుణ్ణి చూడటానికి వచ్చి కుంతీదేవికి కనపడిన మనోహర దృశ్యం.

ఆధ్యాత్మికం

# ముఖానికి 'వెండి' పూత!

బంగారం, వెండి, వంటి లోహాలతో తయారైన నగల్ని ధరించ డానికి మనం ఎంతగానో ఇష్టపడతాం. కానీ ఇవి సౌందర్య పరిరక్షణలోనూ ఉపయోగపడతాయన్న విషయం మీకు తెలుసా?

వీటిలో ముఖ్యంగా వెండి ముఖవర్చస్సును ఇనుమడించడంలో కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. అయినా ఇది ఖరీదైన లోహం కదా.. అని మీరు అనుకోవచ్చు. కానీ సిల్వర్ లీవ్స్/పీసెస్' రూపంలో ప్రస్తుతం ఇవి అందుబాటు ధరల్లోనే లభిస్తున్నాయి. మరి, ఇంతకీ ముఖానికి వెండి పూత ఎలా వేసుకోవాలి. దాని వల్ల కలిగే ప్రయోజనా లేంటి? తెలుసుకోవా లంటే ఇది చది వేయండి.

**నిమిషాల్లో మెరిసి పోతా రు...** సౌందర్య పరిరక్షణలో భాగంగా.. ప్రస్తుతం వెండి లీవ్స్ (సన్నటి ఉల్లి పొర మాదిరిగా) రూపంలో మార్కెట్లో దొరుకుతోంది. వీటిలో హెర్బల్ ఎక్స్‌ట్రాక్ట్స్ కలిపినవి కూడా దొరుకు తున్నాయి. అన్నీ సహజ సిద్ధమైన పదార్థాలే కాబట్టి ఎలాంటి దుష్ప్రభావాలూ ఉండవని, పైగా ఇవి అన్ని చర్మ తత్వాల వారికీ సరిపోతాయం టున్నారు నిపుణులు. ముందుగా ముఖాన్ని నీళ్లతో శుభ్రం చేసుకొని పొడిఆ తుడుచుకోవాలి. ఆపై కలబంద గుజ్జును ముఖంపై రుద్దుకొని.. ఆపై సిల్వర్ లీవ్స్ని నెమ్మదిగా అతికించుకోవాలి. నేరు చేత్తో అయితే ఇవి చేతికి అంటుకు పోతాయి. కాబట్టి వీటిని పేపర్ లోకి తీసుకొని ముఖంపై పరచు కువాలి. పావుగంట తర్వాత గుండ్రంగా రుద్దే కొద్దీ. ఇవి చర్మంలోకి ఇంకి పోతాయి. తద్వారా ముఖంపై తక్షణ మెరుపును మనం గమనించచ్చు. అలాగే ఏదైనా అత్యవసరంగా పార్టీ/ఫంక్షన్లకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఇలాంటి సిల్వర్ ఫేసియల్‌తో నిమిషాల్లోనే మెరిసిపోవచ్చు.



**మొటిమలు మాయం..** సిల్వర్ షేషియరల్‌తో తక్షణ మెరుపే కాదు.. ఇతర సౌందర్య ప్రయోజనాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.

**అవేంటంటే..** 1. హానికారక బ్యాక్టీరియా చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. తద్వారా చర్మంపై దద్దుర్లు, ర్యాషెస్, దురదర.. వంటివి వస్తుంటాయి. ఈ సమస్యల నుంచి విముక్తి పొందాలంటే సిల్వర్ షేషియల్ చక్కటి మార్గం. ఇందులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలే ఇందుకు కారణం.వెండిలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మ కణాల్ని దెబ్బతీసే ఫ్రీరాడికల్స్‌ని తొలగిస్తాయి. తద్వారా ముఖంపై ముడతలు, గీతలు మచ్చలు.. వంటివి తొలగిపోయి చర్మం కాంతివంతంగ మారుతుంది.

3. ముఖంపై వాపును, అలర్జీని తగ్గించడంలో ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు సహకరిస్తాయని వివిధ పరిశోధనల్లో నిరూపిత మైంది.

4. ఈ సిల్వర్ ఫేషియల్ చర్మంలోని పిహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేసి.. చర్మాన్ని తేమగా మార్చుతుంది. తద్వారా ముఖం మృదువుగా, ప్రకాశవంతంగా మారుతుంది. ఈ సిల్వర్ లీవ్స్ అన్ని చర్మతత్వాల వారికి సరిపడతాయని నిపుణులు తెలిపారు. ❑

## ఎమర్జింగ్ ఆసియాకప్‌లో

# భారత్ మహిళాజట్టు టాప్

### 34 పరుగులకే హాంకాంగ్ జట్టును ఓడించిన ఉమన్ ఇండియా




**మాంగ్‌కాక్(హాంకాంగ్):** మహిళల టి20 ఎమర్జింగ్ ఆసియాకప్‌లో ఇండియా ఏజట్టు అద్భుతప్రదర్శన చూపించింది. మాంగ్‌కాక్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ప్రత్యర్థిని 34 పరుగులకే ఆలౌట్‌చేసారు భారత అమ్మాయిలు. 88 బంతులు మిగిలి ఉండగానే విజయం అందుకున్నారు. ఈ విజయంతో భారత్ ఎ ఖాతాలో రెండు పాయింట్లుచేరాయి. మిషన్‌రోడ్‌గ్రౌండ్ వేదికగా జరిగిన ఈమ్యాచ్‌లో హాంకాంగ్‌పై టాస్ గెలిచిన ఇండియా ఎకెప్టెన్ శ్వేతా షెరావత్ బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లు సత్తా చాటడంతో హాంకాంగ్‌ను 14 ఓవర్లలో 34 పరుగులకే ఆలౌట్ అయింది. బౌలర్ శ్రేయాంక పాటిల్‌మూడు ఓవర్లలో రెండుపరుగులుమాత్రమే ఇచ్చి ఐదు వికెట్లుతీసింది. మన్నత్ కశ్యప్, పార్శవి చోప్రా, తలో రెండు వికెట్లు తీయగా టిటాన్ సంధూ ఒక వికెట్‌తీసింది. స్వల్పలక్ష్యఛేదనలో ఇండియా ఏజట్టు కెప్టెన్ స్వేతా షెరావత్ వికెట్ నష్టపోయింది. రెండో ఓవర్లో శ్వేత ఔట్‌కాగా ఆమెస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన తెలుగమ్మాయి గొంగడి త్రిష మరో ఓపెనర్ యూఛెత్రీతో కలిసి జట్టుకు విజయం సాధించిపెట్టింది. వుమన్స్ టి20 ఎమర్జింగ్ ఆసియాకప్ నిర్వహిస్తుండటం ఇదే తొలిసారి. ఎనిమిది జట్లు ఈటోర్నీలో పాల్గొంటుండగా రెండుగ్రూపులుగా విడదీశారు. అసోసియేట్ దేశాలయిన హాంకాంగ్, యుఎఇ, మలేసియా, నేపాల్‌జట్లతో తలపడేందుకు వన్డే హోదా ఉన్న భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లు తమ ఏజట్లను ఈటోర్నీకి పంపించాయి. భారత్ ఏజట్టుతోపాటు పాకిసాథన్, నేపాల్, హాంకాంగ్‌జట్లు ఏగ్రూపులో ఉన్నాయి. శ్వేతా షెరావత్ అండర్ 19 మహిళ టి20 ప్రపంచకప్‌లో వైస్‌కెప్టెన్‌గా వ్యవహారించిందిజ.మంచి ప్లేయర్ అయిన శ్వేత డబ్ల్యుపిఎల్ 2023లో యూపివార్యర్స్ తరపున ఆడింది. చకానీ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోయింది. కర్ణాటకకు చెందిన శ్రేయాంక పాటిల్ డబ్ల్యుపిఎల్‌లో ఆర్సీబీ తరపున ఆడింది. డబ్ల్యుపిఎల్‌లో బ్యాటింగ్‌లోమెరుపులు మెరిపించిన 20 ఏళ్ల శ్రేయాంక గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లుతీసింది.

# స్కూల్‌మేట్‌ను పెళ్లాడుతున్న తుషార్‌పాండే



**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్ బౌలర్ తుషార్‌దేశ్‌పాండే తన బాల్యస్నేహితురాలు సభా గడ్డమ్వార్‌ను పెళ్లాడుతున్నాడు. ముంబయిలో ఇటీవలే వారి నిశ్చితార్థం జరిగింది. నా స్కూల్‌క్రష్‌నుంచి ఫియాన్సీగా తనకు ప్రమోషన్‌వచ్చింది అని తనకు ఎంగేజ్‌మెంట్ అయిన అంశాన్ని పాండే సోషల్‌మీడియాలో వెల్లడించాడు. నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలను కూడా షేర్‌చేసాడు. ఇటీవలే ఇంటివాడయిన రుతురాజ్‌గైక్వాడ్ దీనిపై స్పందిస్తూ వెల్‌కమ్ టుది క్లబ్ అంటూ తన సహచరుడు తుషార్‌కు స్వాగతం పలికాడు. తుషార్ ముంబయిజట్టులోని సహచరులైన సూర్యకుమార్‌యాదవ్, సిమ్రాన్‌జిత్‌సింగ్ కాబోయే జంటలకు అభినందనలు తెలిపారు. ముంబయి తరపున ఐపిఎల్‌లో సిఎస్కేతరపున తుషార్‌తో కలిసి ఆడుతున్న శివమ్‌దూబే ఎంగేజ్‌మెంట్‌కు హాజరయ్యాడు. గతసీజన్‌లో సిస్కేతరపున రెండుమ్యాచ్‌లు మాత్రమే ఆడిన దేశ్‌పాండే 2023 ఐపిఎల్ సీజన్‌లో ఆకట్టుకునే ప్రదర్శనచేసాడు. ఈ సీజన్ ఆరంభంలో ఎక్కువ పరుగులు ఇచ్చుకున్నప్పటికీ తర్వాత తనను తాను మెరుగుపరుచుకున్నాడు. మొత్తం 21 వికెట్లు తీసాడు. ఈ ఈసీజన్‌లో చెన్నై తరపున ఎక్కువవికెట్లు తసీఇంది తుషార్‌దేశ్‌పాండేనేకావడం విశేషం. తుషార్, దీపక్‌చాహర్, మథీష పతిరణతోకూడిన చెన్నై సూపర్‌కింగ్స్ బౌలింగ్ విభాగం ధోనీసేన ఐదో టైటిల్‌సాధించడంలో కీలకపాత్రపోషించింది.



## ఫుట్‌బాల్‌గ్రౌండ్‌లో సునీల్‌ఛేత్రి

# స్పెషల్ కామెడీ!

**వనౌతు:** టీమిండియా ఫుట్‌బాల్‌జట్టుకెప్టెన్ సునీల్ ఛెత్రీ తండ్రి కాబోతున్నాడు. ఈ అంశాన్ని తానేస్వయంగా వనౌతులో మ్యాచ్ సందర్భంగా ఆతడు తన సైగలతో అద్భుత రీతిలో వెల్లడించాడు. వనౌతు జట్టుతో మ్యాచ్‌లో 81వ నిమిషంలో ఛెత్రీ గోల్‌చేయగా భారత్ 1:0తేడాతో గెలిచింది. దీనితో ఇంటర్‌కాంటినెంటల్ కప్ 2023లో భారత్ ఫైనల్‌చేరింది. 135వఅంతర్జాతీయ మ్యాచ్‌లో ఛెత్రీచేసిన గోల్ ఆతడికి స్పెషల్‌అని చెప్పాలి. గోల్‌చేయగానే సంబరాలుచేసుకున్న ఛెత్రీ బంతిని తన షర్ట్‌లోపల పెట్టుకుని స్టేడియంలో ఉనన తన భార్య సోనమ్‌వైపుచూసి చేతులు చాపాడు. దీనితో తనభార్య గర్భవతి అని చెప్పకనే చెప్పాడు. ఛెత్రీ చేష్టలకు ఆతనిభార్య చప్పట్లతో అభినందించింది. సరిగ్గా 18 ఏళ్లక్రితం ఇదేరోజు ఛెత్రీ పాకిస్థాన్‌తో తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. నాభార్య తనుప్రెగ్నెంట్ అని ఇలా చెప్పాలనుకుంది. తనకోసం మా బిడ్డకోసం తండ్రికాబోతున్నానని ప్రకటించడానికి ఆనందాన్ని అందరితోపంచుకోడానికి నాకు ఇదే మంచి వేదిక అనిపించింది అందుకే ఇలాచేసా అని ఛెత్రీ చిరునవ్వులు చిందించాడు.

# బీజింగ్ ఎయిర్‌పోర్టులో మెస్సీకి ఇన్‌సల్ట్!

**బీజింగ్:** అర్జెంటీనా ఫుట్‌బాల్‌స్టార్ లియోనల్ మెస్సీకి చైనాలో చేదు అనుభవం ఎదురయింది. పాస్‌పోర్టు పరంగాజరిగిన చిన్న పొరపాటుకారణంగా బీజింగ్ ఎయిర్‌పోర్టులో పోలీసులు మెస్సీని అడ్డుకోవడం ఆందోళన కలిగించింది. బీజింగ్ వేదికగా ఆస్ట్రేలియాతో అర్జెంటీనా అంతర్జాతీయ ఫ్రెండ్లీమ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కోసం జూన్ 10న మెస్సీ చైనాలోని బీజింగ్ ఎయిర్‌పోర్టులో దిగాడు. పాస్‌పోర్టు చెక్‌చేసిన పోలీసులు మెస్సీని అడ్డుకున్నారు. మెస్సీకి చైనా వీసాలేదని ఆప్లైకూడా చేయలేదని వివరించారు. తనదగ్గరునన స్పానిష్ అర్జెంటీనా పాస్‌పోర్టును అందచేసిన మెస్సీ తైవాన్‌లాగే చైనాలో కూడా తనకు ఫ్రీ ఎంట్రీఉంటుందని భావించినట్లుతెలిపాడు. కానీ చైనాలోకి రావాలంటే వీసా ఉండాల్సిందేనని వెంటనే దర ఖాస్తుచేయాలని, తైవాన్‌రూల్‌వర్తించదని పోలీసులుతెలిపారు.అయితే అధికారులు చొరవతీసుకుని అప్పటికప్పుడు అత్యవసరవీసాకింద అందించి సమస్యను పరిష్కరించారు. పోలీసులకు మెస్సీ కృతజ్ఞతలు తెలిపి అక్కడినుంచి కదిలాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# టీమిండియాకు నెలరోజులు హ్యాపీడేస్!



**న్యూఢిల్లీ:** తీరికలేని షెడ్యూలుతో బిజీబిజీగా గడిపిన టీమిండియా ఆటగాళ్లకు బిసిసిఐ నెలరోజులపాటు శెలవులు ఇచ్చింది. డబ్ల్యుటిసి ఫైనల్ ఓటమినుంచి తేరుకునేందుకు భారత్‌క్రికెట్‌కు సుదీర్ఘ విరామం ఇచ్చింది. మధ్యలో ఆఫ్ఘనిస్థాన్‌తో వన్డేసిరీస్ ఆడాల్సి ఉన్నా వాయిదా వేసింది. వెస్టిండీస్‌పర్యటనతోనే భారత ఆటగాళ్లు మళ్లీ మైదానంలోకి వస్తారు. ఈపర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ ప్రకటించింది. జులై 12నుంచి ఆగస్టు 13వరకూ ఈపర్యటన ఉంది. ముందుగా రెండు టెస్ట్‌సిరీస్‌లు 12-16 తేదీల్లో డొమినిక్ వేదికగా తొలిటెస్ట్ జులై 20-24మధ్య ట్రినిడాడ్‌వేదికగా రెండోటెస్ట్ జరుగుతుంది. ఇక మూడు వన్డేలసిరీస్ జులై 27న ప్రారంభం అయి ఆగస్టు 13న ముగుస్తాయి. తొలివన్డే 27, రెండోవన్డే 29, మూడో వన్డే ఆగస్టు 1న జరుగుతుంది. ఐదు టి20ల సిరీస్ ఆగస్టు నాలుగు, ఆరు, ఎనిమిది, 12, పదమూడు తేదీల్లో నిర్వహిస్తారు. వన్డే, టెస్ట్‌సిరీస్ రోహిత్‌శర్మ కెప్టెన్సీలో ఆడుతుంటే టి20 సిరీస్‌ను హార్దిక్‌పాండ్యా కెప్టెన్సీలో యంగ్ టీమ్ ఆడుతుంది. ఇక నెలరోజుల విరామాన్ని భారత ఆటగాళ్లు ఆస్వాదించనున్నారు. తమ కుటుంబసభ్యులతోకలిసి వెకేషన్స్‌కు విదేశాలకు వెళుతున్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు విరాట్‌కోహ్లీ ఇతర ఆటగాళ్లు కుటుంబంతో గడిపేందుకు సిద్ధం అవుతున్నారు.

# చెన్నై ఫ్యాన్స్ కోసం గైక్వాడ్ కపుల్ ఇన్‌స్టాపోస్ట్!



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ క్రికెటర్ యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ పదిరోజుల కిందటే వివాహ బంధంలోకి ప్రవేశించాడు. ఐపిఎల్ 2023సీజన్ విజేతగా నిలిచిన సిఎస్‌కే జట్టులో కీలకంగా వ్యవహారించిన రుతురాజ్ ఈనెల 3న తన ప్రేయసి ఉత్కర్ష పవార్‌ను పెళ్లిచేసకున్నాడు. ఈక్రమంలో సిఎస్కే అభిమానులకోసం రుతురాజ్ దంపతులు తీసుకున్న నిర్ణయంపై సోషల్‌మీడియాలోప్రశంసలు వచ్చాయి. ఉత్కర్షం నా జీవితంలోకి అడుగుపెట్టింది. మళ్లీ కొత్తజీవితంప్రారంభం అయింది. నాలైఫ్‌లో ఇదే అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఈక్రమంలో ఉత్కర్ష ఓ నిర్ణయం తీసుకుంది. నా జీవితంలో కీలకంగా మారిన చెన్నైనగరం. సిఎస్కే అభిమానులకోసం మహారాష్ట్ర సాంప్రదాయంలో జరిగిన వేడుకలను చెన్నై ప్రజలకు దక్షిణాది సంస్కృతికి అంకితంచేయాలనినిర్ణయించుకుంది. నిజంగానే ఇది ఎంతోప్రత్యేకం. ఐలవ్‌యు ఉత్కర్ష అని శుభకార్యానికి సంబంధించిన ఫోటోలతోపాటు క్యాప్షన్‌జోడించి తన ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. రుతురాజ్‌షేర్‌చేసిన పోస్టుకు స్వల్పవ్యవధిలోనే 13 లక్షలకుపైగా లైక్స్ వచ్చాయి. ఉత్కర్ష పవార్‌కూడా మహారాష్ట్ర తరపున క్రికెట్ ఆడింది. అయితే ఉన్నత చదువులకోసం క్రికెట్‌కు విరామంతీసుకుంది. ఇక రుతురాజ్ గైక్వాడ్ నిలకడగా ఆడుతూ చెన్నై విజయాల్లో కీలకపాత్రపోషించాడు. ఈ సీజన్లఓ 16 మ్యాచ్‌ల్లో 590 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు అర్ధశతకాలున్నాయి. గుజరాత్‌పై తొలి లీగ్‌మ్యాచ్‌లోనే 92 పరుగులుచేసి చెలరేగాడు.

## వాణిజ్యం


# రూ.లక్షకు పెరిగిన ఎంఆర్‌ఎఫ్ షేరు

**ముంబై, జూన్ 13:** భారత్‌స్టాక్‌మార్కెట్ చరిత్రలో ఎంఆర్‌ఎఫ్ ఓ అరుదైన రికార్డును నమోదు చేసింది. ఎంఆర్‌ఎఫ్ షేరు ధర లక్ష రూపాయలను మంగళవారం తాకింది. బిఎస్‌ఇలో 1,00,300ను తాకిన ఈ షేరు ప్రస్తుతం రూ.99999వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు యేడాది కనిష్ఠ ధర రూ.65,900లుగా ఉంది. ఒక్క షేరు రూ.లక్షలకు చేరిన మరో ఘనత భారత్ స్టాక్ మార్కెట్ చరిత్రలో లేదు. నిజానికి ఈ యేడాది మే నెలలోనే ఎంఆర్‌ఎఫ్ షేరు ధర రూ.లక్షకు సమీపానికి చేరుకుంది. రూ.లక్షను నమోదుచేస్తుందని అంతా అనుకున్నారు. కానీ అక్కడ లాభాల స్వీకరణ ఎదురు కావడంతో అమ్మకాల ఒత్తిడికి షేరు ధర పడిపోయింది.



ఎంఆర్‌ఎఫ్ తర్వాత మన దేశంలో అధిక ధర వద్ద ట్రేడయ్యే మరో షేరు హానీవెల్ ఆటోమేషన్. ఇది ప్రస్తుతం రూ.41,152 వద్ద ట్రేడవుతోంది. అలాగే పేజ్ ఇండస్ట్రీస్, శ్రీ సిమెంట్, 3ఎం ఇండియా, అబాట్‌ఇండియా, నెస్లేఇండియా, బాష్ షేర్ల ధరలు కూడా అధిక స్థాయిలోనే ఉన్నాయి. ఎంఆర్‌ఎఫ్ జారీ మూలధనం చాలా చిన్నది. మొత్తం ప్రమోటర్లు, ప్రజల వద్దనున్న షేర్లు 42,41,143. వీటిలో 30,60,312 షేర్లు పబ్లిక్ షేర్‌హోల్డర్ల చేతిలో ఉన్నాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల వాటా రూ.12.73 శాతం. 11,80,831 షేర్లు ప్రమోటర్ల అధీనంలో ఉన్నాయి. ఎంఆర్‌ఎఫ్ టైర్ల పరిశ్రమలో దిగ్గజ కంపెనీ కావడం, భారీ అమ్మకాలు, లాభాలతో షేరు వారి ఆర్జన అధికంగా ఉంది. అందుకే షేరు ధర రూ.లక్షకు చేరుకుంది. సాధారణంగా షేరు ధర తక్కువలో ఉంటే చిన్న ఇన్వెస్టర్లు కూడా కొనుగోలుకు ముందుకు వస్తారు. దాంతో ట్రేడింగ్ పరిమాణం పెరుగుతోంది. ఫ్లోటింగ్ లిక్విడిటీ మెరుగ్గా ఉంటుంది. అందుకే చాలా కంపెనీలు షేరు ధర పెరిగే క్రమంలో ముఖ విలువను విభజిస్తుంటాయి. బోనస్ ప్రకటిస్తుంటాయి. దాంతో షేరు ధర తగ్గుతుంటుంది. కానీ ఎంఆర్‌ఎఫ్ అలాంటివి ఎప్పుడూ చేయలేదు. అందుకే షేరు ధర కొండెక్కిందని చెప్పుకోవాలి. అంత ధర ఉన్నా ఒక్కో షేరు పిఇ 55గానే ఉండడం విశేషం. 2022-23కిగానూ కంపెనీ మే 3న రూ.169 తుది డివిడెండ్‌ను ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.3 చొప్పున రెండు సార్లు మధ్యంతర డివిడెండ్‌ను ఇచ్చింది. మొత్తంగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.175 డివిడెండ్‌ను ఇన్వెస్టర్లకు అందచేసింది. మార్చితోముగిసిన త్రైమాసికంలో కంపెనీలాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.410.7 కోట్లుగా నమోదైంది. ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.5,725.4 కోట్లకు చేరింది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఎంఆర్‌ఎఫ్ మొత్తం 42,41,143 షేర్లను జారీచేసింది.

# 40% పెరిగిన విమాన ఛార్జీలు..



**న్యూఢిల్లీ, జూన్ 13:** విమానయానం ఎంతో పురోగతి సాధిస్తున్నప్పటికీ కొన్ని బిజీ రూట్లలో ప్రయాణించాలంటే మాత్రం టిక్కెట్ ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా దేశీయ ప్రయాణం మరింత ఖరీదు వ్యవహారంగా మారింది. ఈ క్రమంలో ఢిల్లీ నుంచి ముంబై ప్రయాణించాలంటే ఒక రోజు ముందు టిక్కెట్ బుక్ చేసుకున్నా, సుమారు రూ.14వేలు అవుతోంది. ఇది ప్రపంచంలో అతి బిజీ నగరాల మధ్య టిక్కెట్ ధరల్లో రెండో అత్యధికం కావడం విశేషం. వివిధ దేశాల్లో దేశీయ విమాన టిక్కెట్లకు సంబంధించి ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ ఓ అధ్యయనం జరిపింది. ఇందులో విమాన టిక్కెట్ ధరలు భారత్‌లోనే అత్యధికంగా 41శాతం పెరిగినట్లు తేలింది. తర్వాతి స్థానాల్లో యుఎఇ 34శాతం, సింగపూర్ 30శాతం, ఆస్ట్రేలియా 23శాతంగా ఉన్నాయి. భారత్‌తో సహా ఇండో నేషియా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, జపాన్‌లోనూ ఈ యేడాది త్రైమాసికంలో ఇదే విధమైన ధరలు ఉన్నట్లు తాజా నివేదిక పేర్కొంది. అత్యంత బిజీగా ఉండే రూట్లైన సావో పాలో-రి యోడి జనీరో మధ్య అత్యధికంగా రూ.26,800, లండన్-ఈడెన్‌బర్గ్‌కు రూ.6,800, లాస్‌ఏంజెల్స్-లాస్ వెగాస్ మధ్య ప్రయాణ టిక్కెట్ ధర రూ.5,500మాత్రమేనని తాజా నివేదిక వెల్లడించింది. కానీ ఢిల్లీ-ముంబై మధ్య ప్రయాణ టిక్కెట్ ధర మాత్రం రూ.14వేలుగా ఉంటోందని, ఇది అత్యంత ఖరీదైన వాటిల్లో ఒకటని పేర్కొంది. ఇలా విమాన టిక్కెట్ ధరలు భారీగా పెరగడానికి ఇంధన ధరలు, ద్రవ్యోల్బణమే కారణమని నివేదికలో పేర్కొంది. కొంతకాలంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ రంగానికి అధిక టిక్కెట్ ధరలు ముప్పుగా మారాయని తాజా నివేదిక అభిప్రాయపడింది. అయితే ఇలా గణనీయంగా పెరుగుతోన్న విమాన టిక్కెట్ ధరలపై ఇటీవల భారత పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా స్పందించారు.

# టిసిఎస్ మహిళా ఉద్యోగుల మూకుమ్మడి రాజీనామా



**ముంబై, జూన్ 13:** దేశంలో పేర్కొందిన ఐటి సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తాజాగా ఓ కొత్త సమస్యను ఎదుర్కొంటోంది. సంస్థలోని మహిళా ఉద్యోగులు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తుండడం ఉన్నతస్థాయిలోని అధికారులను కలవరపెడుతోంది. గతంలో రాజీనామా చేసి వెళ్లిపోయే మహిళా ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండేదని, తాజాగా ఈ సంఖ్య పెరిగిపోయిందని టిసిఎస్ వర్గాలు వెల్లడించాయి. మిగతా కారనాలు కూడా ఉన్నప్పటికీ ప్రధాన కారణం మాత్రం వర్క్ ఫ్రం హోం ఎత్తేయాలన్న నిర్ణయమేనని ఉద్యోగులు అంటున్నారు. కరోనా కాలంలో అమలు చేసిన వర్క్ ఫ్రం హోం సౌకర్యంతో కాస్త వెసులుబాటు దొరుకుతోందని, మళ్లీ ఆఫీసులకు రమ్మనడంతో ఆ వెసులుబాటును వదులుకోలేక రాజీనామాలకు సిద్ధపడుతున్నారని చెబుతున్నారు. పురుషులతో పాటు మహిళలకూ సమానంగా అవకాశాలు ఉంటాయని, వివక్ష ఉండదని టిసిఎస్ సంస్థపై ఉద్యోగుల అభిప్రాయం. టిసిఎస్‌లో మొత్తంగా ఆరు లక్షల పైచిలుకు ఉద్యోగులు ఉండగా, అందులో 35శాతం మంది మహిళలే. అంతేకాకుండా టాప్ పొజిషన్లలోనూ మహిళలకు కంపెనీ తగిన ప్రాధాన్యం కల్పిస్తోంది. నాలుగింట మూడొంతుల మంది మహిళలు ఉన్నతస్థానాల్లో ఉన్నారు. కరోనా ముందు వరకు సంస్థలోని మహిళా ఉద్యోగులు రాజీనామా చేసేందుకు ఇష్టపడేవారు కాదని, ఇటీవల మాత్రం ఒకరిని మరొకరు అన్నట్లుగా రాజీనామాలు చేస్తున్నారని కంపెనీ హెచ్‌ఆర్ విభాగానికి చెందిన ఉద్యోగులు చెబుతున్నారు. కరోనా లాక్‌డౌన్ తర్వాత ఐటి కంపెనీలు చాలా వరకు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పనిచేయాల్సిందిగా కోరాయి. ఆ మేరకు ఉద్యోగులు ఏర్పాట్లు చేసుకునేందుకు సాంకేతిక, ఆర్థిక సహకారం అందించాయి. ఈ వెసులుబాటుతో ట్రాఫిక్ కష్టాలకు, హడావుడి జీవితానికి స్వస్తి పలికిన ఉద్యోగులు, ఇదే తమకు కంఫర్ట్‌గా ఉందని చెప్పారు. ఇకపై ఆఫీసుకు వెళ్లే ఆలోచనే రానీయబోమని దాదాపు 25 శాతం మంది ఉద్యోగులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కరోనా సెకండ్ వేవ్ ముగిసి పోయాక కంపెనీలు ఒక్కొక్కటిగా వర్క్ ఫ్రం హోం విధానాన్ని ఎత్తేయడం ప్రారంభించాయి. ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఆఫీసుకు వచ్చేది లేదని, అవసరమైతే ఉద్యోగమే వదులుకుంటామని తేల్చి చెప్పారు. అన్నట్లుగానే ఉద్యోగం మానేసి వర్క్ ఫ్రం హోం సదుపాయం ఉన్న కంపెనీలకు మారిపోతున్నారు. తాజాగా ఈ సెగ టిసిఎస్‌కు కూడా తగిలింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో లాభాలతో ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 418 పాయింట్లు పెరిగి 63,143.16 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 114.65 పాయింట్లు పెరిగి 18,716.15 పాయింట్ల వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.43 వద్ద నిలిచింది.

# జీ గ్రూప్ ఆ ఇద్దరిపై సెబి నిషేధం..

**ముంబై, జూన్ 13:** కంపెనీల విలీనానికి సంబంధించిన విషయంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబి కీలక నిర్ణయం తీసుకుంది. జీ యాజమాన్యం ఎస్సెల్ గ్రూప్ చీఫ్ సుభాష్ చంద్ర, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ పునీత్ గోయెంకాపై సెబి నిషేధం విధించింది. సెబి తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు వీరిద్దరూ జీకి సంబంధించిన ఏదైనా లిస్టెడ్ కంపెనీలు లేదా దాని అనుబంధ సంస్థలలో డైరెక్టర్ లేదా మరే ఇతర కీలకమైన మేనేజీరియల్ పదవులు కలిగివ ఉండరాదని మార్కెట్ రెగ్యులేటర్ ప్రకటించింది. వీరిద్దరూ నిధులను స్వాహా చేసేందుకు తమ అధికార హోదాను దుర్వినియోగం చేసినట్లు కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆరోపించింది. ప్రస్తుతం జీలో ప్రమోటర్ కుటుంబానికి కేవలం 3.99శాతం వాటా మాత్రమే ఉంది. అయినప్పటికీ జీ వ్యాపార వ్యవహారాలకు సుభాష్ చంద్ర, పునీత్ గోయెంకాలు నాయకత్వం వహిస్తున్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నప్పుడు సదరు వ్యక్తులను ఏదైనా లిస్టెడ్ కంపెనీ లేదా దాని అనుబంధ సంస్థలలో డైరెక్టర్ లేదా కెఎంపిగా కొనసాగడం ఆ కంపెనీల ప్రయోజనాలకు, ముఖ్యంగా ఇన్వెస్టర్లకు హాని కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ క్రమంలో మధ్యంతర ఉత్తర్వులు జారీచేయాల్సి వచ్చినట్లు సెబి పూర్తికాలసభ్యుడు అశ్వనీ భాటియా చెప్పారు. జీ సంస్థ ఆస్తులను, ఇతర ఎస్సెల్ గ్రూప్ లిస్టెడ్ ఎంటిటీలను తమ ఆధీనంలోని అసోసియేట్ సంస్థల ప్రయోజనాల కోసం తండ్రి కొడుకులు విరివిగా వినియోగించినట్లు సెబి ఆరోపిస్తోంది. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగు తోంది. ఈ క్రమంలో ఏప్రిల్‌లో కంపెనీ నుంచి నిధులను స్వాహా చేసినందుకు, ఇతర నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎస్‌జిఆర్‌ఎల్, దారి మాజీ ఛైర్మన్ అమిత్ గోయెంకా, ప్రమోటర్ జయనీర్ ఇన్‌ఫ్రా పవర్ అండ్ మల్టీవెంచర్స్, మరో ఐదుగురికి వ్యతిరేకంగా సెబి మధ్యంతర ఆర్డర్-కమ్-షో-కాజ్ నోటీసులు జారీచేసింది. ఇదే విషయాన్ని రుణదాతలు ఎన్‌సిఎల్‌టికి తీసుకు వెళ్లారు.

# స్వదేశీ కంపెనీల్లో పెరుగుతున్న ఉపాధి



**న్యూఢిల్లీ, జూన్ 13:** దేశీయంగా పెద్దఎత్తున ఉద్యోగాల తొలగింపులు జరుగుతున్నప్పటికీ ఈ యేడాది జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి నియామకాల సెంటిమెంట్ సానుకూలంగా ఉందని ఓ నివేదిక తెలిపింది. ముఖ్యంగా ఐటి రంగంలోని కంపెనీలు నియామకాలు ఉంటాయని ప్రకటిస్తున్నాయి. మ్యాన్‌పవర్‌గ్రూప్ ఎంప్లాయిమెంట్ ఔట్‌లుక్ తాజా నివేదిక ప్రకారం, ఈ యేడాది మూడవ త్రైమాసికంలో భారీ లేఆఫ్స్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, నియామకాలు సానుకూలంగా ఉన్నా యి. 3 వేలకుపైగా కంపెనీల నుంచి వివరాలు సేకరించగా 49శాతం సంస్థలు నియామకాలు చేపడతామని స్పష్టం చేశాయి. 13శాతం కంపెనీలు మాత్రమే నియామకాలు చేపట్టే ఉద్దేశం లేదని చెప్పాయి. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే నియామక సెంటిమెంట్ 15శాతం క్షీణించగా, గత త్రైమాసికం కంటే 6శాతం ఎక్కువగా ఉంది. 84శాతం దేశీయ కంపెనీలు పర్యావరణ ఆధారిత నైపుణ్యం ఉన్న ఉద్యోగులను ఎక్కువగా తీసుకుంటునాము. ఐటి, టెక్నాలజీ, టెలికం, కమ్యూనికేషన్స్, మీడియా రంగాల్లోని 47శాతం కంపెనీలు నియామకాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపాయి. వాటిలో 89 శాతం మంది పర్యావరణ ఆధారిత గ్రీన్ జాబ్స్ కోసం నియమించుకుంటున్నాయి. ఆ తర్వాత ఫైనాన్స్ రంగంలో 41శాతం కంపెనీలు, రియల్‌ఎస్టేట్‌లోని 85శాతం సంస్థలు గ్రీన్ జాబ్ హైరింగ్‌పై దృష్టిసారించాయని నివేదిక వివరించింది. వచ్చే త్రైమాసికంలో పండుగ సీజన్ డిమాండ్ కారణంగా కొత్త ఉద్యోగాలు పెరగనున్నాయి. వాటితో పాటు తాత్కాలిక, గిగ్ వర్కర్స్‌కు కూడా గిరాకీ పెరుగుతాయని మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా, మిడిల్ ఈస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ గులాటి పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.